శనివారం 6-5-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 44



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | CHENNAI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శనివారం ॥ 6-5-2023

జంతు చెలిమి

స్కూల్‌కు ఏనుగొచ్చింది


'ఎలీ'తో పిల్లలు

**ఏనుగు స్కూల్‌కి వస్తే?
పిల్లలు దానిని భయం లేకుండా
తాకి, నిమిరి ఆనందిస్తే?
ఆ ఏనుగు కళ్లార్పుతూ, చెవులు కదిలిస్తూ
మాట్లాడుతూ తన గురించి చెప్పుకుంటే?
'ఎలీ' అనే యానిమెట్రానిక్ ఏనుగు
ఇకపై దేశంలోని స్కూళ్లకు తిరుగుతూ
పిల్లలకు ఏనుగుల జీవనంలో ఏది
ఇష్టమో, ఏది కష్టమో చెప్పనుంది.
'పెటా' ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా
'ఎలీ'కి గొంతు ఇచ్చిన నటి దియా మిర్జా
ఏనుగులపై జరుగుతున్న దాష్టీకాలపై
పిల్లలకు అవగాహన కల్పించడానికి నడుం కట్టింది.
ముంబైలో శుక్రవారం మొదలైన ఈ కార్యక్రమం
పిల్లలు, తల్లిదండ్రులు, జంతు ప్రేమికులు
తప్పక ఆహ్వానించదగ్గది.**

సుప్రసిద్ధ తమిళ రచయిత జయమోహన్ 'ఏనుగు డాక్టర్' అనే కథ రాశారు. మదుమలై అడవుల్లో ఏనుగుల డాక్టర్‌గా పని చేసిన ఒక వ్యక్తి అనుభవాలే ఆ కథ. అందులో ఆ డాక్టర్ అడవుల్లో పిక్నిక్‌ల పేరుతో తిరుగుతూ బీరు తాగి ఖాళీ సీసాలను రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ విసిరేసే వాళ్ల మీద చాలా ఆగ్రహం వ్యక్తం చేస్తాడు. దానికి కారణం బీరు సీసా మీద ఏనుగు కాలు పెట్టగానే అది పగులుతుంది. ఏనుగు పాదంలో దిగబడి పోతుంది. ఇక ఏనుగుకు నడవడం కష్టమైపోతుంది. అది తిరగలేదు. కూచో లేదు. లేవలేదు. ఒక చెట్టును ఆసరా చేసుకుని నిలబడి పోతుంది. అలాగే వారం పదిరోజులు నిలబడి తిండి లేక కృశించి మరణిస్తుంది. ఇది ఎవరు జనానికి చెప్పాలి? ఎవరు ప్రచారం చేయాలి? ఎవరో ఒకరు లేదా అందరూ ఏదో ఒక మేరకు పూనుకోవాలి కదా. 'పీపుల్ ఫర్ ది ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్' (పెటా) నిన్న (శుక్రవారం) ఏనుగులతో జనం మైత్రి కోసం ముఖ్యంగా పిల్లల్లో అవగాహన కోసం ఒక ప్రచార కార్యక్రమం మొదలుపెట్టింది. అచ్చు నిజం ఏనుగులా కనిపించే యానిమెట్రానిక్ ఏనుగును తయారు చేయించి దాని ద్వారానే పిల్లల్లో చైతన్యం కలిగించనుంది. ఆ ఏనుగుకు 'ఎలీ' అనే పేరు పెట్టారు. ఈ కార్యక్రమానికి 'వైల్డ్‌లైఫ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా'లో అంబాసిడర్‌గా ఉన్న దియా మిర్జా తోడు నిలిచింది. ఆమె ఏనుగుకు తన కంఠం ఇచ్చింది.

నేను... ఎలీని...

నిజం ఏనుగులా అనిపించే ఎలీ ఇకపై ఊరూరా తిరుగుతూ స్కూల్‌కి వస్తుంది. అందులో రికార్డెడ్‌గా ఉన్న దియా మిర్జా కంఠంతో మాట్లాడుతుంది. ఇది యానిమెట్రానిక్ బొమ్మ కనుక కళ్లు కదల్చడం, చెవులు కదల్చడం లాంటి చిన్న చిన్న కదలికలతో నిజం ఏనుగునే భావన కలిగిస్తుంది. అది తన చుట్టూ మూగిన పిల్లలతో ఇలా చెబుతుంది. 'నేను ఎలీని. నా వయసు 12 సంవత్సరాలు. నేను ఇంతకు ముందు ఒక సర్కస్‌లో పని చేసే దాన్ని. జనం నన్ను సర్కస్‌లో చూసి ఆనందించేవారు. కాని అలా ఉండటం నాకు ఆనందం కాదు. అడవిలో తిరిగే నన్ను కొందరు బంధించి సర్కస్‌కు అప్పజెప్పారు. సర్కస్ ఫీట్లు చేయడానికి నన్ను బాగా కొట్టేవారు. నన్ను గట్టి నేల మీద ఎప్పుడూ నిలబెట్టేవారు. అలా నిలబడితే నాకు కష్టంగా ఉంటుంది. అసలు జనం మధ్య తిరగడం, గోల వినడం ఇవన్నీ నాకు భయం. సర్కస్ లేనప్పుడు నన్ను గొలుసులతో కట్టేస్తారు. ఏనుగుల గుంపు నుంచి ఏనుగును విడదీస్తే అది ఎంతో బాధ పడుతుంది. కాని ఇప్పుడు నేను విముక్తమయ్యాను. నన్ను ఒక సంస్థ విడిపించి బాగా చూసుకుంటోంది. నేను హాయిగా ఉన్నాను' అని తన కథను ముగిస్తుంది.


దియా మీర్జా

కొనసాగుతున్న హింస

'ఏనుగులు ప్రకృతిలో ఉండాలి. జనావాసాల్లో కాదు. ఒక తల్లిగా పిల్లలకు కొన్ని విషయాలు తెలియాలని కోరుకుంటాను. పెటాతో కలిసి బాలబాలికల్లో చైతన్యం కోసం పని చేయడం మూగజీవులకు, పిల్లలకు బంధం వేయడంగా భావిస్తాను' అని దియా మిర్జా అంది. ఏనుగులను ఇవాళ్టికీ ఉత్సవాల్లో, పర్యాటక కేంద్రాల్లో, బరువుల మోతకు, వినోదానికి ఉపయోగిస్తున్నారు. మనుషుల ఆధీనంలో ఉన్న ఏనుగుకు ఎప్పుడూ కడుపు నిండా తిండి, నీరు దొరకవు. వాటిని గొలుసులతో బంధించి ఉంచడం వల్ల ఒక్కోసారి అవి అసహనానికి గురై మనుషుల మీద దాడి చేస్తాయి. ఎలిఫెంట్ సఫారీల వల్ల ఏనుగు వెన్ను సమస్యలతో బాధ పడుతుంది. ఇవన్నీ మన తోటి పర్యావరణ జీవులతో ఎలా మెలగాలో తెలియకపోవడం వల్ల జరుగుతున్న పనులేనని 'పెటా' వంటి సంస్థల ప్రతినిధులు, జంతు ప్రేమికులు తెలియచేస్తున్నారు.

'ఎలీ' వంటి ఏనుగులు ప్రతి ఊరు వచ్చి పిల్లలతో, పెద్దలతో సంభాషిస్తే లేదా ఇలాంటి సంభాషణను ప్రతి స్కూల్లో వీడియోల ద్వారా అయినా ప్రదర్శిస్తే మార్పు తథ్యం.

స్పందన

తోడుంటే నడుస్తారు

**ఆగినప్పుడు అడుగు ముందుకు పడటానికి తోడు కావాలి. నడిపించే సాయం కావాలి.
లోకం మనల్ని కూడా నడిపిస్తుందన్న నమ్మకం కలిగించాలి.
అహ్మదాబాద్‌కు చెందిన శ్రద్ధా సోపార్కర్ నడవలేని వారికి తోడు నిలుస్తుంది.
వారికి ప్రోస్థెటిక్ కాళ్లు అమర్చి జీవితాల్లో మళ్లీ కదలిక తెస్తోంది.
సెరిబ్రల్ పాల్సీతో బాధ పడుతున్న సొంత కూతురిని చూశాక సాటి వారి బాధ ఆమెకు అర్థమైంది.
ఆమె స్పందన ఇవాళ ఎందరికో వెలుగు.**


సాయం పొందిన బాలికతో శ్రద్ధా సోపార్కర్





శ్రద్ధా సోపార్కర్ లా చదివింది. కాని ఎప్పుడూ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం రాలేదు. ఆమెకు హైజీన్ ప్రాడక్ట్స్ తయారు చేసే ఫ్యాక్టరీ ఉంది. భర్త కూడా వ్యాపారస్తుడు. మొదట కొడుకు పుట్టాడు. అంతా హ్యాపీగా ఉండగా 2016లో కుమార్తె పుట్టినప్పుడు కుదుపు వచ్చింది.

'నా కుమార్తెకు సెరిబ్రల్ పాల్సీ అని డాక్టర్లు చెప్పారు. నా కాళ్ల కింద భూమి కదిలిపోయింది. ఆ డిజార్డర్ ఉన్న పిల్లలకు వెంటనే నయం కాదు. జీవితంలో వారు పూర్తిగా నార్మల్ కాలేరు. వారికి కావలసిన థెరపీలు, సర్జరీలు చేయించాలంటే చాలా ఖర్చు కూడా. డబ్బుకు నాకు ఇబ్బంది లేదు కాబట్టి నా కుమార్తెకు కావలసిన థెరపీలు మొదలుపెట్టాను. కాని నా కుమార్తె వల్లే నాకు చుట్టూ ఉన్న ప్రపంచంలో ఎంత మంది ఇబ్బంది పడుతున్నారో అర్థమైంది' అంటుంది శ్రద్ధ.

■ మలుపు తిప్పిన ఘటన

'2018లో అహ్మదాబాద్‌లోని ఒక థెరపీ సెంటర్‌కు పాపను తీసుకుని వెళ్లాను. సెరిబ్రల్ పాల్సీతో బాధ పడుతున్న నాలాంటి పిల్లల తల్లులు కూడా చాలామంది వచ్చారు. అందరం భోజనానికి కూచున్నప్పుడు ఒకామె ఉత్త మజ్జిగ తాగుతూ కనిపించింది. ఎందుకు బాక్స్ తెచ్చుకోలేదు అని అడిగాను. "నేను ఇళ్లల్లో పని చేస్తాను. మా ఆయన ఆటో నడుపుతాడు. మా సంపాదన కొడుకు థెరపీలకు చాలడం లేదు. అందుకే అన్నం కూడా వండుకోలేకపోతున్నాం" అంది. నాకు మనసు చేదుగా అయిపోయింది. ఆమెకు కావాల్సిన సాయం చేయడం మొదలుపెట్టాను. అలాంటి తల్లులు మరికొంత మంది వచ్చారు. వారికీ చేయడం మొదలుపెట్టాను. సాయం పొందుతున్న వారు 10 మంది అయ్యేసరికి నా భర్త ఒక చారిటబుల్ ట్రస్ట్ పెట్టి సేవ చేయి అన్నాడు. అలా మధురం చారిటబుల్ ట్రస్ట్ పెట్టి నా సేవను మొదలుపెట్టాను' అంది శ్రద్ధ.

■ చిన్నారులకు సేవ

మెదడు సంబంధమైన రుగ్మతల వల్ల కదలికలు పరిమితమైన చిన్నారులకు, టీకాలు సరిగా వాడకపోవడం వల్ల అనారోగ్యం పాలైన చిన్నారులకు కావలసిన థెరపీలు, మందులు, వైద్య సహాయం ఇవన్నీ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఇవ్వడం మొదలుపెట్టింది శ్రద్ధ. ఆమె తన సొంత డబ్బుల నుంచి ఇవన్నీ చేయడం మొదలుపెట్టింది. ఆ తర్వాత ఆమెకు మెల్లగా సాయం అందసాగింది. 'పేదవర్గాల తల్లిదండ్రులు తమ పిల్లలకు సెరిబ్రల్ పాల్సీ వస్తే నిస్సహాయంగా వదిలేస్తారు. అది పిల్లల స్థితిని మరింత దిగజారుస్తుంది. వారికి ప్రభుత్వం నుంచి కూడా పెద్దగా సాయం అందడం లేదు. మనలాంటి వాళ్లం స్పందించకపోతే ఎలా?' అంటుంది శ్రద్ధ.

■ ప్రోస్థెటిక్ కాళ్లు

ఈ థెరపీలతో పాటు ప్రమాదవశాత్తు లేదా జన్మతః కాళ్లు కోల్పోయిన పిల్లలకు, పెద్దలకు ప్రోస్థెటిక్ కాళ్లు అమర్చాలని నిశ్చయించుకుంది శ్రద్ధ. అయితే ఇవి నాసిరకంవి కాదు. ఓట్టోబాక్ అనే జర్మన్ కంపెనీ సాయంతో నాణ్యంగా తయారైన కృత్రిమ కాళ్లు. "ఇప్పటికి 100 మందికి కృత్రిమ కాళ్లు ఇచ్చాం. నడవడం మానేసిన ఆ దురదృష్టవంతులు మేము అమర్చిన ప్రోస్థెటిక్ కాళ్లతో నడిచినప్పుడు వాళ్ల కళ్లల్లో కనిపించిన ఆనందం అంతా ఇంతా కాదు. ఈ కాళ్లు అమర్చాక వాహనాలు నడపొచ్చు. సైకిల్ కూడా తొక్కొచ్చు. స్నానం చేయడంలో కూడా ఇబ్బంది లేదు" అంది శ్రద్ధ. ఈమె ద్వారా కాళ్లు అమర్చుకున్న చిన్నారులు ఆటలు ఆడుతూ గెంతుతూ సంతోషంగా ఉండటం కూడా చూడొచ్చు.

డబ్బు చాలామంది దగ్గర ఉంటుంది. కాని స్పందించే గుణమే కావాలి. సేవకు అడుగు ముందుకేస్తే నాలుగు చేతులు తోడవుతాయి. నాలుగు కాళ్లు నడుస్తాయి. తాము నడుస్తూ నలుగురినీ నడిపించే వారే గొప్పవారు.

బ్యూటిప్స్

టర్మరిక్ క్యూబ్స్‌తో.. మచ్చలేని అందం

ఎన్ని జాగ్రత్తలు పాటిస్తున్నప్పటికీ వేసవి ఎండల్లో ముఖ చర్మం జిడ్డుగా, మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వల్ల వడలిపోయినట్లుగా కనిపిస్తుంది. ఈ సమస్యలన్నింటికీ పసుపు ఐస్‌క్యూబ్‌లతో మంచి పరిష్కారం లభిస్తుంది.



- టీస్పూను పసుపు, టీస్పూను ముల్తానీ మట్టి, టీస్పూను ఆరెంజ్ పొడి, కప్పు రోజ్‌వాటర్, టీస్పూను కొబ్బరి పాలు, ఆరు చుక్కల నిమ్మనూనెను తీసుకుని ఒక గిన్నెలో వేసి చక్కగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఐస్ క్యూబ్స్ ట్రేలో పోసి గడ్డకట్టేంత వరకు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. ఈ క్యూబ్‌లు మూడు వారాల వరకు తాజాగా ఉంటాయి.
- ముఖాన్ని శుభ్రంగా కడిగి ఈ ఐస్‌క్యూబ్స్‌తో ఇరవై నిమిషాల పాటు మర్దన చేయాలి
- ఇరవై నిమిషాల తరువాత నీటితో కడిగి తడిలేకుండా తుడవాలి. ఇప్పుడు మాయిశ్చరైజర్ లేదా అలోవెరా జెల్‌ను రాసుకోవాలి.
- ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల ముఖంపై పేరుకుపోయిన మొటిమల తాలూకు మచ్చలు, వైట్, బ్లాక్‌హెడ్స్, ట్యాన్ పోయి ముఖం తాజాగా, కాంతివంతంగా కనిపిస్తుంది.
- చర్మం జిడ్డు కారడం నియంత్రణలో ఉండడమే గాక, దీర్ఘకాలంగా వేధిస్తోన్న మొటిమలు కూడా తగ్గుముఖం పడతాయి.
- పసుపు, కొబ్బరి పాలు వృద్ధాప్య ఛాయలను నియంత్రించి చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

అరవైలో అల్లికలు

● లక్షల్లో ఆదాయం

**అభిరుచి ఏ వయసులోనైనా మనకు ఆదాయ వనరుగా మారవచ్చు.
గుర్తింపును తీసుకురావచ్చు.
ఈ మాటను 'లక్ష'రాల నిజం చేసి చూపుతోంది
అరు పదుల వయసులో ఉన్న కంచన్ భదానీ అనే గృహిణి.
జార్ఖండ్ రాష్ట్రంలో ఉండే కంచన్ ఏడాది క్రితం వరకు గృహిణి.
ఇప్పుడు వ్యాపారవేత్తగా మారింది.
అదీ తనకు బాగా నచ్చిన అల్లికల బొమ్మలతో.
యేడాదిలోనే రూ.14 లక్షల రూపాయలు సంపాదించడమే కాకుండా,
యాభై మంది గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తూ తన సత్తా ఏంటో నిరూపించింది.
ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న కంచన్‌కు వచ్చిన
ఈ ఆలోచన గురించి ఎవరైనా అడిగితే ఎన్నో విషయాలు వెలిబుచ్చుతుంది.**


క్రోచెట్ వర్క్‌తో తయారు చేసిన బొమ్మలు చూపుతున్న కంచన్







"వస్త్ర పరిశ్రమ ఎంతో వేగవంతంగా మారిపోతోంది. అయినా ఇప్పటికీ ఇళ్లలో చేతితో కుట్టే ఎంబ్రాయిడరీకి, అల్లిన వస్తువులకు ఎనలేనంత డిమాండ్ ఉంది. ఒకప్పుడు తల్లులు, అమ్మమ్మలు చాలా సాధారణంగా రోజువారీ ఇంటి పనులు పూర్తి చేసిన తర్వాత టేబుల్ క్లాత్‌లు, సోఫా కవర్లు, బొమ్మల వరకు అనేక అలంకార వస్తువులను తయారుచేసేవారు. అలాంటి వస్తువులు కాలక్రమంలో తగ్గిపోతున్నాయి. ఇది గమనించే 2021లో 'లూప్‌హూప్' పేరుతో క్రోచెట్ బొమ్మల యూనిట్‌ను స్టార్ట్ చేశాను. దీనికి ముందు 50 మంది గిరిజన మహిళలకు క్రోచెట్ కళలో శిక్షణ ఇచ్చి, వారికి వర్క్ ఇస్తుండేదాన్ని. కోల్‌కతాలో పుట్టిన పెరిగిన నేను మా అమ్మమ్మ, అత్తలు తయారుచేసే క్రోచెట్ బొమ్మలు, టేబుల్ క్లాత్ తయారు చేయడం చూసి నేర్చుకున్నాను. ఆ రోజుల్లో ప్రతి ఆడపిల్లకు కుట్లు, అల్లికలు నేర్పేవారు.

■ స్కూల్లోనూ నైపుణ్యం..

ఇంట్లోనే కాదు, స్కూల్లోనూ క్రోచెట్ వస్తువుల తయారీలో శిక్షణ ఉండేది. దీంతో ప్రాక్టీస్ బాగా అయ్యింది. పెళ్లయ్యాక పట్టణప్రాంతానికి వెళ్లాల్సి రావడం, బాధ్యతలు పెరగడంతో పై చదువులకు వెళ్లలేకపోయాను. కానీ, వచ్చిన క్రోచెట్ కళను ఇష్టంగా చేస్తుండేదాన్ని. మా వారి ఉద్యోగరీత్యా మేం జార్ఖండ్‌లోని ఝుమ్రీ తెలయాకు మారినప్పుడు అక్కడ గిరిజన స్త్రీలను చూశాను. వారు గనులలో పనులు చేసేవారు. రోజువారి కూలీ ఏ మాత్రం వారికి సరిపోదు. వారి బాధలను చూసి, ఏదైనా మార్పు తీసుకురాగలిగితే బాగుంటుందని ఆలోచించేదాన్ని. ఏదైనా చేస్తాను అనుకుంటాను, కానీ, ఏం చేయాలో కచ్చితంగా తెలిసేది కాదు.

■ కుటుంబ బాధ్యతలలో..

ముగ్గురు పిల్లల తల్లిగా నాకు ఇంటి బాధ్యతలు ఎక్కువే ఉండేవి. ఎప్పుడూ తీరికలేకుండా ఉండేదాన్ని. దీంతో నా సామాజిక ఆకాంక్షలపై దృష్టి పెట్టలేకపోయేదాన్ని. పిల్లలు పెద్దయ్యి, వారి జీవితాల్లో స్థిరపడ్డాక నా అభిరుచిని కొనసాగించాలనే ఆలోచన పెరిగింది. క్రోచెట్ నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలకు అప్పుడప్పుడు క్లాసులు తీసుకునేదాన్ని. 2021లో మా పిల్లలతో కూర్చొని చర్చిస్తున్నప్పుడు ఈ క్రోచెట్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తున చేసి, అమ్మకాలు జరిపితే బాగుంటుందనే ఆలోచన వచ్చింది.

■ సోషల్ మీడియాలో..

క్రోచెట్ బొమ్మల అమ్మకాలను ఆన్‌లైన్ ద్వారా చేయాలనే ఆలోచనతో వెబ్‌సైట్, సోషల్ మీడియా సెటప్స్‌కి మా పిల్లలు సాయం చేశారు. నేను గిరిజన మహిళలకు క్రొచెట్ వర్క్ నేర్పిస్తూ, వారితో ఈ బొమ్మలను తయారుచేయిస్తుంటాను. యాభై మంది గిరిజన మహిళలు తమ ఇళ్ల వద్దే ఉంటూ సౌకర్యంగా ఈ పనులు చేస్తుంటారు. నా దగ్గర కావల్సిన మెటీరియల్ తీసుకెళ్లి, బొమ్మలతో వస్తారు. ఒక్కొక్కరు రోజుకు 2–3 గంటల క్రోచెట్ అల్లిక చేస్తే నెలకు ఐదు వేల రూపాయలు వస్తాయి. మా జట్టులో ఉండే కొందరు నెలలో 30 బొమ్మలకు పైగా చేస్తారు. దీంతో ఇంకొంత ఆదాయం పెరుగుతుంది. ఆ విధంగా ఏడాది కాలంలో మూడు వేల బొమ్మలను అమ్మగలిగాను. పద్నాలుగు లక్షల రూపాయలు సంపాదించగలిగాను. చదువుకునే పిల్లలు, తీరిక ఉండే గృహిణుల్ని ఈ పనిని ఎంచుకుంటున్నారు.


తన టీమ్ సభ్యులతో కంచన్ భదానీ

■ మృదువైన బొమ్మలు

తాబేళ్లు, కుందేళ్లు, ఆక్టోపస్‌లు, ఏనుగులు, మనుషుల బొమ్మలు వీటిలో ప్రధానంగా ఉంటాయి. వెబ్‌సైట్, సోషల్‌మీడియా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలోనూ ఈ బొమ్మలు అందుబాటులో ఉన్నాయి. ఏ పదార్థాలనూ వృథా చేయకుండా ఉన్నితో వీటిని తయారుచేస్తాం. పసిపిల్లలు వీటితో ఆడుకోవడం చాలా ఇష్టపడతారు. ఆదివాసీ సమాజం కోసం ఏదైనా చేయాలన్న నా కల ఇలా తీరడం సంతోషంగా ఉంది. ఏదైనా పనిని ప్రారంభించడానికి అభిరుచి ఉండాలి కానీ, వయసుపైబడటం ముఖ్యం కాదని నమ్ముతున్నాను" అని వివరిస్తుంది కంచన్.

వినూత్నం

డ్రామా క్వీన్



**'జీవితమే నాటకరంగం' అంటాంగానీ...
కాల్పనిక ప్రపంచంతో పోల్చితే నిజజీవితం నుంచి రంగస్థలం మీదికి వచ్చిన పాత్రలు తక్కువే.
బెంగళూరుకు చెందిన అనూజ ఘోసల్కర్
తన థియేటర్ కంపెనీ 'డ్రామా క్వీన్' ద్వారా నిజజీవిత కథలను రంగస్థలం మీదికి తీసుకువస్తుంది.
డాక్యుమెంటరీ స్టైల్‌తో నాటకరంగానికి కొత్త మెరుపు ఇచ్చింది...**

'డాక్యుమెంటరీ థియేటర్' అనగానే గుర్తుకు వచ్చే పేరు అనూజ ఘోసల్కర్. తాతముత్తాతలు నాటకరంగంలో ఉన్నారు. ఆ నోట ఈ నోటా విన్న విలువైన జ్ఞాపకాలు తనకు నాటకరంగంపై ఆసక్తి పెరగడానికి ఆ రంగంలోకి రావడానికి కారణం అయ్యాయి.


అనూజ ఘోసల్కర్

ఇండియా ఫౌండేషన్ ఫర్ ది ఆర్ట్స్ (ఐఎఫ్‌ఎ), ఫిల్మ్ రీసెర్చ్ విభాగంలో ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పని చేసిన అనూజ 34వ యేట నాటకాలకే పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించుకుంది. కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగాన్ని వదిలి నాటకాలనే కెరీర్‌గా చేసుకోవడం అంతతేలికైన విషయం కాదు.

అయితే నాటకరంగం మీద అపారమైన ప్రేమ ఉన్న అనూజ లాభనష్టాల లెక్కలు వేసుకోలేదు. 'డ్రామా క్వీన్' డాక్యుమెంటరీ డ్రామా కంపెనీ ద్వారా రంగస్థలానికి కొత్త మెరుపు తీసుకువచ్చింది.

డాక్యుమెంటరీ డ్రామా ఏమిటి?

డాక్యుమెంటరీ చిత్రాలలో వాస్తవ ఘటనలు, జీవితాలే ఉంటాయి. ఆ నిజజీవిత వాస్తవికత ప్రతిఫలించేలా 'డ్రామా క్వీన్'కు 'డాక్యుమెంటరీ'ని చేర్చింది అనూజ.

డాక్యుమెంటరీ స్టైల్‌లో భాగంగా...

నాటకప్రదర్శనలో ఫొటోగ్రాఫ్‌లు, ఆర్కైవ్ మెటీరియల్స్, పాత న్యూస్‌పేపర్లు, కేస్‌స్టడీలు, ఉత్తరాలు, జర్నల్స్... మొదలైన వాటిని నేపథ్యంలో సందర్భాన్ని బట్టి వాడుతుంటారు.

బెంగళూరు, ముంబైలో వర్క్‌షాప్‌లు జరుగుతున్నప్పుడు ఎంతో మంది వచ్చి ఆ నాటకానికి ఉపయోగపడే పుస్తకాలు, ఫోటోలు, చిత్రాలు... మొదలైనవి ఇచ్చేవారు.

'లేడీ ఆనంది' 'ది రీడింగ్ రూమ్' నాటకాలు 'డ్రామా క్వీన్' వినూత్నశైలిని ప్రేక్షకలోకానికి పరిచయం చేశాయి.

తన నాటకాల్లో నాటకరంగ ప్రేమికులను మాత్రమే కాకుండా విద్యావేత్తలు, ఉద్యమకారులు, జర్నలిస్ట్‌లు, పరిశోధకులు... మొదలైన వారిని భాగం చేస్తుంది అనుజ. వారి నుంచి సూచనలు తీసుకుంటుంది. నాటకం ప్రారంభం కావడానికి ముందు కూడా స్క్రిప్ట్‌ను మార్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.


అనూజ ముత్తాత, తాతలు రంగస్థలంపై మహిళల పాత్రలు పోషించేవారు. ఇప్పుడు తాను నాటకాల్లో మగవాళ్ల పాత్రలు కూడా పోషిస్తుంది.

> తన నాటకాల్లో నాటకరంగ ప్రేమికులను మాత్రమే కాకుండా విద్యావేత్తలు, ఉద్యమకారులు, జర్నలిస్ట్‌లు, పరిశోధకులు... మొదలైన వారిని భాగం చేస్తుంది అనుజ. వారి నుంచి సూచనలు తీసుకుంటుంది. నాటకం ప్రారంభం కావడానికి ముందు కూడా స్క్రిప్ట్‌ను మార్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

తన ముత్తాత, మరాఠీ నాటకరంగ కళాకారుడు మాధవరావు టిప్నీస్ మగపాత్రలతో పాటు ఆడపాత్రలు కూడా వేసేవాడు. అతడి నాటకరంగ జీవితం ఆధారంగా 'లేడీ ఆనంది' నాటకాన్ని రాసింది అనూజ. ఈ వన్‌- ఉమెన్ షోలో తానే నటించింది. నాటకంలోని సందర్భాలను బట్టి పిల్లల గొంతు, వృద్ధుల గొంతు, యువకుల గొంతుతో ఆమె చేసే స్వర విన్యాసాన్ని విని తీరాల్సిందే.

మరోవైపు...

నటన, రచన, దర్శకత్వ విభాగాలలో బహుముఖ ప్రజ్ఞ చాటుతున్న అనూజ ఈ తరానికి నాటకరంగాన్ని దగ్గర చేయడానికి వారికి నటనలో మెళకువలు నేర్పుతుంది. స్కూల్ పిల్లల్లో కమ్యూనికేషన్, క్రియేటివ్ రైటింగ్, టీమ్‌వర్క్ స్కిల్స్‌ను పెంపొందించడానికి దేశవ్యాప్తంగా వర్క్‌షాప్‌లు నిర్వహిస్తోంది.


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 44

శనివారం 6-5-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



తిరుగులేని టైటాన్స్

రాజస్తాన్ రాయల్స్‌పై 9 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ - 11లో



'మనీ లాండరింగ్'లోకి సీఏలు

పీఎంఎల్‌ఏ కిందకి కాస్ట్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలు - IVలో



ఉగ్రమూలాల్ని పెకిలించివేయాలి

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సమూలంగా నాశనం చేయాలని భారత విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ పిలుపునిచ్చారు.

వివరాలు 6లో ▸



ఐదుగురు జవాన్ల మృతి

జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఐదుగురు జవాన్లు మరణించారు.

వివరాలు 6లో ▸



గర్భస్థ శిశువు మెదడుకు సర్జరీ

తల్లిగర్భంలో ఉన్న 34 వారాల శిశువు (పిండం)కు అమెరికన్ వైద్యులు శస్త్రచికిత్స చేసి అద్భుతాన్ని సృష్టించారు.

వివరాలు 6లో ▸



ఉగ్రవాదానికి కాంగ్రెస్ వెన్నుదన్ను


ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉగ్రవాదానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.

వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్ చెక్

'ఇంటి'పైనా అక్కసేనా రామోజీ!?

వైఎస్సార్, జగనన్న కాలనీల్లో వర్షం నీరు ఆగితే గగ్గోలా?



- నిరుపేదలకు ప్రభుత్వం చేస్తున్న మేలును వక్రీకరిస్తూ రాతలా?
- గోరంతను కొండంతను చేసి చూపి విష ప్రచారం
- ప్రపంచస్థాయి రాజధానిగా బాబు ప్రచారం చేసిన అమరావతి ముంపునకు గురైనప్పుడు రామోజీ కళ్లకు గంతలు


- వివరాలు 10లో

నిరుపేదకు న్యాయ 'పట్టం'

50,000 పేద కుటుంబాల ఇళ్ల స్థలాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- ఇళ్ల స్థలాలివ్వకుండా ప్రభుత్వాన్ని నిరోధించేందుకు నిరాకరణ
- రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని రైతుల పేరిట టీడీపీ దాఖలు చేసిన పిటిషన్ల తిరస్కృతి
- ఈమేరకు అనుబంధ పిటిషన్లు అన్నింటినీ కొట్టివేసిన ధర్మాసనం
- జీవో 45, స్థలాల కేటాయింపులు తుది తీర్పునకు లోబడి ఉంటాయి
- రాజధాని అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది
- పేదల అభివృద్ధి రాజధాని అభివృద్ధిలో భాగమే
- పిటిషనర్లు కోరినట్లు ఉత్తర్వులిస్తే న్యాయ ఔచిత్యాన్ని ఉల్లంఘించినట్లే
- ఎలక్ట్రానిక్ సిటీ ప్రాంతంపై పిటిషనర్లకు ఎలాంటి హక్కులు లేవు
- ఆ ప్రాంతాన్ని పేదలకివ్వడం వల్ల వారు ప్రత్యక్షంగా ప్రభావితం కావట్లేదు
- మధ్యంతర ఉత్తర్వుల్లో హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు





హైకోర్టు తీర్పు నేపథ్యంలో గుంటూరు జిల్లా తాడికొండలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజలు

సాక్షి, అమరావతి: నిలువ నీడలేని దాదాపు 50,000 నిరుపేద కుటుంబాలకు మంచి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని అమరావతి పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తే సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందంటూ అసంబద్ధమైన వాదనలతో రైతుల ముసుగులో కోర్టుకెక్కిన టీడీపీ నేతలకు చెంపపెట్టు లాంటి తీర్పును వెలువరించింది. రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరోధించేందుకు హైకోర్టు నిరాకరించింది. పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలివ్వకుండా ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని రైతుల పేరుతో కొందరు దాఖలు చేసిన అభ్యర్థనలను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈమేరకు దాఖలు చేసిన అనుబంధ వ్యాజ్యాలను కొట్టి వేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో 45, ఇళ్ల పట్టాల కేటాయింపు ప్రధాన వ్యాజ్యాలు తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది.

అన్ని వర్గాల అభివృద్ధితోనే..

రాజధానిని అభివృద్ధి చేయాలన్న హైకోర్టు విస్తృత ధర్మాసనం తీర్పు మేరకే ఆ ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనతో హైకోర్టు ఏకీభవించింది. రాజధాని నగర నిర్మాణం చేపట్టేందుకు, రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు

మిగతా 2వ పేజీలో ▶

పేదల రాజధానిలో ఇళ్ల పండగ

- ఆర్–5 జోన్‌లో వేగంగా సాగుతున్న పనులు
- 1,134.58 ఎకరాల్లో 21 లే అవుట్లు
- సీఆర్డీఏ పరిధిలో 48,218 మంది పేదలకు ఇళ్ల స్థలాలు
- న్యాయస్థానం తీర్పుతో తొలగిన అడ్డంకులు.. ఈనెల 15న పట్టాల పంపిణీ యోచన
- అక్క చెల్లెమ్మల్లో ఆనందోత్సాహాలు
- పేదలకు ఇళ్ల స్థలాలను అడ్డుకోవాలని చంద్రబాబు చూడడం సిగ్గుచేటన్న లబ్ధిదారులు
- హైకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు: మంత్రి జోగి రమేశ్

2లో



నేడు టెన్త్ ఫలితాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విజయవాడలో విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన టెన్త్ పరీక్షలకు 6.40 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. వీరిలో 6,05,052 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో బాలికలు 2,95,807 మంది..బాలురు 3,09,245 మంది ఉన్నారు. https://www.sakshieducation.comలో ఫలితాలను చూడవచ్చు.

దివ్యాస్త్రం అందుకోండి..

పేదరికం నుంచి బయట పడేసేది చదువే.. అందుకే సంక్షేమానికీ ముడిపెట్టి ప్రోత్సహిస్తున్నాం

- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సాయం విడుదల చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- 12,132 మంది వధువుల తల్లుల ఖాతాల్లో రూ.87.32 కోట్లు జమ
- గత టీడీపీ ప్రభుత్వంలో అరకొర సాయం
- దాంట్లోనూ 17,709 జంటలకు రూ.70 కోట్లు ఎగవేత
- గతం కంటే సాయం పెంచి అందిస్తోంది మన మనసున్న ప్రభుత్వం
- ప్రతి జంటకు హ్యాపీ మ్యారీడ్ లైఫ్.. తల్లిదండ్రులకు బెస్ట్ విషెస్



వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలకు సంబంధించిన చెక్కుతో సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: పేదరికం నుంచి బయట పడాలంటే చదువు ఒక్కటే మార్గమని, ఈ దివ్యాస్త్రం ద్వారా పేద కుటుంబాలన్నీ పేదరికాన్ని అధిగమించాలనే తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ అన్నారు. రాష్ట్రంలో చదువుల విప్లవానికి జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతోపాటు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సైతం బెంచ్ మార్క్‌గా దోహదం చేస్తాయని స్పష్టం చేశారు. జనవరి–మార్చి త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 12,132 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం కింద శుక్రవారం రూ.87.32 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తన క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్‌లో బటన్ నొక్కి లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో డబ్బు జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకంలో లబ్ధి పొందుతున్న 12,132 జంటల్లో 5,929 జంటలు జగనన్న విద్యా దీవెన..

మిగతా 2వ పేజీలో ▶

డిగ్రీ పూర్తి చేయించండమ్మా..

కళ్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో కలిసిన ఓ యువతిని ఏం చదువుతున్నావని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నట్టు ఆ యువతి బదులిచ్చింది. డిగ్రీ కొనసాగించి, తప్పకుండా పూర్తి చేసేలా చూడాలని ఆ యువతి తల్లికి సీఎం సూచించారు.

విస్తృతంగా వర్షాలు

- కొనసాగుతున్న ఆవర్తనం
- నేడు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం.. రేపు అల్పపీడనం
- ఆపై వాయుగుండం, తుపానుగా మార్పు
- బంగ్లాదేశ్, మయన్మార్‌ల వైపు పయనించే అవకాశం
- 11 తర్వాత నుంచి మళ్లీ వడగాడ్పులు



సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం కూడా వర్షాలు విస్తృతంగా కురిశాయి. పశ్చిమ గోదావరి, గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. బాపట్ల జిల్లా కవురులో 8 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కసుమూరులో 7.5, బాపట్ల జిల్లా లోవలో 6.6, తిరుపతి జిల్లా చిలమన్నూరులో 6.5 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు ఏపీఎస్‌డీపీఎస్ డైరెక్టర్ శివశంకర్ తెలిపారు. దక్షిణ అంతర్గత కర్ణాటక, దానికి ఆనుకుని ఉన్న తమిళనాడు మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మరో నాలుగైదు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. అదే సమయంలో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం రాత్రి వెల్లడించింది. ఇక శనివారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడే అవకాశముంది.

నేడు ఉపరితల ఆవర్తనం..

మరోవైపు.. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. 7వ తేదీ నాటికి ఇది అల్పపీడనంగా, 8వ తేదీ నాటికి

మిగతా 10వ పేజీలో ▶

ఇదండీ సంగతి



ఎన్‌కౌంటర్ జరిగినప్పుడల్లా అలా పెట్టుకొనే తిరుగుతుంటారు!

నర్రెడ్డి సోదరులు చెప్పినట్టే చేశా

ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో వివేకా పీఏ కృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు

- లెటర్, ఫోన్ దాచిపెట్టమని రాజశేఖర్‌రెడ్డి చెప్పారు
- ఆ విషయాలన్నీ ఎవరికీ చెప్పొద్దన్నారు
- నుదుటిపై దెబ్బ, బెడ్ రూమ్.. బాత్ రూంలో రక్తం ఉందని చెప్పాను
- వాళ్లవన్నీ ఏమీ పట్టించుకోలేదు.. మేం చూసుకుంటామన్నారు
- ఎర్రగంగిరెడ్డి ఇంట్లోకి వచ్చిన వెంటనే రక్తం వాంతులని చెప్పాడు
- ఈయన సూచన మేరకే పనిమనిషి లక్ష్మి, రాజశేఖర్, ట్యాంకర్ బాషాలు శుభ్రం చేశారు
- నా ఫోన్‌లో సీఐ శంకరయ్యతో నర్రెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడారు
- నేను సహకరించకపోతే జైలుకెళ్లాల్సి వస్తుందని నర్రెడ్డితో సునీతమ్మ అన్నారు.. ఆమె అలా ఎందుకన్నారో నాకు అప్పట్లో అర్థం కాలేదు
- నేను మాత్రం అప్పుడు, ఇప్పుడు ఒకే మాట చెబుతున్నా
- సీబీఐ ఏఎస్పీ రాంసింగ్ కూడా నన్ను బెదిరించారు



సాక్షి ప్రతినిధి, కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి మృతి చెందాక ఆయన అల్లుడు.. బావమరిది నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, అతని సోదరుడు నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డిలు చెప్పినట్టే చేశానని వివేకా పీఏ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. పెద్దోళ్లు కనుక వారు చెప్పినట్టే చేయాల్సి వచ్చిందన్నారు. 'వారు చెప్పినట్లు చేయకపోతే నువ్వు కూడా జైలుకు వెళ్తావు' అని వివేకా కుమార్తె సునీతమ్మ కూడా చెప్పడంతో వారి సూచనల మేరకు నడుచుకున్నానని పునరుద్ఘాటించారు. వివేకా మృతదేహాన్ని చూడగానే తనకొచ్చిన సందేహాలన్నింటినీ వారికి స్పష్టంగా వివరించానని, అయినా వారి మార్గనిర్దేశం మేరకే వ్యవహరించానని ఇటీవల ఆయన ఓ టీవీ చానల్ (ఎన్‌టీవీ)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాటి ఘటన అనంతర పరిస్థితిని

మిగతా 9వ పేజీలో ▶

అలాగైతే జైలుకెళ్లేది నువ్వేనని భర్తకు సునీత హెచ్చరిక

అవినాశ్ నన్ను మేనేజ్ చేయడం ఏమిటని అప్పుడే గట్టిగా వ్యతిరేకించాను. అప్పుడు సునీత నాపై ఫైర్ అవుతూ 'నువ్వు ఏమనుకుంటున్నావు.. నిన్ను ఎవ్వరూ కాపాడలేరు' అని హెచ్చరించారు. రాజశేఖరరెడ్డి నన్ను సముదాయించేలా భుజం తట్టాడు. నేను ఉన్నది ఉన్నట్లు చెబుతానన్నాను. ఆ సమయంలో సునీత.. రాజశేఖరరెడ్డిని ఉద్దేశించి నేను సహకరించకపోతే నర్రెడ్డి జైలుకు వెళ్తాడని చెప్పింది. ఆయనతో ఆమె అలా ఎందుకు అన్నాదో నాకు అప్పట్లో అర్థం కాలేదు. తర్వాత కొద్ది రోజులకు రాత్రి వేళ సీబీఐ అధికారి రాంసింగ్ నా సెల్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. తర్వాత మా అబ్బాయితో ఫోన్ చేయించి (రాంసింగ్‌కు తెలుగు రానందున) మాట్లాడించాను.



పోలీసులూ.. మీ సంగతి తేలుస్తా

- తూర్పు గోదావరి జిల్లాలో చంద్రబాబు చిందులు
- అధికారంలోకి వస్తే ఎవరినీ వదలనంటూ ఆగ్రహం
- రైతుల వద్దకు వచ్చే తీరిక జగన్‌కు లేదా అని విమర్శ

- వివరాలు 10లో

పేదల రాజధానిలో ఇళ్ల పండగ

న్యాయస్థానం తీర్పుతో తొలగిన అడ్డంకులు

సాక్షి, అమరావతి: న్యాయస్థానం తీర్పుతో సీఆర్డీఏ పరిధిలో దాదాపు 50 వేల మంది నిరుపేదలకు ఇళ్ల కేటాయింపు ప్రక్రియ వేగం పుంజుకుంది. ముళ్ల కంపలను తొలగించి స్థలాలను చదును చేయడంతో పాటు వెంటనే ప్లాట్ల మార్కింగ్ జరుగుతోంది. నిరుపేదల కోసం 1,134.58 ఎకరాలను కేటాయించడంతో పాటు ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్–5 జోన్ ఏర్పాటు చేసి ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన 48,218 మందికి కేటాయించింది. వీరందరికీ అతి త్వరలోనే ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. విశాలమైన రోడ్లు.. అటు తాడికొండ, ఇటు నీరుకొండ.. ఐదు కి.మీ పరిధిలోనే మంగళగిరి, మరికొద్ది దూరంలో తాడేపల్లి.. ఎటు చూసినా 20 నిమిషాల ప్రయాణం దూరం మాత్రమే ఉండే ప్రాంతంలో నిరుపేదల లే అవుట్లు సిద్ధమవుతున్నాయి. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందితో పాటు వార్డు సచివాలయాల సిబ్బంది సైతం శరవేగంగా పనులు పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు, తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలులో 900.97 ఎకరాలను ఆర్ 5 జోన్‌గా మారుస్తూ మార్చిలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో పాటు ఎస్–3 జోన్‌లోని 233.61 ఎకరాలను కూడా ఆర్–5కి జోడించారు. నిరుపేదల కోసం కేటాయించిన మొత్తం 1,134.58 ఎకరాల్లో గుంటూరు జిల్లా పరిధిలోని లబ్ధిదారులకు 550.65 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లా (వీఎంసీ) పరిధిలోని లబ్ధిదారులకు 583.93 ఎకరాలు కేటాయించారు.

ధర్మమే గెలిచింది

రాజధాని ల్యాండ్ పూలింగ్ పేరుతో వేలాది ఎకరాలను సేకరించిన గత సర్కారు అక్కడ పెద్దలకు మాత్రమే చోటు కల్పించి పేదలకు తావు లేకుండా చేసింది. సీఆర్డీఏ చట్టం ప్రకారం ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన భూమిలో 5 శాతం నిరుపేదల గృహాల కోసం కేటాయించే వీలున్నా అడ్డంకులు సృష్టించింది. నిరు పేదలకు చోటులేనిది రాజధాని ఎలా అవుతుందని భావించిన ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం కొత్తగా ఆర్–5 జోన్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో రెండు జిల్లాలకు చెందిన 48,218 మంది నిరుపేదలకు 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకంలో స్థలాలు కేటాయించింది. గుంటూరు జిల్లాకు చెందిన పేదల కోసం 10 లేఅవుట్లను సిద్ధం చేయగా ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి 11 లే అవుట్లు రూపుదిద్దుకున్నాయి. భారీ భవంతుల మధ్య బడుగు జీవులు ఉండకూడదని టీడీపీ నాయకులు రైతుల ముసుగులో ఆటంకాలు సృష్టించినా ఎట్టకేలకు ధర్మమే గెలిచిందని నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కేక్ కత్తిరించి సంబరాలు నిర్వహిస్తున్న ఎంపీ నందిగం సురేష్, బహుజన పరిరక్షణ సమితి నాయకులు

ఆర్–5 జోన్ ఎందుకు..?

సీఆర్డీఏ పరిధిలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా కనీస విస్తీర్ణం 120 చదరపు గజాలు ఉంటేనే అనుమతులివ్వాలని చట్టంలో ఉంది. అంతకంటే తక్కువ విస్తీర్ణంలోని నిర్మాణాలకు అనుమతులిచ్చేందుకు వీలులేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 'ఆర్–5' జోన్‌ను ఏర్పాటు చేసి 900.97 ఎకరాలను చేర్చింది. దీంతో పాటు ఎస్–3 జోన్ (స్పెషల్ ల్యాండ్ జోన్)లోని 233.61 ఎకరాలను కూడా పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించారు. మొత్తం 1,134.58 ఎకరాల్లో ఇప్పుడు ఒక్కొక్కరికి కేటాయిస్తున్న సెంటు విస్తీర్ణంలో చట్ట ప్రకారం నిర్మాణాలు చేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

15న పట్టాల పంపిణీ యోచన

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుతో సీఆర్డీఏ ప్రాంతంలో నిరుపేదలు నివాసం ఉండేందుకు మార్గం ఏర్పడింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరోసారి రుజువైందని అక్క చెల్లెమ్మలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల వ్యవధిలోనే చట్టప్రకారం ఆర్–5 జోన్‌ను ఏర్పాటు చేయడం, లేఅవుట్ పనులు కూడా పూర్తి కావస్తుండడంతో ఈనెల 15న లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉంది.

దురుద్దేశంతోనే అడ్డుపడ్డారు



వేల మంది నిరుపేదలకు సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 45పై కొందరు కోర్టును ఆశ్రయించడం బాధాకరం. రాజధాని రాష్ట్ర ప్రజలందరికీ చెందుతుంది. అలాంటి చోట పేదలకు ఇళ్లు కేటాయించరాదంటూ కొందరు స్వార్థపూరితంగా కోర్టును ఆశ్రయించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతోనే ఇళ్ల స్థలాలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. పేదలకు ఇళ్ల స్థలాలు దక్కకుండా అడ్డుకున్న వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదు.

– ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఎమ్మెల్యే మంగళగిరి

చంద్రబాబుకు చెంపపెట్టు



పేదల ఇళ్ల పట్టాల పంపిణీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు చెంపపెట్టు లాంటిది. రాజధాని అంటే అన్ని వర్గాల ప్రజలు నివసించేలా ఉండాలి. కానీ అమరావతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేద కాపు వర్గానికి చెందిన ప్రజలు ఉండకూడదని చంద్రబాబు భావించారు. రాజధానిలో తన అనుచరులు, తన సామాజిక వర్గం వారు మాత్రమే ఉండాలని కోరుకున్నారు.

– జోగి రమేశ్, మంత్రి

ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి



పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నాం. రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం అభివృద్ధిలో భాగమే. అన్యాయమైన డిమాండ్‌తో కొందరు పిటిషన్లు దాఖలు చేశారు. సామాజిక అసమతుల్యత అంటూ అడ్డుపడ్డ వారికి ఈ తీర్పు చెంపదెబ్బ లాంటిది. త్వరలో ఇళ్ల స్థలాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. రాజధాని అంటే ఏ ఒక్కరిదో కాదు, ప్రజలందరిదీ అనే విషయాన్ని టీడీపీ నేతలు ఇప్పటికైనా గుర్తించాలి. కమ్యూనిస్టులు కూడా బుద్ధి తెచ్చుకుని పేదల కోసం పని చేయాలి.

– లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ

అడ్డుకోవడం దుర్మార్గం



రాజధానిలో పేదలు ఉండకూడదని అడ్డుకోవడం దుర్మార్గం. రాజధాని అంటే రాష్ట్ర ప్రజలందరిదీ. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకున్న వారికి కోర్టు తీర్పు చెంపపెట్టులాంటిది. రాజధానిలో ఇళ్ల స్థలాలు కేటాయించిన ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి పేదలంతా అండగా ఉంటారు. – తమిదం లలిత, మంగళగిరి

ఓట్ల వరదలో కొట్టుకుపోతారు



పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే అక్కడున్న వారికి వచ్చిన నష్టమేంటో అర్థం కావడం లేదు. రాజకీయాల కోసం పేదలకు అన్యాయం చేయాలనుకున్న వారికి కోర్టు తీర్పు గుణపాఠం లాంటిది. రాజధానిలో ఎవరైనా నివసించే హక్కు ఉంది. ప్రభుత్వం చేస్తున్న మేలును అడ్డుకుంటున్నవారు పేదల ఓట్ల వరదలో కొట్టుకుపోతారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ముఖ్యమంత్రి జగన్‌కు ధన్యవాదాలు.

– జగన్నాథం రాజేశ్వరి, మంగళగిరి

కోర్టు సరైన బుద్ధి చెప్పింది



పేదలకు ఇళ్ల స్థలాలను అడ్డుకోవాలని చూడడం సిగ్గుచేటు. రాజధానిలో పేదలు నివసిస్తే అక్కడున్న వారికి వచ్చే నష్టమేంటి? పేదలకు ఇళ్ల స్థలాలు దక్కకూడదని దురుద్దేశంతో కోర్టును ఆశ్రయించిన వారికి న్యాయస్థానం సరైన బుద్ధి చెప్పింది. – కల్లమూడి సుభద్ర, మంగళగిరి

అహంకారానికి నిదర్శనం..



రాష్ట్రంలో సొంతిల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారు. అందులో భాగంగా సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం అభినందనీయం. రాజకీయాల కోసం అడ్డుకుంటున్న వారు రాజకీయంగా పతనం కాక తప్పదు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టులను ఆశ్రయించడం వారి అహంకారానికి నిదర్శనం. న్యాయస్థానం తీర్పు హర్షణీయం. లబ్ధిదారులైన పేదలు ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే ఆర్కేకు ఎప్పటికీ అండగా నిలుస్తారు. – కేసనం శ్రీలక్ష్మి, మంగళగిరి

క్లుప్తంగా...

మిఠాయిలు పంచిన ఎంపీ నందిగం సురేష్

తాడికొండ: బాపట్ల ఎంపీ నందిగం సురేష్ హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలోని తన కార్యాలయంలో బహుజన పరిరక్షణ సమితి దీక్షా శిబిరం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, బేతపూడి రాజేంద్ర,కుమార్, బొలిమేర శ్యామ్యూల్, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం, పులి దాసు, ఇందుపల్లి సుభాషిణి, రాజ్‌కుమార్, కారుమూరి పుష్పరాజ్ పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

న్యాయం జరిగింది..



రాష్ట్రవ్యాప్తంగా జగనన్న అందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. మంగళగిరి తాడేపల్లి ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వరంటూ విపక్షాలు ప్రచారం చేసినా కోర్టు కేసుల వల్ల కొంత ఆలస్యమైనా కచ్చితంగా వస్తాయని వలంటీర్లు చెప్పారు. పేదలకు కోర్టులో న్యాయం జరిగినందుకు చాలా సంతోషంగా ఉంది.

– ఎస్‌కె నగీనా, నులకపేట

సొంతింటి కల నెరవేరనుంది



జగనన్న ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి మాకు కూడా ఇళ్ల పట్టాలు వస్తాయని ఎదురు చూశాం. ఇన్నాళ్లకు మా కల నెరవేరుతోంది. అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తారని సచివాలయ సిబ్బంది తెలియజేశారు.

– ఎస్‌కె కరీమున్నీసా, డ్రైవర్ కాలనీ

ఆటంకాలు తొలగాయి..



కొందరు రాజకీయ నాయకులు కోర్టును ఆశ్రయించి పేదలకు ఇళ్ల పట్టాలు రాకుండా అడ్డుకున్నారు. ఎట్టకేలకు ఆటంకాలు తొలగిపోయాయి. ఈ ప్రాంతంలో పేదలంతా అద్దె ఇళ్లల్లోనే నివాసముంటున్నారు. పెళ్లయిన పిల్లలు ఒక చిన్న గదిలో తల్లిదండ్రులతో కలసి జీవిస్తున్నారు. ఇన్నాళ్లకు ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలం రానుండటం ఆనందంగా ఉంది. – నారాయణరెడ్డి, పోలకంపాడు

సీఆర్డీఏలో పేదల ఇళ్ల పనులకు రూ.20 కోట్లు

సాక్షి, అమరావతి: ఏపీ సీఆర్డీఏ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం 'నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు' పథకం కింద అభివృద్ధి చేస్తున్న లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రూ.20 కోట్లు విడుదల చేసింది. సీఆర్డీఏ పరిధిలో 1134.58 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించారు. దాదాపు 21 ప్రాంతాల్లో లే అవుట్లను సిద్ధం చేస్తున్నారు. అందుకోసం రూ.50 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని సీఆర్డీఏ ప్రభుత్వాన్ని కోరగా, తొలి విడతగా రూ.20 కోట్లు అందించింది. మిగిలిన రూ.30 కోట్లను త్వరలో విడుదల చేయనున్నట్టు సీఆర్డీఏ కార్యాలయం తెలిపింది.

దక్షిణ మధ్య రైల్వే రికార్డు

ఏడాదిలో 1017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ



సాక్షి, హైదరాబాద్: రైల్వే లైన్ల విద్యుదీకరణలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు సృష్టించింది. ఏడాది కాలంలో వెయ్యి రూట్ కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధిలో తొలిసారి విద్యుదీకరించి రికార్డు సృష్టించింది. గత మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 1017 రూట్ కిలోమీటర్ల మేర విద్యుదీకరణ పనులు పూర్తి చేసింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర పరిధిలో 286 రూట్ కిలోమీటర్లు ఉండగా, ఏపీ పరిధిలో 133.7 రూట్ కిలోమీటర్లు, మహారాష్ట్ర పరిధిలో 546 రూట్ కిలోమీటర్లు, కర్ణాటక పరిధిలో 50.8 రూట్ కిలోమీటర్లు ఉన్నాయి. తెలంగాణలో కీలకమైన మనోహరాబాద్–నిజామాబాద్, మహబూబ్‌నగర్–అలంపూర్ రోడ్డు, భవనపాలెం–సత్తుపల్లి, కోసాయి–అంబారీ, జానకంపేట–బాసర రూట్లు ఉన్నాయి.



వధూవరులను ఆశీర్వదించిన సీఎం జగన్

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ కల్పలత కుమార్తె వివాహ రిసెప్షన్‌కు సీఎం జగన్ హాజరయ్యారు. శుక్రవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన వధూవరులు డాక్టర్ యోషితా మీనాక్షి, డాక్టర్ నవీన్‌రెడ్డిలను సీఎం వైఎస్ జగన్ ఆశీర్వదించారు. – సాక్షి, అమరావతి

వైఎస్సార్‌సీపీలోకి బొమ్మిరెడ్డి

సీఎం వైఎస్ జగన్ సమక్షంలో చేరిక



సాక్షి, అమరావతి: పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్, టీడీపీ నేత బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. బొమ్మిరెడ్డితో పాటు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ నేత ఇందూరు వెంకటరమణారెడ్డిలు కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్‌రెడ్డి, వరప్రసాద్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

టీడీపీలో డబ్బులున్న వారికే పదవులు

టీడీపీలో డబ్బులున్న వారికే పదవులు దక్కుతాయని బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి చెప్పారు. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన అనంతరం ఆయన తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. టీడీపీలో ఇన్‌చార్జ్ పదవికి విలువ లేదన్నారు. ఇతర పార్టీల నుంచి బలమైన నేతలు ఎవరైనా వస్తారా.. అని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి కండిషన్ లేకుండా వైఎస్సార్‌సీపీలో చేరానని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తానని, అలాగే ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి నెల్లూరు జిల్లాలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని చెప్పారు.

నిరుపేదకు న్యాయ 'పట్టం'

▶ మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిస్తూ హైకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిందని హైకోర్టు గుర్తు చేసింది. అన్ని వర్గాలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్), దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గాల అభివృద్ధి కూడా రాజధాని అభివృద్ధిలో భాగమే అవుతుందని స్పష్టం చేసింది. అందువల్ల పిటిషనర్లు కోరిన విధంగా మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని పేర్కొంది. రాజధాని అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో రైతులు కోరిన విధంగా మధ్యంతర ఉత్తర్వులిస్తే అది న్యాయ ఔచిత్యాన్ని ఉల్లంఘించినట్లవుతుందని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ ధర్మాసనం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వకుండా అడ్డుకోండి..

రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 1,134 ఎకరాల భూమిని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లకు బదలాయించేందుకు సీఆర్‌డీఏను అనుమతినిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 45ను సవాల్ చేస్తూ అమరావతి రైతుల పేరుతో హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలైన విషయం తెలిసిందే. జీవో 45 అమలును నిలుపుదల చేయడంతో పాటు పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించకుండా ప్రభుత్వాన్ని నిరోధిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలంటూ అనుబంధ వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గత నెల 21న వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ధర్మాసనం తన నిర్ణయాన్ని వెలువరించడానికి ముందే రాజధాని రైతుల తరఫు న్యాయవాది సంజయ్ సూరనేని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఓ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చేస్తోందని, అందువల్ల ఈ వ్యవహారంపై అత్యవసరంగా విచారణ జరపాలని ఆ లేఖలో కోరారు. దీంతో ధర్మాసనం రైతుల వ్యాజ్యాలపై తిరిగి విచారణ చేపట్టింది. రైతుల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దేవ్‌దత్ కామత్, సీనియర్ న్యాయవాది వీఎస్సార్ ఆంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సీఆర్‌డీఏ తరఫున కాసా జగన్‌మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. అందరి వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. రైతులు దాఖలు చేసిన అనుబంధ వ్యాజ్యాలపై ధర్మాసనం శుక్రవారం మధ్యాహ్నం తన నిర్ణయాన్ని వెలువరించింది.

పిటిషనర్లు ప్రభావితం కావడం లేదు..

'గత మాస్టర్ ప్లాన్‌లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఈడబ్ల్యూఎస్) ఇళ్ల స్థలాల కోసం ఎలాంటి నిర్దిష్ట ప్రాంతాన్ని కేటాయించలేదు. ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించిన భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పేదలకు ఇస్తోందని, ఆ భూమి ల్యాండ్ పూలింగ్ స్కీంలోని లేఔట్లలో భాగం కాదని మా దృష్టికి తెచ్చారు. పేదలకు ఇప్పుడు కేటాయిస్తున్న స్థలంతో పిటిషనర్లకు (రాజధాని రైతులు) ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేదు. పేదలకు ఇవ్వదలచిన స్థలం ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించింది. రాజధాని అభివృద్ధిలో భాగమైన నవ నగరాలు చెక్కు చెదరకుండా ఉండటమన్న అంశం సుప్రీంకోర్టు ముందు పెండింగ్‌లో ఉంది. ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించిన భూములపై పిటిషనర్లకు ఎలాంటి హక్కు లేనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు చేస్తున్న ఇళ్ల స్థలాల కేటాయింపు వల్ల ప్రత్యక్షంగా వారు ఏ విధంగానూ ప్రభావితం కారు. రాజధాని అభివృద్ధి కోసం పూలింగ్‌లో భాగంగా తమ భూములిచ్చామని పిటిషనర్లు చెబుతున్నారు. ఎలక్ట్రానిక్ సిటీ కూడా అందులో భాగమని, ఎలక్ట్రానిక్ సిటీని దెబ్బ తియ్యడమంటే తమ హక్కులను హరించడమేనని వారు వాదిస్తున్నారు. ఈ వ్యవహారం మొత్తం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. అందువల్ల పిటిషనర్ల అనుబంధ వ్యాజ్యాల్లో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు మేం సుముఖంగా లేం' అని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.

దివ్యాస్త్రం అందుకోండి..

▶ మొదటి పేజీ తరువాయి

వసతి దీవెన పొందాయన్నారు. దాదాపు ఆరు వేల జంటలు డిగ్రీ పూర్తి చేయడమో, డిగ్రీ చదువుతుండటమో జరుగుతోందని చెప్పారు. వీటన్నింటి వల్ల ప్రతి పేద కుటుంబం నుంచి చదువుల విప్లవం రావాలని, తద్వారా వారు పేదరికం నుంచి బయటపడే పరిస్థితులు రావాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. ఇందులో భాగంగానే లబ్ధిదారులైన పిల్లలు కనీసం 10వ తరగతి కచ్చితంగా చదివి ఉండాలనే నిబంధన తీసుకొచ్చామన్నారు. అప్పుడే షాదీ తోఫా, కళ్యాణమస్తులు వర్తిస్తాయని స్పష్టంగా చెప్పామని తెలిపారు. ఇది ఎప్పుడైతే ఎఫెక్టివ్‌గా మైండ్‌లో రిజిస్టర్ అవుతుందో అప్పుడు కచ్చితంగా పదో తరగతి వరకు చదివించాలన్న తపన ప్రతి ఒక్క పేద కుటుంబంలో మొదలవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..



వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నగదు విడుదల చేస్తున్న సీఎం వైఎస్ జగన్

చదువు కోసమే ఈ తపన

- ఈ పథకాలకు 10వ తరగతి అర్హతతో పాటు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు వయస్సు కచ్చితంగా ఉండాలనే నిబంధన కూడా ఉంది. ఏ కుటుంబం అయినా పదో తరగతి వరకు తమ పిల్లలను చదివించే సరికి 15 ఏళ్లు వస్తాయి. తర్వాత పెళ్లి కోసం 18 సంవత్సరాల వరకు ఆగాలి కాబట్టి.. ఎలాగూ మనం 'అమ్మఒడి' కింద (ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు) సాయం అందిస్తున్నందున ఇంటర్ వరకు చదివిస్తారు.
- ఇంటర్ తర్వాత జగనన్న విద్యా దీవెన కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుబాటులోకి వస్తుంది కాబట్టి పిల్లల తల్లిదండ్రులకు భారం ఉండదు. దీంతోపాటు జగనన్న వసతి దీవెన కింద డిగ్రీ చదువుతున్న పిల్లలకు రూ.20 వేల వరకు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. కాబట్టి డిగ్రీ కూడా పూర్తి చేస్తారు. దీనివల్ల ప్రతి ఒక్కరూ కనీసం డిగ్రీ వరకు చదివే ఒక గొప్ప కార్యక్రమం దిశగా అడుగులు పడతాయి.
- దీనికి ప్రోత్సాహకంగా నిలబడేందుకు జగనన్న అమ్మఒడి ఒక బెంచ్ మార్క్ కాగా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన రెండో బెంచ్ మార్క్ అవుతుంది. వైఎస్సార్ షాదీతోఫా, కళ్యాణమస్తు మూడో బెంచ్ మార్క్ అవుతుంది. వీటన్నింటితో ప్రతి తల్లి తన పిల్లలను డిగ్రీ వరకు చదివిస్తారు. అప్పుడే పేదరికం అన్నది పోతుంది. ఇందుకు ఒకే మార్గం చదువులు. డిగ్రీ పాసైతేనే మెరుగైన ఉద్యోగాలు వస్తాయి. అలా వస్తేనే వాళ్ల తల్లిదండ్రుల కన్నా మెరుగ్గా సంపాదించుకునే పరిస్థితి ఉంటుంది. అప్పుడే ఈ కుటుంబాలన్నీ పేదరికం నుంచి బయటకు రాగలుగుతాయి.

చిత్తశుద్ధితో ఈ పథకానికి రూపకల్పన

- ఇంతకు ముందు ప్రభుత్వంలో ఎన్నికల కోసం ఏదో ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు చేశారు. మనందరి ప్రభుత్వం రాగానే ఆ పరిస్థితులను మార్పు చేస్తూ.. మనసుపెట్టి చిత్తశుద్ధితో ఈ పథకానికి రూపకల్పన చేశాం. గత ప్రభుత్వం 17,709 మంది జంటలకు దాదాపు రూ.70 కోట్ల డబ్బులు ఎగ్గొట్టిన పరిస్థితులు చూశాం.
- గతంలో ఇచ్చేది తక్కువే అయినా.. డబ్బులు ఎగరగొట్టారు. మన ప్రభుత్వం మాత్రం మనసుపెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు మంచి జరగాలని మనసా, వాచా, కర్మణా అడుగులు వేస్తోంది.
- గత ప్రభుత్వం ఎస్సీలకు రూ.40 వేలు ఇస్తే.. దాన్ని రూ.లక్ష చేశాం. ఎస్టీలకు గతంలో రూ.50 వేలు ఇస్తే.. ఇప్పుడు దాన్ని కూడా రూ.లక్ష చేశాం. బీసీలకు రూ.35 వేలు గతంలో ఇస్తే.. ఇప్పుడు రూ.50 వేలు చేశాం. మైనార్టీలకు గతంలో రూ.50 వేలు ఇస్తే ఇప్పుడు రూ.లక్ష చేశాం. విభిన్న ప్రతిభావంతులకు గతంలో రూ.లక్ష ఇస్తే.. వారికి కూడా మంచి జరగాలని దానిని రూ.1.50 లక్షలకు పెంచాం.
- పేదరికం నుంచి బయట పడాలంటే చదువే దివ్యాస్త్రంగా భావించి అడుగులు ముందుకు వేస్తున్నాం. తద్వారా మీ కుటుంబాలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ ప్రోత్సాహకాన్ని అందుకుంటున్న ప్రతి జంటకు హ్యాపీ మ్యారీడ్ లైఫ్. వారి తల్లిదండ్రులకు బెస్ట్ విషెస్.

కళ్యాణమస్తు, షాదీ తోఫాపై చర్చకు సిద్ధం



పేదల స్థితిగతులు మార్చేలా సీఎం వైఎస్ జగన్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా చదువులకు ప్రాధాన్యత ఇస్తూ సమాజంలోని పేద కులాలను ఆదుకునేలా కార్యక్రమాలు చేపట్టారు. బాల్య వివాహాలను నిరోధించడంతోపాటు చదువును ప్రోత్సహించేలా కనీసం పదవ తరగతి చదవాలనే నిబంధనను కళ్యాణమస్తు, షాదీ తోఫాకు వర్తింపజేశారు. పేదల స్థితిగతులు మార్చడమే లక్ష్యంగా ఇంత గొప్పగా ఆలోచించిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు. సీఎం వైఎస్ జగన్ సామాజిక విప్లవం తెచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకులు కళ్యాణమస్తు తీసేశారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకంపై మేము చర్చకు సిద్ధం. – మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

అడగకుండానే వరాలిస్తున్నారు..



జగనన్నా నమస్కారం.. మాది నిరుపేద కుటుంబం. నేను మీరు ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారానే డిగ్రీ పూర్తి చేశాను. నా చెల్లి ఇంటర్ చదువుతోంది. అమ్మ ఒడి అందుతోంది. నాకు కళ్యాణమస్తు పథకం కింద రూ.50 వేలు అందాయి. ఈ డబ్బును నేను సద్వినియోగం చేసుకుంటాను. మా నాన్నకు ఆరోగ్యశ్రీ ద్వారా చేయించుకున్నారు. అడగకుండానే మీరు ఇన్ని వరాలు కురిపిస్తున్నారు. మీ మేలు మరిచిపోం. – ఉమాదేవి, లబ్ధిదారు, ఏలూరు

మీ వల్ల చాలా లబ్ధి పొందాం





గతంలో రూ.50 వేలు ఇచ్చేవారు. అదీ కొందరికే. ఇప్పుడు మీరు వైఎస్సార్ షాదీతోఫా ద్వారా రూ.లక్ష ఇస్తున్నారు. మా లాంటి పేద మైనార్టీలకు ఇది చాలా ఉపయోగకరం. మీరు ఇస్తున్న విద్యా దీవెన, విద్యా కానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్ల అనేక మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారు. మీ పథకాలు చాలా బాగున్నాయి. మీరు మళ్లీ సీఎం కావాలని అల్లాను ప్రార్థిస్తున్నాం.

– షేక్ సబిహా, షేక్ పర్వీన్ (తల్లీకూతుళ్లు), కర్నూలు

మీరే మా ధైర్యం



జగనన్నా.. నాకు ఇద్దరు పిల్లలు. నా భర్త చనిపోయాడు. 2019 వరకు పింఛన్ లేదు. ఇప్పుడు వితంతు పింఛన్ వస్తోంది. నా పిల్లలకు అమ్మ ఒడి అందింది. విద్యా దీవెన, వసతి దీవెన అందాయి. సచివాలయం ద్వారా నాకు ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయి. పెళ్లి చేసే స్తోమత లేదనుకున్న సమయంలో షాదీ తోఫా గురించి వలంటీర్ చెప్పారు. రూ.లక్ష అప్పు చేసి పెళ్లి చేశాను. మీరు ఈ రోజు రూ.లక్ష వేశారు. తోడబుట్టిన అన్న కూడా ఇలా సాయం చేయరు. మీరు చేస్తున్న సాయం మరిచిపోము. నాలాంటి పేద అక్కచెల్లెమ్మలకు అన్నలా, మా పిల్లలకు మేనమామలా ఎంతో మేలు చేస్తున్నారు. – కాకి కల్పన, బాపట్ల

క్లుప్తంగా...

ఏషియన్ పవర్ లిఫ్టింగ్‌లో చంద్రకళకు రజతం



సాక్షి, అమరావతి: ఏషియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎస్.చంద్రకళ రజత పతకం సాధించింది. కేరళలోని అల్లెప్పిలో జరుగుతున్న అంతర్జాతీయ పోటీల్లో శుక్రవారం సీనియర్ 76 కేజీల విభాగంలో చంద్రకళ రజత పతకం కైవసం చేసుకుంది. స్కాట్, బెంచ్‌ప్రెస్, డెడ్‌లిఫ్ట్ కేటగిరీల్లో కూడా ఆమె రజత పతకాలు కైవసం చేసుకోగా.. మొత్తం మూడు విభాగాల్లో కలిపి 517.5 కేజీల బరువు ఎత్తి ఓవరాల్‌గా ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం చంద్రకళ నిడమానూరులోని ఎక్సైజ్ డిపోలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. రైల్వే జిమ్‌లో కోచ్‌గా పని చేస్తున్న ఆమె భర్త సందీప్ పర్యవేక్షణలోనే శిక్షణ పొందుతున్నారు.

17 వేల ఊళ్లను నిర్మిస్తున్న ప్రభుత్వం

గృహ నిర్మాణ సంస్థ ఎండీ లక్ష్మీశా



ఆడిట్ విభాగం అధికారులతో ఎండీ లక్ష్మీశా

సాక్షి, అమరావతి: 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకం కింద రాష్ట్రంలో కొత్తగా 17వేల ఊళ్లను ప్రభుత్వం నిర్మిస్తోందని గృహ నిర్మాణ సంస్థ ఎండీ లక్ష్మీశా అన్నారు. ఈ క్రమంలో పథకం సమర్థంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆదాయపు పన్ను శాఖ 2016–17 సంవత్సరానికి అటాచ్ చేసిన రూ.5,545 కోట్ల నిధులను తిరిగి వడ్డీతో సహా గృహ నిర్మాణ సంస్థకు జమ అయ్యేందుకు కృషిచేసిన అకౌంట్స్, ఆడిట్ విభాగం అధికారులను శుక్రవారం ఎండీ సన్మానించారు. సంస్థ జనరల్ మేనేజర్‌లు అన్నపూర్ణ, శ్రీరాములు, శ్రీనివాసరావు, తిక్కన్న, ఏడుకొండలు, గోవిందరావులను శాలువాతో ఎండీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత వివిధ బ్యాంకులలో గృహ నిర్మాణ సంస్థకు చెందిన నిధులను గుర్తించడానికి ఆడిట్ విభాగం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పురోగతి సాధించిందన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ ప్రసాద్, ఓఎస్డీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మరింత వేగంగా వీసీఐసీ అభివృద్ధి

- విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ రెండో దశ రుణానికి ఏడీబీ అంగీకారం
- రూ.1632.82 కోట్లతో రెండో దశ పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధి
- ఇందులో రూ.1,130 కోట్లు రుణంగా సమకూర్చనున్న ఏడీబీ
- ఒప్పందానికి అనుమతి కోరుతూ డీఈఏకి ఏడీబీ లేఖ
- చిత్తూరు సౌత్, రాంబల్లి, నక్కపల్లి క్లస్టర్ల అభివృద్ధి
- వీటిలో స్టార్టప్ ఏరియాకు సంబంధించి ఏడు ప్రాజెక్టులు
- తొలి రెండు దశలతో అందుబాటులోకి 23,046 ఎకరాలు



రుణానికి ఆమోదం తెలుపుతూ ఏడీబీ రాసిన లేఖ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి మరో ముందడుగు పడింది. విశాఖ – చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐసీ) అభివృద్ధి మరింత వేగం కానుంది. ఈ కారిడార్‌లో ఇప్పటికే తొలి దశ కింద రూ.2,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఇప్పుడు రెండో దశ అభివృద్ధికి మార్గం సుగమమైంది. తొలి దశ అంచనా వ్యయంలో కొంత భాగం రుణంగా సమకూర్చిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) రెండో దశకు కూడా రుణం రూపంలో నిధులు సమకూర్చడానికి అంగీకరించింది. రెండో దశకు రూ. 1,632.82 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయగా అందులో రూ.1130 కోట్లు (141.12 మిలియన్ డాలర్లు) ఏడీబీ రుణంగా అందించనుంది. ఈ రుణంపై సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదుర్చుకోవడానికి అనుమతి కోరుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ ఎఫైర్స్ (డీఈఏ)తో పాటు రాష్ట్ర అధికారులకు ఏడీబీ కంట్రీ డైరెక్టర్ టకియో కొనిషి లేఖ రాశారు. రెండో దశలో చిత్తూరు సౌత్ క్లస్టర్, రాంబల్లి, నక్కపల్లి క్లస్టర్స్‌లో స్టార్టప్ ఏరియాకు సంబంధించి ఏడు ప్రాజెక్టులను చేపడతారు. కేంద్రం నుంచి అనుమతిరాగానే ఈ పనులు ప్రారంభిస్తామని పరిశ్రమల శాఖ అధికారులు తెలిపారు.

మొత్తం 23,046 ఎకరాలు అభివృద్ధి

వీసీఐసీ రెండో దశలో చిత్తూరు సౌత్ క్లస్టర్‌లో రూ.462.96 కోట్లతో 2,770 ఎకరాలు, నక్కపల్లి క్లస్టర్‌లో రూ.399.03 కోట్లతో 1,120 ఎకరాలు, రాంబల్లిలో రూ.149 కోట్లతో 396 ఎకరాలు అభివృద్ధి చేస్తారు. ఈ మూడు క్లస్టర్లను సమీపంలోని ప్రధాన రహదారులకు అనుసంధానిస్తారు. ఇందులో భాగంగా అనకాపల్లి – అచ్యుతాపురం రోడ్డును రూ.243.02 కోట్లతో జాతీయ రహదారికి అనుసంధానిస్తారు. అదే విధంగా నాయుడుపేట క్లస్టర్‌ను రూ 120.78 కోట్లతో, రౌతు సురమాల క్లస్టర్‌ను రూ.67.42 కోట్లతో, నక్కపల్లి క్లస్టర్‌ను రూ.25.91 కోట్లతో ప్రధాన రహదారులకు అనుసంధానిస్తారు. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో రూ.164.70 కోట్లు భూ సేకరణకు ఖర్చవుతుంది. మిగిలిన మొత్తంతో ఈ ఏడు ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో మొత్తం 4,143.92 ఎకరాలను అభివృద్ధి చేస్తుండగా ఇప్పటికే 3,399.43 ఎకరాల సేకరణ పూర్తయింది. ఇంకా 744.49 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఈ రెండు దశలు పూర్తయితే పారిశ్రామిక అవసరాల కోసం 23,046 ఎకరాలు అందుబాటులోకి వస్తాయి.

ముస్లింలు టీడీపీని వీడాలి

వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఖాదర్ బాషా

సాక్షి, అమరావతి: యావత్ ముస్లిం సమాజాన్ని అవమానించేలా టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను గమనించాలని, ఇప్పటికైనా టీడీపీలో ఉన్న ముస్లింలు ఆ పార్టీని వీడి బయటకు రావాలని వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర చైర్మన్ వి.ఖాదర్ బాషా పిలుపునిచ్చారు. ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగంగా ప్రకటించిన బీజేపీతో పొత్తు కోసం వెంపర్లాడుతున్న బాబు ఊసరవెల్లి రాజకీయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఈ మేరకు విజయవాడలో శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింల రిజర్వేషన్లకు ఎసరు పెడుతున్న బీజేపీతో అంటకాగాలని చూస్తున్న బాబుకు, షాదీ తోఫా ద్వారా ముస్లిం కుటుంబాలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌కు తేడా గుర్తించాలని కోరారు. పేద ముస్లిం కుటుంబాల్లో వివాహాలకు ఆర్థిక సాయం విడుదల చేసిన సీఎం జగన్‌కు ఖాదర్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సంక్షేమ పథకాల్లో ముస్లింలకు సీఎం జగన్ పెద్ద పీట వేశారని పేర్కొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ద్వారా 92 లక్షల మందికి సేవలు



అనంతపురం సర్వజనాస్పత్రిలో బాలుడిని పరామర్శిస్తున్న మంత్రి రజిని

అనంతపురం క్రైం: పేదల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం దేశానికే ఆదర్శమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. దీని ద్వారా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలో 92 లక్షల మందికి వైద్య సేవలు అందించినట్లు వెల్లడించారు. శుక్రవారం ఆమె అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వారికందుతున్న సేవలపై ఆరా తీశారు. దీర్ఘకాలిక నొప్పులతో బాధపడే వారి కోసం సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన పెయిన్ రిలీఫ్ క్లినిక్‌ను, రూ.3.46 కోట్లతో ఏర్పాటు చేస్తున్న బరన్స్‌వార్డును మంత్రి ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వివిధ విభాగాల వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఏపీ చరిత్రలోనే 49 వేల మంది సిబ్బందిని నియమించారని తెలిపారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను తీసుకురావాలని నిర్ణయం తీసుకుని ఆ దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారని చెప్పారు. అందులో ప్రాధాన్యత క్రమంలో ఐదు వైద్య కళాశాలల్లో (విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం, రాజమండ్రి) ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. రాజమండ్రి మినహా అన్ని కళాశాలలకు ఎన్ఎంసీ అనుమతులు వచ్చాయన్నారు. రాజమండ్రి కళాశాల తనిఖీ పూర్తయితే దానికీ అనుమతులు వస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ మురళీధర్‌రెడ్డి, డీఎంఈ డాక్టర్ సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

పల్లె ముంగిట్లోనే రిజిస్ట్రేషన్ సేవలు

- గ్రామ సచివాలయాల్లో ప్రారంభమైన ఆస్తుల రిజిస్ట్రేషన్లు
- మొదట రీసర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లో ఈ సేవలందిస్తున్న ప్రభుత్వం
- రీసర్వే జరుగుతున్న మిగిలిన గ్రామాల్లో విడతల వారీగా ప్రారంభించే అవకాశం

సాక్షి, అమరావతి: పరిపాలన వ్యవస్థను గ్రామ స్థాయికి తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అక్కడ రిజిస్ట్రేషన్ సేవలను సైతం ప్రారంభించింది. తొలిదశ భూముల రీసర్వే పూర్తయిన రెండువేల గ్రామాల్లోని గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేకుండా అక్కడి సచివాలయాల్లోనే ఆ పని చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ రెండువేల గ్రామాల్లో సుమారు రెండువేల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు తెలిపారు. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసేందుకు అక్కడి సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఆ సచివాలయాల్లో కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చి రిజిస్ట్రేషన్ చట్టాలు, చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. ఆ తర్వాత పరీక్షలు పెట్టి ఎంతవరకు అవగాహన చేసుకున్నారో పరిశీలించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యాకే వారితో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. సచివాలయాల్లోని కంప్యూటర్లలో రిజిస్ట్రేషన్లు చేసే సాఫ్ట్‌వేర్‌ను ఎక్కించి కొద్దిరోజులు రిజిస్ట్రేషన్ల శాఖ సిబ్బందిని కూడా అక్కడ ఉంచి రిజిస్ట్రేషన్లు చేయడం నేర్పించారు. ఇందుకోసం సచివాలయ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లకు రిజిస్ట్రేషన్ చేసే అధికారాలను ఇచ్చారు.

ప్రస్తుతం రెండుచోట్లా రిజిస్ట్రేషన్లు

ముమ్ముందు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లను ఎక్కువగా ప్రోత్సహించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రజలు ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళుతున్నా సచివాలయాల్లోను ఈ సేవలు ఉన్నాయనే విషయాన్ని చెబుతున్నారు. ప్రజలకు అలవాటయ్యేవరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు రెండింటిలోను రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగించనున్నారు. భూముల రీసర్వే పూర్తయిన దాన్ని బట్టి దశలవారీగా మిగిలిన సచివాలయాల్లో ప్రారంభించనున్నారు.

సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికీ 'ఉపాధి' నిధులు

- 2023–24 మాస్టర్ సర్క్యులర్ విడుదల చేసిన కేంద్రం

సాక్షి, అమరావతి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద వ్యక్తిగత మరుగుదొడ్లకు అనుబంధంగా సెప్టిక్ ట్యాంకుల నిర్మాణానికి కూడా కేంద్రం అనుమతించింది. ఈ ఏడాది కొత్తగా ఐదు రకాల పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు 2023–24 సంవత్సరానికి ఎన్ఆర్ఈజీఎస్ మాస్టర్ సర్క్యులర్‌ను రెండు రోజుల కిందట కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చేసింది. మొత్తం 266 రకాల పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టవచ్చని వెల్లడించింది. ఉపాధి హామీకింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి గరిష్ఠంగా రూ.12వేలు చొప్పున కేంద్రం మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు వ్యక్తిగత, కమ్యూనిటీ బయో గ్యాస్ ప్లాంట్ల నిర్మాణాలు, సరిహద్దు ప్రాంతాల్లో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన టన్నెల్స్, బ్రిడ్జిల పనులను కూడా ఉపాధి నిధులతో చేపట్టేందుకు వీలుగా 2023–24 మాస్టర్ సర్క్యులర్‌లో పొందుపరిచారు.

జ్ఞానులు కూడా ఏది క్రియ, ఏది నిష్క్రియ అనే దాని గురించి గందరగోళంలో ఉంటారు.
– భగవద్గీత

సాక్షి
శనివారం, 6 మే 2023

బ్రిటన్‌లో రాజుగారి ఏలుబడి!

మరికొన్ని గంటల్లో బ్రిటన్ రాజుగా ఛార్లెస్ ఫిలిప్ ఆర్థర్ జార్జి మౌంట్‌బాటన్ (చార్లెస్‌–3) పట్టాభిషిక్తుడు కాబోతున్నారు. ఒకప్పుడు 'రవి అస్తమించని సామ్రాజ్యం'గా ప్రపంచపటంలో ధగ ధగలాడిన బ్రిటన్ నేడు తానున్న యూరప్ ఖండంలో కూడా ఒంటరి పయనం సాగించడాన్ని ఎంచుకున్న చిన్న దేశంగా మిగిలిపోయింది. ఆ దేశంలో 18వ శతాబ్దంలోనే రాచరికం నామమాత్రంగా మిగిలి సర్వాధికారాలూ పార్లమెంటుకు బదిలీ అయ్యాయి. మరో మూడు శతాబ్దాలు గడిచినా అది తన గత వైభవానికీ, అగమ్యగోచరమైన భవిష్యత్తుకూ మధ్య ఊగిసలాడుతూనే ఫ్యూడల్ అవశేషమైన సంప్రదాయాలనూ, లాంఛనాలనూ వదులుకోవటానికి ఏమాత్రం సిద్ధపడటంలేదని శనివారంనాటి పట్టాభిషేకం రుజువుచేయబోతోంది. ఆరు గుర్రాలు పూన్చిన రథంలో ముందే నిర్దేశించిన సెంట్రల్ లండన్ వీధులగుండా వెస్ట్ మినిస్టర్ అబీగా పిలిచే సెయింట్ పీటర్ చర్చిలో ఉదయం 11 గంటలకల్లా చార్లెస్ ప్రవేశించి ఏడువందల ఏళ్లనాటి సింహాసనాన్ని అధిష్ఠిస్తారు. 'గాడ్ సేవ్ ద కింగ్ చార్లెస్' అనే ఆశీర్వచనంలాంటి నినాదం మార్మోగుతుండగా మణులు, మాణిక్యాలు, కెంపులు, గోమేధికాలు, గరుడపచ్చలు పొదిగిన దాదాపు నాలుగు వందల ఏళ్లనాటి బంగారు కిరీటం ఆయన శిరస్సును అలంకరిస్తుంది. ఈ పట్టాభిషేక తంతులో కాలం గడిచేకొద్దీ ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకప్పుడు మొత్తంగా చర్చి ఆఫ్ ఇంగ్లండ్ ఆధిపత్యమే ఉండే ఆ కార్యక్రమంలో ఇప్పుడు భిన్న మతవిశ్వాసాల ఆచార్యులుంటున్నారు. కేవలం సంపన్నులకూ, దేశాధినేతలకూ మాత్రమే ప్రవేశముండే ఆ కార్యక్రమంలో సాధారణ పౌరులకు కూడా చోటుదక్కుతోంది. దాంతోపాటే ఒకనాడు పట్టాభిషేక సందర్భంలో ఇంటింటా పండుగ వాతావరణం కనబడిన చోటే 'ఎందుకిదంతా?' అనే ప్రశ్నలు మొలకెత్తడం కూడా మొదలైంది. రాచ రికాన్ని వదుల్చుకుంటే తప్ప బ్రిటన్ సంపూర్ణ ఆధునికతను సంతరించుకోదన్న వాదనలు కూడా వినబడుతున్నాయి. ఫ్యూడల్ చిహ్నమైన రాచరికం స్థానంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే రాజ్యాధినేత ఉండటం వర్తమాన అవసరమని అటువంటివారు వాదిస్తున్నారు. 'రాచరికంలోకి ఒక్కసారి తొంగి చూశామా.. దాన్ని కీర్తించటం అసాధ్యం' అని బ్రిటన్ రాజ్యాంగనిపుణుడు వాల్టర్ బాజెట్ ఒకప్పుడు అననే అన్నారు. అయితే ప్రపంచంలో బ్రిటన్ రాచరికం ఏకాకి కాదు. మరో 28 దేశాల్లో కూడా ఆ వ్యవస్థలే వర్థిల్లుతున్నాయి. అందులో పూర్తి స్థాయి నియంత్రణాధికారాలుండే రాజులు మొదలుకొని సగం సగం అధికారాలతో సరిపెట్టుకొనేవారూ, పూర్తి అలంకారప్రాయంగా మిగిలిపోయినవారూ కూడా ఉన్నారు. అలాగే తిరుగులేని సంపదలతో తులతూగేవారూ, ప్రభుత్వాలు దయతో ఇచ్చే జీతభత్యాలతో సరిపుచ్చుకునే రాజులు కూడా ఉన్నారు. లాంఛనప్రాయపు హోదాయే కావొచ్చుగానీ చార్లెస్ ఒక్క బ్రిటన్‌కు మాత్రమే కాదు... మరో 14 దేశాలకు సైతం రాజ్యాధిపతిగా కొనసాగుతారు.

ప్రపంచంలోని ఇతర దేశాల మాట అటుంచి సంపన్న దేశాల క్లబ్ అయిన జీ–7లో కూడా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ నాసిరకమైనదే. అక్కడ ప్రస్తుతం 'జీవన వ్యయ సంక్షోభం' రాజ్యమేలుతోంది. తడిసిమోపడయ్యే వడ్డీ రేట్లతో, భరింపశక్యంకాని ద్రవ్యోల్బణంతో, ఆకాశాన్నంటే ఇంధన ధరలతో అక్కడి జనం ఈసురోమంటున్నారు. గత ఇరవైయ్యేడేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయిలో వడ్డీరేట్లు పెరిగిపోయాయి. ఈ ఏడాది ఆఖరువరకూ అది కోలుకునే అవకాశం లేదని ఆర్థిక నిపుణులంటున్నారు. ప్రస్తుతం నిరుద్యోగిత 3.9 శాతం. దాదాపు 13 లక్షలమంది పౌరులు ఉపాధి కోల్పోయారని జాతీయ గణాంకాల విభాగం గత నెలలో తెలిపింది. సగటున ప్రతి అయిదుగురు బ్రిటన్ పౌరుల్లోనూ ఒకరు పేదరికంలో కూరుకుపోయారని గణాంకాలు కోడై కూస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. చాలీచాలని ఆదాయాలతో అర్థాకలితో నెట్టుకొచ్చే కుటుంబాలూ.. దాతృత్వ సంస్థల సాయంతో, చర్చిల ఆధ్వర్యంలో నడిచే ఫుడ్ బ్యాంకులపై ఆధారపడుతున్న కుటుంబాలూ ఎక్కువేనని ఒక అంచనా. అందుకే కాబోలు ఈసారి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో అట్టహాసాలు తగ్గించాలని నిర్ణయించారు. కార్యక్రమం నిడివి బాగా తగ్గిపోగా, అతిథుల జాబితా కూడా చిన్నబోయింది. అయితే ఈ కార్యక్రమానికయ్యే మొత్తం వ్యయం ఎంతో చెప్పటం వెంటనే సాధ్యం కాకపోయినా అది ఎలా చూసినా 12.5 కోట్ల డాలర్లకు తగ్గకపోవచ్చని మీడియా లెక్కలేస్తోంది. వర్తమాన చేదు వాస్తవాలనూ, సంక్లిష్టతలనూ పరిగణనలోకి తీసుకోకుండా భూత కాలం చూరుపట్టుకుని వేళ్లాడటం ఇంకా ఎన్నాళ్లని పలువురు ప్రశ్నించటానికి ఇలాంటి కథనాలు కారణం కావొచ్చు. నెపోలియన్‌తో సాగిన వరస యుద్ధాల పరంపరలో గెల్చామన్న సంబరంతో బ్రిటన్ 1821లో నాలుగో జార్జి పట్టాభిషేకాన్ని కనీవినీ ఎరుగనంత ఘనంగా జరుపుకుంది. దానిపై విమర్శకులు విరుచుకుపడటంతో మరో పదేళ్లకు 1831లో అతని వారసుడు నాలుగో విలియం మాత్రం అతి నిరాడంబరంగా, క్లుప్తంగా పట్టాభిషేకం తంతు ముగించారు.

మొత్తానికి ఏడుపదుల కాలం తర్వాత బ్రిటన్‌లో పట్టాభిషేక మహోత్సవం జరగబోతోంది. రాచరికంపై దేశ పౌరుల్లో ఉండే వ్యతిరేకత కనుమరుగు కావటం, కనీసం అభ్యంతరాలు వ్యక్తం కాకపోవటం అనేవి చార్లెస్ వ్యవహారశైలిపై ఆధారపడివుంటాయి. ఆయన శనివారం ధరించబోయే కిరీటం బరువు 5 పౌండ్లు (సుమారు 2.27 కిలోలు). కానీ 'మూడో చార్లెస్'గా ఆయనపై ఉండబోయే బాధ్యతల బరువు అంతకన్నా అనేక రెట్లు ఎక్కువ. దాన్ని ఆయన సమర్థవంతంగా నిర్వహించగలిగితే చరిత్రలో ఆయన స్థానం పదిలంగా ఉంటుంది.

6జీ సంకల్పం నెరవేరగలదా?

విశ్లేషణ



దినేశ్ సి. శర్మ

రేపటితరం టెలీ కమ్యూనికేషన్ టెక్నాలజీగా చెబుతున్న 6జీపై భారత్ ఓ దార్శనిక పత్రం విడుదల చేసింది. ఇటీవలే దేశంలో ప్రవేశపెట్టిన 5జీ టెక్నాలజీతో పోల్చినా ఎన్నో రెట్లు మెరుగైంది 6జీ. ఇది వాస్తవ రూపం దాలిస్తే సమాచారం ఏకంగా సెకనుకు ఒక టెరాబిట్ వేగంతో ప్రయాణిస్తుంది. 5జీతో పోల్చితే వందరెట్లు ఎక్కువ వేగం! దార్శనిక పత్రం లక్ష్యం చౌకైన, సర్వవ్యాప్తమైన, సుస్థిర టెక్నాలజీల అభివృద్ధి. కానీ ఈరోజుకూ దేశంలో సుమారు 35,000 గ్రామాల్లో కనీసం 2జీ ఇంటర్నెట్ కనెక్షన్ కూడా లేకపోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో ఈ దార్శనిక పత్రం పెద్ద ఆశయాలతో కూడి ఉన్నదని చెప్పక తప్పదం లేదు. 6జీ డాక్యుమెంట్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా చూసుకోవాలి.

6జీ టెక్నాలజీతో అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు సమోదయ్యే అవకాశం ఉంది. అందుకే భారత్ ఈ విషయమై కేవలం దార్శనిక పత్రాన్ని జారీ చేయడంతోనే సరిపెట్టకూడదు. పరిశోధనలకు తగినన్ని నిధులు కేటాయించడంతోపాటు 6జీ టెక్నాలజీ విషయంలో అంతర్జాతీయ ప్రొటోకాల్, ప్రమాణాల నిర్ధారణ విషయంలోనూ చురుకుగా పాలు పంచుకోవాలి. ఈ పనులు చేయకపోతే 6జీ కేవలం భారత్‌కున్న ఆశల్లో ఒకటిగా మిగులుతుంది.

అనూహ్యమైన ప్రభావం...

6జీ టెక్నాలజీ పూర్తిస్థాయిలో సాకరమైతే కలిగే ప్రయోజనాలు అనూహ్యం. విద్య, ఆరోగ్యం, రవాణాలతోపాటు మానవ జీవితంలోని ప్రతి పార్శ్వాన్నీ ఇది స్పృశిస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. రక్షణ రంగ నిపుణుల అంచనాల ప్రకారం, 6జీ టెక్నాలజీని అంతరిక్ష, అణుశక్తి రంగాల మాదిరిగానే ఓ వ్యూహాత్మక రంగంగా పరిగణించి పెట్టుబడులు పెట్టాలి! ఇదే విషయాన్ని మూడేళ్ల క్రితం లెఫ్టినెంట్ జనరల్ ఎస్.ఎస్.మెహతా 'ద ట్రిబ్యూన్'లో రాసిన ఒక వ్యాసంలో విస్పష్టంగా పేర్కొన్నారు.

6జీ టెక్నాలజీతో టాక్టయిల్ ఇంటర్నెట్, హోలోగ్రాఫిక్ కమ్యూనికేషన్ వంటివి సాధ్యమవుతాయి. ఆగ్మెంటెడ్, వర్చువల్, మిక్స్‌డ్ రియాలిటీలకూ ఈ టెక్నాలజీ సాయం అందిస్తుంది. అదే సమయంలో ఆర్థిక వ్యవస్థలను సమూలంగా మార్చగలిగేంత శక్తి కూడా ఈ టెక్నాలజీలకు ఉంది. ఇవన్నీ సాధ్యం కావాలంటే కొత్త కొత్త నెట్‌వర్క్ టెక్నాలజీలు, పరికరాలు, ప్రమాణాలు అవసరమవుతాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న 5జీ టెక్నాలజీ పూర్తి సామర్థ్యాన్నే మనం అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉండగా, తరువాతి తరం టెక్నాలజీ అభివృద్ధికి రంగం సిద్ధమవుతోందన్నమాట!

భారత్ ఇటీవలే విడుదల చేసిన 6జీ దార్శనిక పత్రంలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద టెలికామ్ మార్కెట్ అని పేర్కొన్నారు. పూర్తిస్థాయి టెక్నాలజీ సృష్టికర్తగా, తయారీదారుగా ఎదగాలని కూడా సంకల్పం చెప్పుకొంది. కాబట్టి 6జీ టెక్నాలజీ తీరుతెన్నులను నిర్ణయించే ప్రక్రియలో భారత్ కూడా భాగస్వామి కావాలి. అంతరిక్ష రంగంలో ప్రపంచం మొత్తమ్మీద అగ్రస్థానంలోకి చేరేందుకు ఏం చేయాలో ఆలోచించమని ప్రభుత్వం గతేడాదే ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. మార్చి 22న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేసిన డాక్యుమెంట్– పారిశ్రామిక వర్గాలు, విద్యాసంస్థలు, సర్వీస్ ప్రొవైడర్లు ఏఏ అంశాలపై పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలో గుర్తించమని చెబుతోంది. ఇది రెండు దశల్లో జరిగేందుకు అవకాశముంది. తొలిదశ (2023 –25)లో ప్రాథమికమైన పరిశోధన, మేధోహక్కుల అభివృద్ధి జరిగితే, రెండో దశ (2025–30) వాణిజ్యీకరణ.

దార్శనిక పత్రం లక్ష్యం చౌకైన, సర్వవ్యాప్తమైన, సుస్థిర టెక్నాలజీల అభివృద్ధి. ఇది చాలా కష్టసాధ్యమైన పని. ఎందుకంటే ప్రస్తుతం ఉపయోగిస్తున్న 5జీ టెక్నాలజీలకు ఈ లక్షణాలేవీ లేవు. అంటే... 6జీ ద్వారా టెక్నాలజీ పరంగా భారీ పురోగమనం జరగాలన్న లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుంది. అంతేకాదు, అవన్నీ చౌకగా చేయాలి. అన్నిచోట్ల అందుబాటులో ఉండేలా చూడాలి. (కానీ ఈరోజుకూ దేశంలో సుమారు 35,000 గ్రామాల్లో కనీసం 2జీ ఇంటర్నెట్ కనెక్షన్ కూడా లేకపోవడం గమనార్హం). సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సరేసరి. వీటికి తోడు కేవలం భారత్‌కు మాత్రమే కాకుండా... 6జీ టెక్నాలజీలన్నీ ప్రపంచం మొత్తానికి అందే ఏర్పాట్లూ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ దార్శనిక పత్రం పెద్ద ఆశయాలతో కూడి ఉన్నదని చెప్పక తప్పడం లేదు.



6జీ టెక్నాలజీపై పట్టు సాధించడం ద్వారా పెత్తనం చలాయించవచ్చునన్న అంచనాలతో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా బోలెడన్ని కార్యక్రమాలు చకచకా నడుస్తున్నాయి. పరిశ్రమ వర్గాలతో కూడిన 'నెక్స్‌ట్–జీ అలయన్స్ ఆఫ్ నార్త్ అమెరికా' సుమారు 50 టెక్నాలజీల అభివృద్ధి అవసరాన్ని గుర్తించింది. రేడియో టెక్నాలజీలు, నెట్‌వర్క్ ఆర్కిటెక్చర్, సెక్యూరిటీ, ప్రైవసీ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. మరోవైపు దక్షిణ కొరియా 2021లోనే యూనివర్సిటీల్లో 6జీ టెక్నాలజీపై పరిశోధనలు చేసేందుకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అలాగే చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పరస్పర సహకారంతో పరిశోధనలు చేసేలా ప్రోత్సహిస్తోంది. యూరోపియన్ దేశాలు కూడా తెలివైన నెట్‌వర్క్‌ల ఏర్పాటు, మేనేజ్‌మెంట్‌లను దృష్టిలో ఉంచుకుని ప్రయత్నాలు చేస్తున్నాయి. చైనా, జపాన్ లలోనూ 6జీ టెక్నాలజీకి సంబంధించి వేర్వేరు అంశాలపై పరిశోధనలకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి.

మన దృక్కోణంలో...

భారతదేశపు 6జీ విజన్ డాక్యుమెంట్ ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్న రంగాలు, భారతీయ దృక్కోణంలో పరిశోధనలు చేపట్టాల్సిన అంశాలపై దృష్టి పెట్టింది. ఈ డాక్యుమెంట్‌లో పేర్కొన్న అంశాలు, వ్యూహాలు, కార్యక్రమాల రూపం సంతరించుకోవాలంటే 'ఆర్ అండ్ డీ'కి దీర్ఘకాలం పెట్టుబడులు అవసరమవుతాయి. నెక్స్‌ట్–జీ అలయన్స్‌లో ప్రఖ్యాత టెలికామ్ కంపెనీలు ఏటీ అండ్ టీ, బెల్, ఇంటెల్, శాంసంగ్, ఆపిల్, డెల్, సిస్కో, ఎరిక్‌సన్, గూగుల్, హెవ్లెట్ ప్యాకర్డ్, ఎల్‌జీ, మైక్రోసాఫ్ట్, నోకియా తదితర కంపెనీలు వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నాయి. కొరియా, జపాన్, యూరప్‌లలో 6జీ సంబంధిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది, చురుకుగా పాల్గొంటున్నది ఈ భారీ కంపెనీలే. అక్కడి ప్రభుత్వాలు కూడా సానుకూలంగా వాటికి మద్దతు పలుకుతున్నాయి.

మన దేశంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. మొత్తం ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తోంది. టెలికామ్ రంగంలోని తయారీదారులు, సేవలందించేవారు పాల్గొంటారని ఆశించవచ్చు కానీ... నేతృత్వం మాత్రం ప్రభుత్వం వద్ద ఉండే అవకాశాలే ఎక్కువ. పరిశోధనల విషయానికి వస్తే ఐఐటీల్లాంటి విద్యాసంస్థలు ఇప్పటికే కొన్ని కొత్త, వినూత్న టెక్నాలజీలపై పనిచేస్తున్నాయి. వాటికి మరింత ప్రోత్సాహం అందించాలి. 6జీ వాణిజ్యీకరణ విషయానికి వస్తే పరిశ్రమ వర్గాలు, విద్యాసంస్థల భాగస్వామ్యం తప్పనిసరి. 6జీ టెక్నాలజీలో భాగమైన సైబర్ ఫిజికల్ సిస్టమ్స్‌పై డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఐదేళ్ల క్రితమే ఒక కార్యక్రమాన్ని మొదలుపెట్టినా ఇప్పటివరకూ సాధించింది కొంతే.

విజన్ డాక్యుమెంట్‌లో నిధుల అంశంపై అంత స్పష్టత లేదు. భారీ మొత్తంతో ఒక నిధిని ఏర్పాటు చేస్తామని మాత్రమే ఈ డాక్యుమెంట్ చెబుతోంది. ఈ నిధి పదేళ్ల కాలానికి దాదాపుగా రూ.10,000 కోట్ల వరకూ ఉండవచ్చునని అంటోంది. ఈ నిధి ప్రభుత్వానిదా, కాదా? అన్నదాంట్లోనూ అస్పష్టతే.

టెలికామ్ రంగంలో భారతదేశం దేశీయంగా తయారు చేసిన గొప్ప టెక్నాలజీ ఏదైనా ఉందీ అంటే అది 1980ల నాటి డిజిటల్ రూరల్ స్విచ్! గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం అప్పట్లో 'ద సెంటర్ ఫర్ ద డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ–డాట్)‌ను ఏర్పాటు చేసింది. మూడేళ్ల సమయం రూ.36 కోట్ల నిధులు కేటాయించింది. ప్రాజెక్టు విజయవంతమైంది. ఈ టెక్నాలజీని ప్రైవేట్ సంస్థలకు అందించారు. తరువాతి కాలంలో చాలా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ వినియోగించారు. 6జీ విషయంలోనూ ఇదే తరహా పద్ధతిని అనుసరించడం మేలు. ఈ అత్యవసరమైన చర్యలన్నీ తీసుకోకపోతే 6జీ డాక్యుమెంట్ కేవలం కాగితాలకే పరిమితమవుతుంది!

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

పొరుగింటి అద్భుతం



ఒకరోజు ఒక సౌదీ తన కారుకు ప్లాస్టిక్ కవర్ తొడిగి ఉండటాన్ని గమనించాడు. పొరుగింటి వ్యక్తిని అడిగినప్పుడు తామే ఆ కవరును తొడిగామని, తమ ఇంటికి పెయింటింగ్ వేస్తున్నప్పుడు ఆ చుక్కలు కారుపై పడకుండా ఉండేందుకు అలా చేశామని చెప్పాడు. ఎంత గొప్ప మనిషి!(స్నేహితుని ద్వారా తెలిసిన విషయం).

– జహక్ తన్వీర్, సౌదీ ఎన్నారై

అలవడుతుంది



శిక్షణలో ఉన్న ప్రతి వైద్యుడూ, కనీసం ఒక్క సారి 'పాలియేటివ్ మెడిసిన్' (ఉపశమన వైద్యం)లో రొటేషన్ చేయాలి. దీనివల్ల అలవడే పేషెంట్ కేర్ టెక్నిక్కులు, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి స్పెషాలిటీలో ఆచరించాలి.

– పారీ ద్వార్కే, న్యూరాలజిస్ట్

ఆమ్ ఆద్మీ



ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అతి నిరాడంబర నివాస గృహం వీడియోలను సోషల్ మీడియాలో చూసి నోరు వెళ్లబెట్టకండి. 13 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆ భవనాన్ని పునర్నిర్మాణానికి అయిన ఖర్చు రూ. 45 కోట్ల పన్ను చెల్లింపు దారుల సొమ్ము మాత్రమే.

– నూపుర్ జె. శర్మ, జర్నలిస్ట్

తోడుగా మీరుంటే..!



మేము మన దేశ ప్రతిష్ఠ కోసం ప్రత్యర్థి దేశాలతో పోరాడాం. ఈ రోజు మన మహిళా రెజ్లింగ్ ఛాంపియన్‌ల భద్రత, గౌరవాల కోసం మన దేశంతోనే పోరాడుతున్నాం. దయచేసి మాకు మద్దతు ఇవ్వండి.

– భజరంగ్ పూనియా, ఒలింపిక్ మెడలిస్ట్

గాల్లో ఉన్నట్టు...



హోటల్ గదిలో కళ్లు తెరవగానే తాము ఏ నగరంలో ఉన్నామో తెలిసేది కాదని వెటరన్ పైలెట్లు జోక్ చేసేవాళ్లు. అదెలా జరుగుతుందని నేను ఆశ్చర్యపోయేదాన్ని. అలాంటి నాకు ఈ రోజు పూర్తిగా రెండు నిమిషాలు పట్టింది, ఎక్కడున్నానో గ్రహించడానికి!

– హనా మొహిసిన్ ఖాన్, పైలెట్

ఇన్‌బాక్స్

పథకాల ప్రచారమేదీ?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నా... అమలులో అవుతున్న జాప్యం వల్ల శ్రమజీవుల బతుకుల్లో చీకటి రాజ్యమేలుతోంది. ఒక షాపులో 2 సంవత్సరాల క్రితం కొన్న వస్తువు ధర ఈ రోజు రెండింతలు అయింది. కానీ ఆ షాపులో పని చేస్తున్న కార్మికుల జీతం ఆ స్థాయిలో పెరగకపోయినా... కనీసంగా నైనా పెరగలేదు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు దారుణ శ్రమదోపిడీకి గురవుతున్నారు. పురుషులతో పోల్చుకుంటే మహిళా కార్మికులకు పనికి తగ్గ వేతనం లభించడం లేదు. కార్మికుల సామాజిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన', 'ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి', 'అటల్ పెన్షన్ యోజన' లాంటి పథకాలు కేవలం ప్రచార లోపం కారణంగా కార్మికులకు అవి ఉన్నట్లే తెలియడం లేదు.

అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈ–శ్రామ్' పోర్టల్‌లో నమోదు కావడం వలన కలిగే ప్రయోజనాలకు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలి. ఇందువల్ల ఎక్కువ మంది కార్మికులకు లక్షిత ప్రయోజనాలు చేకూరుతాయి. సామాజిక భద్రతను చేకూర్చే బీమా పథకాల ప్రీమియంను ప్రభుత్వం లేదా సంబంధిత గుత్తేదారు చెల్లించే విధంగా చట్టం తీసుకురావాలి. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్న కార్మికుల వివరాలను పంచాయతీల స్థాయిలో నిర్దిష్టంగా రికార్డు చేయాలి. దీనివల్ల వలస వెళ్లిన ప్రాంతంలో ఏదైనా అపాయం జరిగితే వెంటనే సహాయ పడడానికి అవకాశం ఉంటుంది. వలస కార్మికులు పిల్లల్ని తమతో పాటు తీసుకువెళ్లడం వల్ల పిల్లలు పాఠశాలలకు దూరమవుతున్నారు. కావున వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కేవలం వలస కార్మికుల పిల్లల కోసం ఉచిత వసతితో కూడిన విద్యాలయాల ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– సాలిన రామారావు, సాలిన పుట్టుగ, శ్రీకాకుళం జిల్లా

వీరి పొత్తుల ఎత్తులు చూడాల్సిందే!

అభిప్రాయం




పురిఘళ్ల రఘురామ్

ఏపీ రాజకీయాల సరళి మారిపోబోతున్నట్టుగా కనిపిస్తోంది. పొత్తులు పెట్టుకోకపోతే ఓడటం ఖాయం అన్న నిర్ధారణకు వచ్చిన టీడీపీ, జనసేనతో పొత్తులకు దిగుతున్నది.

1996 లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో 42 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 22 స్థానాలు గెలుచుకుంది. టీడీపీ కేవలం 16 సీట్లే గెలుచుకుంది. 1998లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లోనూ టీడీపీకి పరాభవం తప్పలేదు. కాంగ్రెస్ పార్టీ 22 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తే, టీడీపీ కేవలం 12 చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఇక ఈ ఎన్నికల్లో బీజేపీ నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకొని ఏపీలో తన పట్టు నిలబెట్టుకొంది. టీడీపీతో పొత్తు పెట్టుకోక ముందు కూడా ఏపీలో బీజేపీకి బలమైన ఓటు బ్యాంకు ఉందన్నది లోక్‌సభ ఎన్నికల్లోనే రుజువయ్యింది.

1998 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలతో చంద్రబాబు కన్ను బీజేపీపై పడింది. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏపీలో సొంతంగా నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకోవడం, నాటి ప్రధాని వాజ్‌పేయిపై ప్రజల్లో సానుకూలత వంటి అంశాలను తనకు అనుకూలంగా మలచుకోవాలని చంద్రబాబు భావించారు. అందుకే 1999లో జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో జట్టుకట్టి అనూహ్య విజయాలను టీడీపీ పొందింది. అటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, ఇటు పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీజేపీ–టీడీపీ జోడీ అద్భుత విజయాలను అందుకొంది. బీజేపీతో పొత్తు పెట్టుకొని టీడీపీ 180 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే, బీజేపీ 12 ఎమ్మెల్యే స్థానాల్లో గెలుపొందింది. లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ 29 స్థానాల్లో విజయం సాధిస్తే, కాంగ్రెస్ 5 స్థానాలకే పరిమితమైంది. ఆ ఎన్నికల్లో బీజేపీ ఏపీలో 7 లోక్ సభ స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటింది. టీడీపీకి బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఏపీలో అధికారం లభించడంతోపాటుగా ఎంపీ స్థానాలను గణనీయంగా గెలుచుకోగలిగింది. అయితే ఆ తర్వాత చంద్రబాబు, ఢిల్లీ పెద్దలతో సాగించిన రాజకీయం మనందరం చూశాం.

ఇక 2004 అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తుగానే వెళ్లి చంద్రబాబు తాను మునగడమే కాకుండా బీజేపీనీ దెబ్బతీశారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ 5 ఎంపీ



స్థానాలకే పరిమితం కాగా, కాంగ్రెస్ పార్టీ 29 స్థానాల్లో విజయం సాధించింది. టీఆర్ఎస్ పార్టీ 5 ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. ఒక్కమాటలో చెప్పాలంటే 1999 ఎన్నికల ఫలితాలు 2004లో రివర్స్ అయ్యాయి. అలిపిరి దాడిని రాజకీయంగా తనకు అనుకూలంగా మలచుకోవడం కోసం చంద్రబాబు ఆడిన రాజకీయ జూదంలో బీజేపీ బలిపశువయ్యింది.

2009 ఎన్నికల్లో బీజేపీకి హ్యాండిచ్చి 'మహా కూటమి' కట్టి... బాబు ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. టీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలతో కలిసినా ఎన్నికల్లో ఓటమి తప్పలేదు. వైఎస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దెబ్బకు చంద్రబాబు మరోసారి పరాజయాన్ని మూటగట్టుకున్నారు. రాష్ట్ర విభజన జరిగిపోవడం, ఏపీకి మాత్రమే టీడీపీ పరిమితమైన పరిస్థితుల్లో 2014 ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు, బీజేపీతో జట్టుకట్టి ఏపీలో అనూహ్య విజయాన్ని అందుకున్నారు. అంతే కాదు... తెలంగాణలోనూ ఆ పార్టీ మంచి ఫలితాలను రాబట్టింది. ఏపీలో టీడీపీ 102 స్థానాల్లో విజయం సాధిస్తే బీజేపీ కేవలం 4 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తెలంగాణలోనూ టీడీపీ 15 చోట్ల విజయం సాధిస్తే, బీజేపీ కేవలం 5 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఏపీలో అధికారాన్ని అందుకున్న చంద్రబాబు నాలుగేళ్ల తర్వాత ఎన్డీఏకు గుడ్ బై చెప్పి, కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలంగాణలో చిత్తు చిత్తయ్యారు. ఇక ఏపీలో ఎలాంటి ఫలితం వచ్చిందో మనందరికీ తెలిసిందే. 2014 ఎన్నికల్లో జనసేనాని పవన్ మద్దతివ్వడంతోపాటు, మోదీ పాపులారిటీ కూడా టీడీపీ విజయానికి దోహదపడ్డాయి. కానీ 2019లో సొంతంగా బరిలోకి దిగిన చంద్రబాబు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరపరాజయాన్ని మూటగట్టుకున్నారు.

ఇక జనసేనాని పవన్ కల్యాణ్ సైతం ఒక్కో ఎన్నికలో ఒక్కో రకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 2014 ఎన్నికల్లో పోటీ చేయకుండా టీడీపీ–బీజేపీకి మద్దతిచ్చిన పవన్ కల్యాణ్, 2019 ఎన్నికల్లో బీఎస్పీ, లెఫ్ట్ పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో చిత్తయ్యారు. కేవలం ఒక్క ఎమ్మెల్యే సీటులోనే ఆ పార్టీ విజయం సాధించింది. తాను బరిలో నిలిచిన రెండు చోట్లా పవన్ కల్యాణ్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత బీజేపీతో జట్టు కట్టిన పవన్, మళ్లీ ఎన్నికలు రాబోతుండడంతో చంద్రబాబుపై ప్రేమ ఒలకబోస్తున్నారు. ఒక్క ప్రజాశాంతి పార్టీతో తప్పించి, రాష్ట్రంలోని అన్ని పార్టీలతో జనసేన పొత్తులు కుదుర్చుకుందన్నది గతం స్పష్టం చేస్తోంది. ఓవైపు బీజేపీతో పొత్తు కొనసాగిస్తూనే... పవన్ తాజాగా చంద్రబాబుతో చర్చలు జరుపుతున్నారు. ఈ తరుణంలో ఏపీలో వైసీపీ, టీడీపీకి సమాన దూరం పాటిస్తోంది బీజేపీ.

వ్యాసకర్త బీజేపీ సీనియర్ నాయకులు

వేయి కథల స్వరార్చన

కథ చదవటం ఓ అనుభూతి. ఉరుకుల పరుగుల జీవనంలో మనిషికిప్పుడు అనుభూతిని ఆస్వాదించే సమయం కుంచించుకుపోతోంది. డిజిటల్ శక్తులు స్మార్టుగా పాఠకుడి పఠన సమయాన్ని హరించేస్తున్నాయి. అదే సాంకేతిక పరిజ్ఞానంతో ఆ లోటును కొంతయినా పూడిస్తే? కథ చదివే తీరిక, ఓపిక లేని తెలుగువారికి కథను రికార్డు చేసి వినిపిస్తే? ఎవరికి వీలైన సమయంలో వారు ఆ కథ వినే అవకాశం ఉంటుంది కదా!

ఈ ఆలోచన రాగానే ఆచరణకు పూనుకొన్నారు ములగాడ సురేశ్ కుమార్. తన మిత్రులైన పప్పు భోగారావు మధుర కంఠంతో రికార్డ్ చేయించి 'కథాస్రవంతి' పేరుతో ఒక వాట్సాప్ గ్రూపు ద్వారా రోజుకో కథ వినిపిస్తున్నారు. మే 3 నాటికి అలా వెయ్యి కథలను వినిపించారు. కథకు ఇంట్రో రాయటం సురేశ్ కుమార్ కర్తవ్యం. ప్రాసతో కూడిన పదాలతో, సంగీతం ధ్వనించే వాక్యాలతో ఆ విశ్లేషణ కథా శ్రోతలు అందరికీ ఆత్మీయ బంధువైపోయింది. భోగారావు కథను రికార్డ్ చేయలేనప్పుడు సాహితీ మిత్రులు మంజుల, సుధ, రవళి, శేషప్రభ, సుశీల, కీర్తి పప్పు తదితరులతో కథలు చదివించారు. 90 శాతం కథలు భోగారావు గళంలోనే జీవం పోసుకున్నాయి. చదవడంలోనూ ఆయన వైవిధ్యం ప్రదర్శించారు. కథనానికో గళం, సంభాషణకో స్వరం, మాండలికానికో లయ, ముగింపుకో ఉచ్చారణ మేళవిస్తూ కథను శ్రోతల జీవనమూలాల్లోకి ప్రవేశపెట్టే పరిణతి సాధించారు.

ప్రతిరోజూ ఉదయం సరిగ్గా 6 గంటలకు ఆడియో కథ, విశ్లేషణతో సహా పోస్టవుతుంది. గురజాడ నుంచి నేటి వర్ధమాన రచయితల వరకు ఏ కథ నచ్చితే ఆ కథకు స్వరార్చన చేశారు. వంద, 200, 300.... ఇలా వరుసగా ఇప్పటికి వెయ్యి విలువైన కథలు శ్రోతలకు చేరాయి. ఈ కథలు 'ఫార్వర్డ్ రెక్కలు' కట్టుకొని మరెన్నో గ్రూపులకు ఎగిరిపోవడం షరా మామూలే. నిజానికి, కథలు రికార్డ్ చేసి వాట్సప్, యూట్యూబ్‌ల ద్వారా సాహితీ ప్రియులకు చేరువ చేస్తున్న వారిలో ఇప్పటికి 1,400 కథలు అందించిన 'వసంత వల్లరి' వసంత లక్ష్మి, అలాగే కొప్పర్తి రాంబాబు, భండారు హరిత (కథా ప్రపంచం), దొండపాటి కృష్ణ లాంటి వారెందరో ఉన్నారు. కథాస్రవంతి మరో వెయ్యి కథలు వినిపించే దిశగా స్వరం సవరించుకోవాలి. గుంటూరు జిల్లా పెద పరిమి గ్రామంలో మే 7న 70 మందికి పైగా రచయితల సమక్షంలో 'కథాస్రవంతి' సభ్యుల్ని 'మువ్వా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్' సత్కరించనుంది. – ఎమ్వీ రామిరెడ్డి, కవి – కథకుడు

గ్రహం అనుగ్రహం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** బ.పాడ్యమి రా.10.04 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** విశాఖ రా.9.34 వరకు, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** రా.1.32 నుండి 3.04 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.5.34 నుండి 7.18 వరకు, **అమృతఘడియలు:** ప.12.44 నుండి 2.20 వరకు; **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 5.35, **సూర్యాస్తమయం:** 6.17.

హైకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

- 950వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేస్తున్న బహుజన నేతలు

తాడికొండ: అమరావతి ఇళ్లస్థలాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు చంద్రబాబు అండ్‌కో కులవాదులకు చెంపపెట్టు అని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందంటూ తప్పుడు కేసులు వేసి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ తెచ్చిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్‌ చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్‌ యాక్సిస్‌ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 950వ రోజుకు చేరాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో బహుజన పరిరక్షణ సమితి దీక్షా శిబిరం వద్ద మానవహారంగా నిలబడి అమరావతి అందరిదంటూ.. కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో ఈనెల 15వ తేదీలోగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. బహుజనులకు అనుకూలంగా తీర్పునిచ్చిన న్యాయస్థానాలకు బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

దుర్గమ్మ సన్నిధిలో నూతన ఆర్జిత సేవ

- సంకట హర గణపతి హోమం నిర్వహణకు నిర్ణయం
- 8న లాంఛనంగా ప్రారంభించనున్న దేవస్థానం

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై నూతన ఆర్జిత సేవగా సంకట హర గణపతి హోమం నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించింది. ఈ నెల 8వ తేదీ ఉదయం 8 గంటలకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీగణపతి ఏకశిలా విగ్రహం వద్ద హోమం నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ప్రతి మాసం ఒక రోజు స్వామి వారికి హోమం నిర్వహించడం శుభప్రదమని ఆలయ అర్చకులు, వైదిక కమిటీ సూచన మేరకు దేవస్థానం ఈ ఆర్జిత సేవను ఆరంభించింది. ఈ నేపథ్యంలో ప్రతి నెలా పౌర్ణమి తర్వాత వచ్చే చవితిన సంకట హర గణపతి హోమం నిర్వహిస్తారు. ఆర్జిత సేవలో పాల్గొనే భక్తులు రూ. వెయ్యి టికెట్‌ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఉభయదాతలకు శేషవస్త్రం, రవికతో పాటు పెద్ద లడ్డూ, ఉండ్రాళ్లను ప్రసాదంగా అందజేస్తారు. యాగం అనంతరం ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్‌ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు.

గంగమ్మకు కుంభాభిషేకం.. మహాద్భుతం!

- గంగా పుష్కర కాలంలో అభిషేకం శుభసూచికం
- కంచికామకోటి, విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు



హారతి ఇస్తున్న శ్రీశారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర, చిత్రంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్‌ అభినయ్‌ రెడ్డి

సాక్షి, తిరుపతి: 'గంగా పుష్కర కాలంలో గంగమ్మ తల్లికే మహాకుంభాభిషేకం నిర్వహించడం మహాద్భుతం. శుక్రవారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించడం శుభ సూచకం' అని కంచికామకోటి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతి ఉద్ఘాటించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ మహా కుంభాభిషేకంలో చివరి రోజైన శుక్రవారం నాడు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో యాగ యజ్ఞపూజలు నిర్వహించారు. యాగశాల నుంచి గంగమ్మ తల్లి మూలవిరాట్‌ను తీసుకువచ్చి నూతనంగా నిర్మించిన గర్భాలయంలో విజయేంద్ర సరస్వతి..అమ్మవారిని ప్రతిష్ఠించి అభిషేకం నిర్వహించారు. గర్భాలయం విమాన గోపుర శిఖరంపై శాస్త్రోక్తంగా బంగారు తాపడంతో తయారు చేసిన కలశాన్ని స్థాపన చేశారు. భక్తులనుద్దేశించి విజయేంద్ర సరస్వతి అనుగ్రహ భాషణం చేస్తూ గంగమ్మ తల్లి నామస్మరణ ఎంతో పుణ్యఫలమని పేర్కొన్నారు. నదులను కాలుష్యం చేయకుండా కాపాడాలని కోరారు. కుంభాభిషేకంతో సకల జనులకు సంతోషం కలుగుతుందని 18వ శతాబ్దంలో శాసనంలో పొందుపరచారని, ఈ శాసనం కంచి ఆలయంలో ఉందని చెప్పారు. హిందూధర్మం చాలా గొప్పదని వ్యాఖ్యానించారు.

దేవుడు అందరివాడు: స్వరూపానందేంద్ర

గంగమ్మ తల్లి తొలి దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర అన్నారు. తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో పీఠాధిపతితో పాటు ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర పాల్గొన్నారు. స్వరూపానందేంద్ర అనుగ్రహభాషణం చేస్తూ..దేవుడు ఒక కులానికి చెందిన వాడు కాదని, అన్ని కులాల వాడని అన్నారు. నాడు టీటీడీ చైర్మన్‌గా భూమన చేపట్టిన దళిత గోవిందం కార్యక్రమం అద్భుతమైనదని కొనియాడారు. మంత్రి రోజా మాట్లాడుతూ..రాజుల కాలం మాదిరిగా సీఎం జగన్‌ పాలనలో అద్భుతమైన రాతి నిర్మాణాలతో రాష్ట్రంలో ఆలయాలు నిర్మిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ మహాకుంభాభిషేకంలో పీఠాధిపతులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. డిప్యూటీ మేయర్‌ భూమన అభినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుంభాభిషేకంలో శ్రీవిజయేంద్ర సరస్వతి

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: తిరుమల శ్రీవారిని విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ జేకే మహేశ్వరి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ వెంకటరమణ, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి టీటీడీ చైర్మన్‌ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా, చైర్మన్‌ వైవీ సుబ్బారెడ్డి లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ మహేశ్వరికి శ్రీవారి చిత్రపటం అందజేస్తున్న టీటీడీ చైర్మన్‌ సుబ్బారెడ్డి

థాంక్యూ సీఎం సార్‌

- సీఎం జగన్‌ చిత్రపటానికి 'డీఎస్సీ–1998' ఉద్యోగుల క్షీరాభిషేకం



సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంటీఎస్‌ ఉపాధ్యాయులు

సాక్షి, అనకాపల్లి: సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగ పక్షపాతి అని, 25 ఏళ్ల నాటి కలను నిజం చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల ఎంటీఎస్‌ టీచర్స్‌ అసోసియేషన్‌ గౌరవాధ్యక్షుడు పి.వి.రమణమూర్తి కొనియాడారు. అనకాపల్లి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం 1998 డీఎస్సీ ఎంటీఎస్‌ టీచర్స్‌ అసోసియేషన్‌ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షనేత హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం 'డీఎస్సీ–1998' అభ్యర్థులకు ఉద్యోగం కల్పించారని, ఇది 25 ఏళ్ల నాటి కల అన్నారు. గత ప్రభుత్వాల దృష్టికి అనేకమార్లు తమ సమస్యను తీసుకెళ్లామని.. తామిచ్చిన వినతులను చిత్తు బుట్టలకే పరిమితం చేశారని తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 4,072 మందిని గురువుల స్థానంలో నిలబెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

క్లుప్తంగా

శరద్ పవార్ రాజీనామా నిర్ణయం వాపస్

ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అధ్యక్ష హోదా నుంచి వైదొలగాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు శరద్ పవార్ తెలిపారు. పార్టీ సహచరులు, శ్రేణుల మనోగతం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతకుముందు, పార్టీ ప్రత్యేక కమిటీ సమావేశమై, శరద్ పవార్ నిర్ణయంపై చర్చించింది. పార్టీ చీఫ్‌గా ఆయనే కొనసాగాలన్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం ఆయన్ను కలిసి రాజీనామా నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని కోరింది.

‘కరోనా పీడ విరగడైంది’

జెనీవా: కరోనా మహమ్మారి పీడ దాదాపుగా విరగడైనట్టే. గత మూడున్నరేళ్లుగా ప్రపంచ దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన కరోనా వైరస్ గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ దశను దాటేసిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కోవిడ్-19 అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఇకపై చూడాల్సిన అవసరం లేదని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ టెడ్రోస్ అధ్నామ్ వెల్లడించారు. కనీవినీ ఎరుగని రీతిలో లాక్‌డౌన్లతో నాలుగ్గోడల మధ్య ప్రజలు బందీగా ఉండడం, ఆర్థిక వ్యవస్థలన్నీ కుప్పకూలిపోవడం వంటి వాటితో కరోనా కలకలం రేపింది. ఈ వైరస్ బారిన పడి ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే కరోనా వైరస్ బలహీనపడిపోయినప్పటికీ ఇంకా ముగింపు దశకు చేరుకోలేదని టెడ్రోస్ చెప్పారు. ఇప్పటికీ ఆగ్నేయాసియా, మధ్య ప్రాచ్య దేశాల్లో కరోనా కేసులు వెలుగులోకి వస్తున్నాయని, ప్రతీ వారం కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. 2020 జనవరి 30 డబ్ల్యూహెచ్ఓ కోవిడ్-19ను అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది.


యూకే ‘స్థానికం’లో అధికార పక్షానికి ఎదురుదెబ్బ

లండన్: యూకే స్థానిక ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టాక జరిగిన మొదటి ఎన్నికలివి. ఇంగ్లండ్‌లోని 317 కౌన్సిళ్లకుగాను 230 కౌన్సిళ్లలోని 8 వేల సీట్లకు గురువారం ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో అధికార పార్టీ 20కిపై కౌన్సిళ్లను కోల్పోయింది. ఎన్నికలు జరిగిన 8 వేల సీట్లలో లేబర్ పార్టీ 1,384, కన్జర్వేటివ్ పార్టీ 1,041, లిబరల్ డెమోక్రాట్లు 768 సీట్లను సాధించాయి. 20 ఏళ్లుగా అధికారపక్షానికి కంచుకోటగా ఉన్న మెడ్‌వే లాంటి కౌన్సిళ్లను సైతం లేబర్ పార్టీ, లిబరల్ డెమోక్రాట్లు కై వసం చేసుకున్నారు. మరికొద్ది నెలల్లో సాధారణ ఎన్నికలు జరగనుండగా వెలువడిన ఈ ఫలితాలపై ప్రధాని రిషి సునాక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఓట్లెక్కువ.. సీట్లు తక్కువ!

కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో విచిత్రం

చాలాసార్లు నష్టపోయింది కాంగ్రెస్సే
బీజేపీకి తక్కువ ఓట్లతో ఎక్కువ సీట్లు





సాక్షి, బెంగళూరు: కర్ణాటక శాసనసభ ఎన్నికల పోలింగ్ గడువు ముంచుకొస్తోంది. ఈసారైనా మేజిక్ ఫిగర్ దాటడానికి కాంగ్రెస్, బీజేపీ పోటీపడి ప్రణాళికలు రచిస్తూ ముందుకు సాగుతున్నాయి. 1999, 2013లో మినహా గత మూడు దశాబ్దాల ఎన్నికల్లో కన్నడ ఓటరు ఏ పార్టీకి మెజార్టీ కట్టబెట్టడం లేదు. ఈసారి ఓటర్ల మనోగతం ఎలా ఉందోనని పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్ర గమనిస్తే అనేక ఆశ్చర్యకరమైన సంగతులు వెలుగు చూస్తాయి. ఓట్ల శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ గెలిచే సీట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంటోంది. ఓట్లు తక్కువగా పోలయినా సీట్ల బలంతో అధికార అందలం ఎక్కుతున్నారు. ఈ విచిత్రకరమైన పరిస్థితి గత నాలుగు శాసనసభ ఎన్నికల్లో కనిపించింది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఓట్లను సాధించి అగ్ర స్థానంలో ఉంటోంది. కానీ సీట్ల సాధనలో వెనుకబడిపోతోంది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 36.59% ఓట్లను సాధించి 224 స్థానాలున్న అసెంబ్లీలో 122 సీట్లలో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2018 ఎన్నికల సమయానికి ఆ పార్టీ ఓటు షేర్ 38శాతానికి పెరిగినప్పటికీ కేవలం 78 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అదే సమయంలో బీజేపీ 36శాతం ఓట్లతో 104 స్థానాల్లో నెగ్గి అతి పెద్ద పార్టీగా అవతరించడం విశేషం. అదే విధంగా 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 35.27% ఓట్లు కొల్లగొట్టి 65 స్థానాలు సాధించింది. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే తక్కువగా 28.3% ఓట్లను గెలుచుకున్న బీజేపీ 79 నియోజకవర్గాల్లో విజయం సాధించింది. 2008 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ల వాటా ఒక్క శాతం తగ్గినప్పటికీ 80 స్థానాల్లో గెలుపొందింది.


రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు, ఆశ్చర్యకర సంఘటనలు జరిగిన ఎన్నికలు ఇవే . 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. సిద్ధ రామయ్య నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఐదేళ్ల పాటు పూర్తి కాలం పాటు పాలన సాగించింది. బీజేపీలోని అంతర్గత విభేదాలు, భిన్నాభిప్రాయాలు కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చాయి. బీఎస్ యడియూరప్ప బీజేపీని వీడి సొంతంగా కేజేపీ స్థాపించి ఎన్నికలకు వెళ్లారు. ఆయన సహచరుడు బి.శ్రీరాములు కూడా బీఎ

2013 ఎన్నికలు ప్రత్యేకం

స్ఆర్ పార్టీని నెలకొల్పి ఎన్నికల బరిలో దిగారు. ఈ పరిణామాలతో బీజేపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 36.6 శాతం ఓట్లను రాబట్టి 112 నియోజకవర్గాల్లో గెలుపొందింది. బీజేపీ 19.9 శాతం ఓట్లతో 40 సీట్లు, జేడీఎస్ పార్టీ 20.2 శాతం ఓట్లతో 40 సీట్లు, యడియూరప్ప కేజేపీ పార్టీ 9.8 శాతం ఓట్లతో ఆరు నియోజకవర్గాలు గెలుచుకున్నాయి. ఈ దెబ్బతో బీజేపీ యడియూరప్పను బుజ్జగించి పార్టీలోకి తిరిగి చేర్చుకుంది.

ఎందుకీ పరిస్థితి..?

కర్ణాటక ఓటరు నాడి ఎవరికీ అందకుండా ఉంటుంది. పోలింగ్ బూత్‌కి వెళ్లేవరకు కూడా ఎవరికి ఓటు వెయ్యాలా అని నిర్ణయించుకోలేని ఓటర్లు 20% వరకు ఉంటారని అంచనాలున్నాయి. దీనివల్ల ఏ పార్టీకి లాభం చేకూరుతుందో చెప్పలేకపోతున్నారు. రాష్ట్రంలో సంక్లిష్టమైన కులాల చిక్కుముడులు, లింగాయత్‌లు, వొక్కలిగల జనాభా ఎంత ఉంటుందో స్పష్టమైన గణాంకాలు లేకపోవడం వంటివి కూడా ఏ పార్టీకి మెజార్టీ దక్కకపోవడానికి కారణాలన్న విశ్లేషణలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా మూడు పార్టీలు ఉన్నప్పటికీ జేడీ(ఎస్) పాత మైసూరుకే పరిమితమైంది. ఆ ప్రాంతంలో బీజేపీకి అంతగా పట్టు లేదు. దీంతో ఎక్కడైనా రెండు పార్టీల మధ్యే ముఖాముఖి పోరు నెలకొంటోంది. పాత మైసూరులో కాంగ్రెస్, జేడీ(ఎస్)ల మధ్య హోరాహోరీ పోరు ఉంటే, మిగిలిన ప్రాంతాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే గట్టి పోటీ ఉంటుంది. దీంతో అయితే భారీ మెజార్టీ, లేదంటే అతి స్వల్ప మెజార్టీతో పార్టీలు విజయం సాధిస్తున్నాయి. మొత్తమ్మీద రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉండడం వల్ల ఆ పార్టీ ఓట్ల శాతంలో అగ్రభాగంలో నిలుస్తున్నా అధికారానికి అవసరమైన సీట్లను రాబట్టుకోవడంలో విఫలమవుతోంది.



నేడే చార్లెస్-3 పట్టాభిషేకం

అట్టహాసంగా ఏర్పాట్లు • రాజు, రాణికి కిరీటధారణ చేయనున్న మత పెద్దలు



లండన్: చరిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. బ్రిటన్ రాజుగా చార్లెస్-3 పట్టాభిషేక సంబరానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబేలో శనివారం ఆయనకు సంప్రదాయబద్ధంగా కిరీటధారణ చేయనున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది. బీబీసీలో ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. ఎలిజబెత్-2 మృతితో ఆయన తనయుడు చార్లెస్-3 బ్రిటన్ రాజుగా ఇప్పటికే బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు లాంఛనంగా పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు. 74 ఏళ్ల చార్లెస్-3, 75 ఏళ్ల ఆయన భార్య కెమిల్లా శనివారం ఉదయమే గుర్రాలు పూన్చిన ప్రత్యేక బంగారు రథంలో బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి వెస్ట్‌మినిస్టర్ అబేకు చేరుకుంటారు. అక్కడ లాంఛనప్రాయంగా జరిగే కార్యక్రమాలు ముగిసిన అనంతరం రాజుకు, రాణికి కిరీటధారణ చేస్తారు. సెయింట్ ఎడ్వర్డ్ కిరీటాన్ని చార్లెస్-3, సెయింట్ మేరీస్ కిరీటాన్ని కెమిల్లా ధరిస్తారు. ఈసారి కోహినూర్ వజ్రాన్ని ఈ కిరీటంలో చేర్చడం లేదు. కిరీటధారణ తర్వాత చరిత్రాత్మక కుర్చీలో రాజు, రాణి ఆసీనులవుతారు. 1953లో జరిగిన క్వీన్ ఎలిజబెత్-2 పట్టాభిషేక మహోత్సవానికి 8,000 మందిని ఆహ్వానించారు. చార్లెస్-3 పట్టాభిషేకానికి కేవలం 2,200 మందికి ఆహ్వానం పంపించారు. దేశంలో ఆర్థిక పరిస్థితి దిగజారడం, జీవన వ్యయం పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. క్రైస్తవ పద్ధతిలో రాజు పట్టాభిషేకం జరగడం సంప్రదాయంగా వస్తోంది. ఈసారి కొంత ఆధునికతను జోడించారు. ఇతర మతాలకు సైతం చోటు కల్పించారు. వివిధ మతాల గురువులు, పెద్దలు రాజును ఆశీర్వదించనున్నారు. హిందూమతం తరఫున నరేంద్ర బాబూభాయి పటేల్ రాజుకు ఉంగరం అందజేస్తారు. బ్రిటన్ తొలి హిందూ ప్రధానమంత్రి రిషి సునాక్ బైబిల్ సూక్తులు చదివి వినిపిస్తారు. చార్లెస్-3 పట్టాభిషేక వేడుకలో పాల్గొనేందుకు వివిధ దేశాల అధినేతలు, దేశ విదేశీ అతిథులు లండన్‌కు చేరుకుంటున్నారు. భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు శుక్రవారం లండన్‌కు చేరుకున్నారు. బ్రిటిష్ ఎంపైర్ మెడల్(బీఈఎం) స్వీకరించినవారిని ఈ పట్టాభిషేకానికి ఆహ్వానించారు. ఇలా ఆహ్వానం అందుకున్న వారిలో భారత సంతతికి చెందిన పాకశాస్త్ర ప్రవీణురాలు మంజు మాల్హీ కూడా ఉన్నారు. పట్టాభిషేకం సందర్భంగా జరిగే సైనిక పరేడ్‌లో బ్రిటిష్ సైనికులతోపాటు కామన్వెల్త్ దేశాల జవాన్లు కూడా పాల్గొంటారు. 7,000 మంది జవాన్లతో జరిగే కవాతు కనువిందు చేయనుంది.

కశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు జవాన్లు వీరమరణం

రాజౌరీ: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు మృతిచెందారు. ఉన్నతాధికారుల సమాచారం మేరకు.. రాజౌరీ సెక్టార్‌లోని కాంది అడవిలో ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది ఈ నెల 3న గాలింపు చర్యలు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు ముష్కరులు ఓ గుహలో తలదాచుకున్నట్లు గుర్తించారు. సీఆర్‌పీఎఫ్‌తోపాటు ప్రత్యేక దళం జవాన్లు ఆ గుహను చుట్టుముట్టారు. లొంగిపోవాలని ఉగ్రవాదులను హెచ్చరించారు. వారు స్పందించకపోవడంతో మోర్టార్లు, గ్రనేడ్లతో గుహపై దాడి చేశారు. దాంతో ఉగ్రవాదులు పేలుడు పరికరాలు ప్రయోగించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు ఘటనా స్థలంలో, మరో ముగ్గురు జవాన్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మేజర్ సహా మొత్తం నలుగురు గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి తప్పించుకున్న ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోందని సైనికాధికారులు వెల్లడించారు. రాజౌరీ సమీపంలోని పూంచ్ జిల్లాలో గత నెలలో ఉగ్రవాద దాడిలో ఐదుగురు సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. పూంచ్, రాజౌరీ జిల్లాల్లో 2021 అక్టోబర్ నుంచి ఇప్పటిదాకా 7 ఉగ్రవాద దాడి సంఘటనలు జరిగాయి. 22 మంది సైనికులు సహా మొత్తం 29 మంది బలయ్యారు.

విదేశీ మారక నిల్వల కంటే వేగంగా...

పాక్ విశ్వసనీయత పతనం

నేటికీ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతోంది • పీఓకేను ఎప్పుడు ఖాళీ చేస్తారో చెప్పండి


సదస్సులో పాల్గొన్న ఎస్. జై శంకర్, బిలావల్ భుట్టో

- విదేశాంగ మంత్రి జై శంకర్ మండిపాటు
- ఎస్సీవో భేటీలో బిలావల్ వ్యాఖ్యలపై ధ్వజం
- ఆయన ఉగ్రవాద సమర్థకుడంటూ నిప్పులు

బెనౌలిమ్ (గోవా): అంతర్జాతీయ వేదికలపై వక్రబుద్ధి ప్రదర్శించే పాకిస్తాన్ తీరుపై విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ నిప్పులు చెరిగారు. పాకిస్తాన్ విశ్వసనీయత దాని విదేశీ మారక ద్రవ్య నిల్వల కంటే కూడా శరవేగంగా క్షీణిస్తోందంటూ దుయ్యబట్టారు. శుక్రవారం గోవాలో ముగిసిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) విదేశాంగ మంత్రుల భేటీ ఇందుకు వేదికగా మారింది. కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దు అంశాన్ని పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో భేటీలో లేవనెత్తారు. దానిపై పునరాలోచన చేసేదాకా భారత్‌తో ద్వైపాక్షిక చర్చలకు పాక్ సిద్ధంగా లేదన్నారు. దాంతో భేటీ అనంతరం జై శంకర్ మీడియాతో మాట్లాడుతూ బిలావల్ వ్యాఖ్యలను తూర్పారబట్టారు. ‘‘ఆర్టికల్ 370 ముగిసిన చరిత్ర. ఇప్పటికైనా నిద్ర నుంచి మేల్కొని వాస్తవాలు గమనించండి’’ అంటూ చురకలు వేశారు. బిలావల్ ‘ఉగ్రవాదానికి ప్రోత్సాహకుడు, సమర్థకుడు, అధికార ప్రతినిధి’గా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు! తామూ ఉగ్రవాద బాధితులమేనన్న బిలావల్ వ్యాఖ్యలపైనా జై శంకర్ తీవ్రంగా స్పందించారు. పాకిస్తాన్ ఇప్పటికీ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతోందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, పాక్ చేతులు కలుపుతాయా అని ప్రశ్నించగా, ఉగ్రవాద బాధితులు ఎప్పుడూ ఉగ్రవాదానికి పాల్పడిన వారితో కలిసి ఉగ్రవాదంపై చర్చించడానికి కూర్చోరని బదులిచ్చారు. చేశారు. జీ 20 సన్నాహక సమావేశాలను జమ్మూ కశ్మీర్‌లో జరపడంపై బిలావల్ లేవనెత్తిన అభ్యంతరాలనూ కొట్టిపారేశారు. ‘‘అసలు జీ 20 భేటీలతో మీకేం సంబంధం? దానికంటే, జమ్మూ కశ్మీర్లో మీరు ఆక్రమించుకున్న భూభాగాలను ఎప్పుడు ఖాళీ చేస్తారన్న దానిపై మాట్లాడితే బాగుంటుంది’’ అంటూ వాతలు పెట్టారు. జమ్మూ కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేశారు. ‘‘మేమేదో పాక్‌పై దౌత్యపరంగా పై చేయి సాధించేందుకు ప్రయత్నించడం లేదు. ఆ దేశం అసలు రంగును రాజకీయంగా, దౌత్యపరంగా ఎప్పటికప్పుడు ప్రపంచం ముందుంచుతున్నాం’’ అని వివరించారు.

ఉగ్రమూలాల్ని పెకిలించాలి

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సమూలంగా నాశనం చేయాలని ఎస్సీఓ భేటీలో జై శంకర్ పిలుపునిచ్చారు. ‘‘ఉగ్రవాదం ఇప్పటికీ కొనసాగుతోంది. దానినెవరూ సమర్థించరాదు. ప్రభుత్వాల సాయంతో తెరవెనుక సాగే సీమాంతర ఉగ్రవాదం సహా ఏరూపంలో ఉన్నా అరికట్టాలి’’ అని పాక్‌నుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉగ్రమూకల ఆర్థిక మూలాలను సమూలంగా నాశనం చేయాలన్నారు. ఇది ఎస్సీవో లక్ష్యాల్లో ఒకటని గుర్తు చేశారు. సభ్య దేశాల శాంతి, సుస్థిరతలకు భారత్ అత్యంత ప్రాముఖ్యతనిస్తుందన్నారు. ద్వైపాక్షిక అంశాలను ప్రస్తావించరాదనే ఎస్సీవో నిబంధనలను ఉల్లంఘించకుండానే పాక్‌కు మంత్రి తలంటారు. బిలావల్ మాట్లాడుతూ దౌత్యపరమైన అంశాల్లో ఉగ్రవాదాన్ని అస్త్రంగా వాడుకోరాదన్నారు. ‘‘ఈ సమస్యను రాజకీయాల నుంచి వేరు చేసి అందరూ కలిసికట్టుగా పోరాడాలి. నేనూ ఉగ్రవాద బాధితుడినే. నా తల్లి బేనజీర్ భుట్టో ఉగ్రవాదానికి బలయ్యారు’’ అన్నారు.

నమస్కారంతోనే భుట్టోకు పలకరింపు

భారత్ సారథ్యంలో ఎస్సీవో సదస్సుకు హాజరైన పాక్ మంత్రి భుట్టో తదితర సభ్య దేశాల విదేశాంగ మంత్రులకు ఎస్.జై శంకర్ తాజ్ ఎగ్జోటికా రిసార్టులో ఏర్పాటు చేసిన వేదిక వద్ద నమస్తేతో స్వాగతం పలికారు. గురువారం సాయంత్రం హోటల్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో మాత్రం భుట్టో సహా అతిథులందరితోనూ మంత్రి జై శంకర్ కరచాలనం చేశారు. కార్యక్రమంలో రష్యా, చైనా విదేశాంగ మంత్రులు వరుసగా బిలావల్ భుట్టో, సెర్గీ లావ్‌రోవ్, క్విన్ గాంగ్ తోపాటు ఖజకిస్తాన్, కిర్గిజ్‌స్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ మంత్రులు పాల్గొన్నారు.

గర్భస్థ శిశువు మెదడుకు శస్త్రచికిత్స

ప్రపంచంలో మొట్టమొదటి సర్జరీ

బోస్టన్: అమెరికాలోని బోస్టన్ నగరంలో వైద్యులు అరుదైన ఘనత సాధించారు. వైద్య రంగంలోనే అద్భుతాన్ని సృష్టించారు. తల్లిగర్భంలో ఉన్న 34 వారాల శిశువు(పిండం)కు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. శిశువు మెదడులో అపసవ్యంగా ఉన్న రక్తనాళాన్ని సర్జరీతో సరిచేశారు. ప్రపంచంలో ఈ తరహా సర్జరీ చేయడం ఇదే ప్రథమం. బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్, బ్రిఘామ్, ఉమెన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ సర్జరీ జరిగింది. గర్భస్థ శిశువుల్లో అరుదుగా తలెత్తే ఈ వైకల్యాన్ని ‘వీనస్ ఆఫ్ గాలెన్ మాల్ ఫార్మేషన్’ అంటారు. ఇలాంటి వైకల్యంతో జన్మించే శిశువులు మెదడులో గాయాలు, గుండె వైఫల్యం వంటి కారణాలతో మరణించే అవకాశం ఉంటుందని బోస్టన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ రేడియాలజిస్ట్ డాక్టర్ డారెన్ ఒర్బాచ్ చెప్పారు. మెదడు నుంచి గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే రక్తనాళం అపసవ్యంగా ఏర్పడడమే గాలెన్ మాల్‌ఫార్మేషన్. దీనివల్ల రక్త ప్రవాహం నెమ్మదిస్తుంది. ఫలితంగా రక్త పీడనం ఎక్కువై సిరలపై తీవ్ర ప్రభావం పడుతుంది. సిరలలో ఒత్తిడి కారణంగా మెదడు పెరుగుదల మందగిస్తుంది. కణజాలాలు దెబ్బతింటాయి. అంతేకాకుండా గుండె పనితీరు కూడా దెబ్బతినవచ్చు. గాలెన్ మాల్‌ఫార్మేషన్‌తో బాధపడుతున్న గర్భస్థ శిశువుల్లో 50 నుంచి 60 శాతం మంది పుట్టిన వెంటనే ఆరోగ్యం విషమిస్తుందని, వారు బతికే అవకాశాలు కేవలం 40 శాతం ఉంటాయని డారెన్ ఒర్బాచ్ వెల్లడించారు.

సెర్బియాలో కాల్పులు.. 8 మంది మృతి

బెల్‌గ్రేడ్: సెర్బియాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. తుపాకీ పట్టుకున్న ఒక దుండగుడు కదులుతున్న కారులోంచి విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. రాజధాని బెల్‌గ్రేడ్‌కు దక్షిణంగా కారులో ప్రయాణిస్తూ మూడు గ్రామాల పరిధిలో ఆటోమేటిడ్ గన్‌తో అతను ఇష్టారాజ్యంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించగా, మరో 14 మంది తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం నిందితుడ్ని అదుపులోనికి తీసుకుంది. ఆ వ్యక్తి ధరించిన నీలం రంగు టీ షర్ట్‌పై నాజీల అనుకూల నినాదాలు ఉన్నాయి. అయితే అతను ఎందుకు ఈ కాల్పులు జరిపాడో ఇంకా తెలియాల్సి ఉంది. స్కూలు విద్యార్థి జరిపిన కాల్పుల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిన రెండు రోజులకే మరొకటి జరగడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు.

మణిపూర్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

ఇంఫాల్: మణిపూర్‌లో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. గత రెండు రోజులుగా మైతీలు, గిరిజనులకు మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడికిపోయిన ఇంఫాల్‌లో ఇంకా సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. దీంతో ప్రభుత్వం ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి అదనపు బలగాలను రంగంలోకి దింపింది. కొన్ని జిల్లాల్లో నిరసనకారులకి, భద్రతా దళాలకు మధ్య కాల్పులు ఘటనలు చోటు చేసుకున్నాయి. పలు జిల్లాల్లో నిరసనకారుల్ని అదుపు చేయడానికి కాల్పులు జరపాల్సిన పరిస్థితి వచ్చిందని పోలీసులు తెలిపారు. శుక్రవారం కేంద్రం మరో 20 కంపెనీల సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్ దళాల్ని పంపింది. మరోవైపు రైల్వే శాఖ ముందు జాగ్రత్త చర్యగా ఈశాన్య రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లను రద్దు చేసింది.

రష్యా ప్రతినిధిపై ఉక్రెయిన్ ఎంపీ దాడి

అంకారా: రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం నడుస్తూ ఉంటే అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాల ప్రతినిధులు బాహాబాహీకి దిగుతున్నారు. తుర్కియేలోని అంకారాలో జరిగిన సదస్సులో ఉక్రెయిన్ జెండాపై మొదలైన గొడవ చివరికి రష్యా ప్రతినిధిపై దాడి చేసేవరకు వెళ్లింది. అంకారాలో జరిగిన బ్లాక్ సీ ఎకనామిక్ కోపరేషన్ (బీఎస్ఈసీ) 61వ సదస్సులో ఉక్రెయిన్ ఎంపీ ఒలెస్కాండర్ మారికోవస్కీ తమ జాతీయ జెండాను ప్రదర్శించారు. రష్యా ప్రతినిధి ఆ ఒలెస్కాండర్ చేతిలో జెండాను బలవంతంగా లాక్కొని దూరంగా లాక్కొని వెళుతూ కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో ఆగ్రహానికి గురైన ఎంపీ ఆ రష్యా ప్రతినిధిపై దూసుకెళ్లి భౌతిక దాడికి పాల్పడ్డారు. ఆయన ముఖంపై పిడిగుద్దులు కురిపించి జెండాను తిరిగి లాక్కున్నారు.

ఉగ్రవాదానికి కాంగ్రెస్ వెన్నుదన్ను

ఉగ్రవాదుల ముందు ఆ పార్టీ సాగిలపడుతోంది | ‘ద కేరళ స్టోరీ’ని నిషేధించేందుకు ప్రయత్నిస్తోంది | ముష్కరులతో తెరవెనుక బేరసారాలు సాగిస్తోంది | కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

సాక్షి, బళ్లారి/తుమకూరు: ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆ పార్టీ ఉగ్రవాదానికి అండగా నిలుస్తోందని మండిపడ్డారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాదు, వారి ముందు సాగిలపడుతోందని ఆరోపించారు. కర్ణాటకలోని బళ్లారిలో శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ‘ద కేరళ స్టోరీ’ చిత్రం గురించి ప్రస్తావించారు. సుందరమైన రాష్ట్రంలో జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు దర్శక నిర్మాతలు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మాత్రం ఈ చిత్రాన్ని నిషేధించేందుకు ప్రయత్నిస్తోందని ఆక్షేపించారు. కేరళలో చోటుచేసుకున్న ఉగ్ర కుట్రలను ‘ద కేరళ స్టోరీ’ చిత్రం బట్టబయలు చేస్తోందని ప్రశంసించారు. కేవలం ఒక రాష్ట్రంలో ముష్కర మూకల ఆగడాలు, మోసపూరిత విధానాలపై ఈ చిత్రం నిర్మించారని



పేర్కొన్నారు. దేశాన్ని నాశనం చేసే ఉగ్రవాదానికి కాంగ్రెస్ అండగా నిలుస్తుండడం నిజంగా దురదృష్టకరమని చెప్పారు. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నవారికి ఆ పార్టీ వత్తాసు పలుకుతోందని, వారితో తెరవెనుక రాజకీయ బేరసారాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అసలు నైజం ఏమిటో కర్ణాటక ప్రజలు తెలుసుకోవాలని కోరారు. కర్ణాటకను దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చాలంటే ఇక్కడ శాంతి భద్రతలు చాలా ముఖ్యమని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాద రహిత రాష్ట్రంగా ఉండడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకున్నప్పుడల్లా కాంగ్రెస్ పార్టీకి కడుపు నొప్పి వస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఘన విజయం సాధించబోతున్నామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం తుమకూరులో భారీ రోడ్డు షోలో పాల్గొన్నారు.

ఆ కుట్ర శబ్దాలు వినిపించవు

మారుతున్న కాలానికి తగ్గట్టుగా ఉగ్రవాదం కూడా స్వభావం మార్చుకుంటోందని, స్మగ్లింగ్, డ్రగ్స్ వ్యాపారం, మత ఘర్షణలకు ఉగ్రవాదంతో సంబంధం ఉంటోందని మోదీ గుర్తుచేశారు. గత కొన్నేళ్లలో కొత్తరకం ఉగ్రవాదం పుట్టుకొచ్చిందన్నారు. ఈ ఉగ్రవాదంలో సమాజాన్ని గుల్లబార్చే కుట్రల శబ్దాలు వినిపించవని చెప్పారు. నిశ్శబ్దంగానే కార్యకలాపాలు సాగిపోతుంటాయని, దీనిపై కోర్టులు కూడా ఆందోళన చెందుతున్నాయని పేర్కొన్నారు.

కాక రేపుతున్న ‘ది కేరళ స్టోరీ’



కొచ్చిన్/బళ్లారి/న్యూఢిల్లీ: బహుభాషా చిత్రం ‘ది కేరళ స్టోరీ’ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బలవంత మతమార్పిడికి గురై, ఐసిస్‌లో చేరిన కొందరు మహిళలే ఈ సినిమా ఇతివృత్తం. వారం క్రితం సినిమా ట్రయిలర్ రిలీజ్ నాటి నుంచే వివాదం రేగుతోంది. సుదీప్తో సేన్ దర్శకత్వం, విపుల్ షా నిర్మాతగా ఆదా శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ శుక్రవారం రిలీజైంది. ఈ సినిమాపై ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమైంది. ఒక వర్గాన్ని కించపరిచేలా ఉన్న ఈ సినిమాపై నిషేధం విధించాలంటూ కేరళ, తమిళనాడుల్లోని కొన్ని ప్రాంతాల్లో ఆందోళనలు కూడా జరిగాయి. కర్ణాటకలోని బళ్లారి ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ సైతం ఈ సినిమా గురించి ప్రస్తావించడం విశేషం.

స్టేకు కేరళ హైకోర్టు నో

‘ది కేరళ స్టోరీ’ విడుదలపై స్టే విధించేందుకు కేరళ హైకోర్టు నిరాకరించింది. సినిమా ట్రయిలర్ ఒక వర్గానికి వ్యతిరేకంగా లేదని పేర్కొంది. ‘ది కేరళ స్టోరీ’లో కొన్ని అంశాలను చిత్రంలో తప్పుగా చిత్రీకరించారని, కేరళ ప్రతిష్టకు దెబ్బతీసేలా ఉన్నందున విడుదలను అడ్డుకోవాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ‘సన్యాసులు, క్రిస్టియన్ పూజారులు, ఇతరులను కూడా చెడ్డవారిగా చూపించిన ఘటనలు సినిమాల్లో అనేకం ఉన్నాయి. కొందరు మతబోధకులను చెడుగా చూపారనే కారణంతో సినిమాను నిషేధించలేం’అని పేర్కొంది.

ముందుచూపే మందు

మండు వేసవిలో 'మందులకు' ముప్పు

విజయవాడకు చెందిన 45 ఏళ్ల రాధిక గత ఏడాది వేసవిలో వారం రోజులు కుటుంబంతో కలిసి విహార యాత్రలకు వెళ్లి వచ్చారు. ఆమెకు మధుమేహం ఉంది. యాత్ర సమయంలో మందులు వాడినా, మధుమేహం అదుపులోకి రాలేదు. ఇంటికి వచ్చిన రెండు రోజులకు షుగర్ లెవల్స్ పెరిగి కోమాలోకి వెళ్లినంత పనైంది. ఆస్పత్రిలో చేరితే ఇన్సులిన్ థెరపీ చేయాల్సి వచ్చింది.

- ఇలా ఎందుకు జరిగింది అంటే..

అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆమె వాడిన మందులు పనిచేయలేదు.



- అధిక ఉష్ణోగ్రతలో ఉంచితే పనిచేయవంటున్న వైద్యులు
- వేసవి ప్రయాణాల్లో మందుల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి
- దీర్ఘకాలిక వ్యాధుల వారికి మరింత అప్రమత్తత అవసరం

లబ్బీపేట (విజయవాడ తూర్పు): విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వడంతో కొందరు సొంత ఊర్లకు, మరి కొందరు విహార యాత్రలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇలా వెళ్లే సమయంలో మందులు కూడా వారి వెంట తీసుకెళతారు. అయితే వేసవిలో మందులను తీసుకువెళ్లే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వేడిమి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉంచితే మందులు పని చేయవని, దానివల్ల దుష్ఫలితాలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మందులను సక్రమంగా ప్యాక్ చేసి తీసుకెళ్లడంతో పాటు, ఏ ప్రాంతంలో ఉన్నా సమయానికి మందులు వేసుకోవడం ద్వారా వ్యాధుల వల్ల కలిగే దుష్ఫలితాల నుంచి బయటపడవచ్చని చెబుతున్నారు. ఏటా వేసవిలోనే ఎక్కువ మందికి వ్యాధులు నియంత్రణలో ఉండవని వైద్యులు అంటున్నారు.



ఇన్సులిన్ పెన్స్ భద్రపరుచుకునే కూలింగ్ కేస్

వేసవిలో మందులపై ప్రభావం

వేసవిలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదు అవుతుంటాయి. ఆ ప్రభావం గది లోపల కూడా కనిపిస్తుంది. సాధారణంగా బయట 27 డిగ్రీల టెంపరేచర్ ఉంటే నివాస గృహాల్లో వేసవి ఎండ కారణంగా ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్ దాటిపోతుంది. బయట 42 డిగ్రీల సెల్సియస్ ఉంటే మూసి ఉన్న డాబా గదుల్లో 45 డిగ్రీల సెల్సియస్ వరకు, అద్దాలు మూసి నిలిపి ఉంచిన కార్లు, వ్యాన్లలో 140 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక వ్యాధుల మందుల పనితీరుపై చూపిస్తాయి. వాటి ప్రభావం సుగర్, బీపీ, కొలెస్ట్రాల్ స్థాయిలపై ప్రస్ఫుటంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఇలా రిఫ్రిజరేటర్‌లో మందులు ఉంచాలి

ఇలా భద్రపర్చాలి..

మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు వాడే మందులు సాధారణంగా 25 నుంచి 30 డిగ్రీల ఉష్ణోగ్రతలో భద్రపర్చాలి. ఇన్సులిన్ గుడ్డులో ఉండే ప్రొటీన్ వంటిదే. కొద్దిసేపు అధిక వేడిమికి గురైతే గుడ్డులోని ప్రొటీన్ ఉడికిపోతుంది. ఇన్సులిన్ కూడా ఎక్కువ వేడికి అదే విధంగా మారుతుంది. ఆ తర్వాత ఫ్రిజ్ వంటి వాటిలో ఉంచి వాడినా ప్రయోజనం ఉండదు. మందులు నిర్దిష్ట ఉష్ణోగ్రతలు ఉన్న మందుల షాపుల్లోనే కొనాలని నిపుణులు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలో ఉంచిన మందులు వాడటం వలన వ్యాధులు అదుపులో ఉండవని చెబుతున్నారు. రిఫ్రిజిరేటర్లు లేని వారు మట్టి కుండలో నీళ్లు పోసి, దానిలో ఇన్సులిన్‌ను భద్రపరుచుకోవచ్చు. ప్రయాణాల్లో మందులు, ఇన్సులిన్‌ను కూలెంట్ పౌచ్‌లలోనే తీసుకెళ్లడం మంచిది. అయితే, మరీ తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచినా కొన్ని మందులు పనిచేయవని నిపుణులు సూచిస్తున్నారు.



ఇలా కారులో ఉంచకూడదు

కూలింగ్ కేస్‌లో మందులు ఉండాలి



వేసవిలో ప్రయాణాలు చేసే వారు మందులను కూలింగ్ కేస్‌లో తీసుకెళ్లాలి. యాత్ర సమయంలో కూడా సక్రమంగా మందులు వేసుకోవాలి. ద్రావకాలు ఎక్కువగా తీసుకోవాలి. లేదంటే డీ హైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. తరచూ సుగర్, బీపీ లెవల్స్‌ను చెక్ చేసుకోవాలి. ఎండలో, కార్లో వదిలేసిన గ్లూకోస్ట్రిప్స్, గ్లూకో మీటర్లు కూడా సరిగా పనిచేయవు. సరైన ఉష్ణోగ్రతలో వాటిని ఉంచాలి. ఇన్సులిన్‌ను అధిక ఉష్ణోగ్రతలో ఉంచితే పనిచేయదు. ఇలా కొన్ని ముందు జాగ్రత్త చర్యలతో ఆరోగ్యంగా, సంతోషంగా విహార యాత్రలు చేయొచ్చు.

– డాక్టర్ ఎం. శ్రీకాంత్, మధుమేహ నిపుణుడు, విజయవాడ

నీట్‌కు సర్వం సిద్ధం

- రేపు వైద్య విద్య కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 14,843 మంది విద్యార్థులు



నీట్ పరీక్షకు హాజరైన ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో తనిఖీ చేస్తున్న సిబ్బంది (ఫైల్)

వన్‌టౌన్ (విజయవాడపశ్చిమ) / మొగల్రాజపురం (విజయవాడతూర్పు): వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి జాతీయ స్థాయి అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) ఈ నెల ఏడో తేదీన జరగనుంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. రెండు జిల్లాల్లో 27 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో 14,843 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు రాత పరీక్ష జరుగుతుంది. విజయవాడ నగరంతో పాటు ఇబ్రహీంపట్నం, పటమట, పాతబస్తీ, నున్న వంటి వివిధ రెండు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఈ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అనుసరించాల్సిన నిబంధనలపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటన విడుదల చేసింది.

ఉదయం 11 గంటల నుంచి అనుమతి

ఆదివారం మధ్యాహ్న రెండు నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష జరుగుతుందని నీట్ – 2023 పరీక్ష విజయవాడ నగర కోఆర్డినేటర్, వీరమాచినేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోని అనుమతిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, ఓటరు ఐడీ, పాన్‌కార్డు వీటిలో ఏదైనా ఒకటి) అభ్యర్థులు తీసుకురావాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఏవిధమైన వస్తువులనూ అనుమతించబోమని, మాస్కు, పెన్నులను పరీక్ష కేంద్రంలోనే ఇస్తామని వివరించారు.

నేడు జర్నలిస్టులకు అవగాహన తరగతులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): 'జర్నలిస్టులు – సామాజిక బాధ్యత' అంశంపై శనివారం ఉదయం తొమ్మిది నుంచి పది గంటల వరకు ఆన్‌లైన్‌లో అవగాహన తరగతులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కవి, సాహితీవేత్త, ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ కొలకలూరి ఇనాక్ ఈ అంశంపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు ఈ జూమ్‌లో మీటింగ్ ఐడీ–815 9892 6979, పాస్‌వర్డ్–12345 ద్వారా ఈ తరగతుల్లో పాల్గొనవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్, కేడీసీసీబీ చైర్మన్ నాగేశ్వరరావు

పామర్రు(తోట్లవల్లూరు): అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన అన్నదాతలకు పూర్తి స్థాయిలో అండగా ఉంటామని పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని భద్రిరాజుపాలెంలోని రైతు భరోసా కేంద్రం వద్ద అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట నష్ట పోయిన ఏ ఒక్క రైతూ పరిహారం అందలేదన్న మాటే రాకూడదని, పంటలు కొనుగోలు చేయడం లేదన్న మాటే ఉండకూడదని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా అకాల వర్షాలకు పాడైపోయిన తడిసిన మొలకలు వచ్చిన జొన్న పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని అండగా ప్రభుత్వం ఉన్నదని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతును సకాలంలో ఆదుకునే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

స్టాండింగ్ క్రాప్ ఎన్యూమరేషన్ త్వరగా చేయాలి

మండలంలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న స్టాండింగ్ క్రాప్(పంట కొయ్యని)కు ఎన్యూమరేషన్ కూడా త్వరితగతిన చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. మండల పరిధిలో మొక్క జొన్న, జొన్న, వరి, అరటి, పసుపు తదితర పంటలు అకాల వర్షాలకు పంట కోయకుండా పొలాల మీద ఉన్న పంటలను ఎన్యూమరేషన్ చేయాలని అన్నారు. మండలంలో ఐదురోజులపాటు పర్యటిస్తూ దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చి తగు విధమైన న్యాయం పొందొచ్చనని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఏవో నాగేశ్వరరావు, ఏఈవో లక్ష్మణరావు, వీఆర్వోలు, వీఏఏలు పాల్గొన్నారు.

ఇంద్రగిరికి భక్తిహారం



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు, అర్చకులు

- నయనానందకరంగా గిరి ప్రదక్షిణ
- పల్లకీపై ఊరేగిన ఆది దంపతులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులతో నిర్వహించిన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ శుక్రవారం దేవస్థాన ఘాట్ రోడ్డు నుంచి ప్రారంభమైంది. ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ మూర్తులకు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చరణలతో ఆది దంపతులు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై కొలువుదీరారు. జై భవానీ.. జైజై భవానీ నామస్మరణ మధ్య ఊరేగింపు ముందుకు సాగింది. గిరి ప్రదక్షిణ కుమ్మరి పాలెం, నాలుగు స్తంభాలు, విద్యాధరపురం, సితార జంక్షన్, కబేళా, పాలప్రాజెక్టు, కలరా హాస్పిటల్, చిట్టినగర్, కేటీ రోడ్డు, బ్రాహ్మణ వీధి మీదుగా గిరి ప్రదక్షిణ కొనసాగింది. గిరి ప్రదక్షిణలో తమ ఇంటి ముంగిటకు విచ్చేసిన ఆది దంపతులకు భక్తులు హారతులివ్వగా, కలరా హాస్పిటల్ సమీపంలోకి విచ్చేసిన ప్రచార రథానికి స్థానికులు పూలతో స్వాగతం పలికారు.

గిరి ప్రదక్షిణతో సుఖసంతోషాలు..

పౌర్ణమి నాడు నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా భక్తుల కోర్కెలు తీరడంతో పాటు వారి ఇంట సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని చైర్మన్ కర్నాటి రాంబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు ఆలయ సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

క్లుప్తంగా...

99 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ



గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రఫీకి పింఛన్ ఇస్తున్న వలంటీరు ముంతాజ్

సాక్షి, అమరావతి: ఈ నెల పింఛన్ల పంపిణీ శుక్రవారం సాయంత్రానికే 99 శాతానికిపైగా పూర్తయింది. రాష్ట్ర వ్యాప్తంగా 63,33,377 మంది లబ్ధిదారులకు మే ఒకటవ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ చేసేందుకు గానూప్రభుత్వం రూ.1,749.04 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా జోరున వర్షాలు కురుస్తున్నా .. వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఒకటవ తేదీనే 84 శాతం మందికి పింఛన్ డబ్బులను అందజేయగా, శుక్రవారానికి మొత్తం 62,71,676 మందికి రూ.1,731.87 కోట్లను పంపిణీ చేశారు.

సీఫేజ్ విన్యాసాలకు ఏర్పాట్లు పూర్తి



యుద్ధ నౌకల క్రూతో మాట్లాడుతున్న భారత నౌకాదళాధిపతి

సాక్షి, విశాఖపట్నం: ఈ నెల 8 వరకు సింగపూర్‌లో జరగనున్న ఏషియన్ ఇండియన్ మారిటైమ్ ఎక్సర్‌సైజ్ (ఏఐఎంఈ–2023)లో భాగంగా సీఫేజ్ విన్యాసాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం నుంచి భారత నౌకాదళం తరఫున విన్యాసాల్లో ప్రాతినిధ్యం వహించేందుకు ఐఎన్‌ఎస్ ఢిల్లీ, ఐఎన్‌ఎస్ సాత్పురా యుద్ధ నౌకలు సింగపూర్ తీరానికి చేరుకున్నాయి. భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్. హరికుమార్ సింగపూర్‌కు శుక్రవారం చేరుకున్నారు. ఆయనకు నౌకాదళాధిపతికి ఈస్టర్న్ ఫ్లీట్ కమాండింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్ స్వాగతం పలికారు. ఐఎన్‌ఎస్ ఢిల్లీ, ఐఎన్‌ఎస్ సాత్పురా యుద్ధనౌకల అధికారులు, సిబ్బందితో హరికుమార్ సమావేశమయ్యారు. ఈ విన్యాసాల ద్వారా సింగపూర్, భారత్ మధ్య బంధం మరింత బలపడనుందని ఆకాంక్షించారు.

కర్ణాటక సరిహద్దుల్లో సెబ్ తనిఖీలు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో..

సాక్షి, అమరావతి: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంతో సరిహద్దు కలిగిన జిల్లాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తనిఖీలు ముమ్మరం చేసింది. అక్రమ మద్యం, నాటుసారా రవాణాను అడ్డుకునేందుకు అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లా సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది. గత నెల 29 నుంచి శుక్రవారం వరకు మొత్తం 1,042 లీటర్ల నాటుసారా, 4,475 లీటర్ల అక్రమ మద్యం, 4,935 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. గత ఎన్నికల్లో అల్లర్లతో సంబంధం ఉన్న 1,840మందిపై బైండోవర్లు, 11 మందిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసింది. లైసెన్స్ కలిగిన 824 ఆయుధాలను డిపాజిట్ చేయించారు.

స్వర్ణరథంపై దివ్యమంగళ స్వరూపిణి



కోలాహలంగా సాగుతున్న స్వర్ణరథోత్సవం

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరులో కొలువైన శ్రీవారి దేవేరి శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం స్వర్ణరథంపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్యదర్శనం ప్రసాదించారు. వసంతోత్సవాల్లో భాగంగా రెండోరోజు అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేల్కొల్పి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని సన్నిధి నుంచి వేంచేపుగా స్వర్ణరథం మండపానికి తీసుకొచ్చి స్వర్ణరథంపై కొలువుదీర్చారు. ఉదయం భక్తుల కోలాటాల నడుమ దివ్యమంగళ స్వరూపిణి శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆశీనులై భక్తులను అనుగ్రహించారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి సూపరింటెండెంట్ సస్పెన్షన్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ సూపరింటెండెంట్ వాసా నగేష్‌ను సస్పెండ్ చేస్తూ ఈవో భ్రమరాంబ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉండటంతో అతనిని అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు దుర్గగుడి అధికారులకు సమాచారం అందించారు. నగేష్‌పై చట్టపరమైన విచారణ పూర్తి అయ్యే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని ఈవో పేర్కొన్నారు.

50 నియోజకవర్గాల్లో.. హ్యాట్రిక్ పరాజయం

వరుసగా మూడుమార్లు బాబు పార్టీ ఓటమి.. 2014, 2019లో వైఎస్సార్‌సీపీ చేతిలో గట్టి దెబ్బ

- 2009లో వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ చేతిలో ఓటమి
- ఈ స్థానాల్లో పార్టీ తరఫున పోటీకి ఎవరొస్తారో కూడా తెలియని వైనం
- ఎనిమిది స్థానాల్లోనే టీడీపీ వరుస గెలుపు
- ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఉడకని బాబు పప్పులు

నాగా వెంకటరెడ్డి, సాక్షి ప్రత్యేక ప్రతినిధి



ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ రానున్న ఎన్నికలను సమర్థంగా ఎదుర్కోగలిగిన నాయకత్వమే కనిపించడంలేదు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లోకి దూసుకుపోతుండటంతో అన్ని నియోజకవర్గాల్లోనూ సైకిల్‌కి పంక్చర్లు పడ్డాయి. మీకు మంచి జరిగిందని భావించినట్లయితేనే మాకు ఓటేయండనే ఆత్మ విశ్వాసంతో గడప గడపకు వెళ్లిన వైఎస్సార్‌సీపీని ఏ రీతిన ఎదుర్కోవాలో తెలియక టీడీపీ తల్లడిల్లుతోంది. ఇదే సమయంలో 'వై నాట్ 175' అనే జగన్ నినాదం చంద్రబాబు బృందానికి గుండెల్లో గునపంలా గుచ్చుకుంటోంది. జనరంజక పాలన సాగిస్తున్న జగన్ ఈ పర్యాయం అన్ని నియోజకవర్గాల్లోనూ విజయకేతనం ఎగరేస్తామనే సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి గట్టి నాయకులే దొరకడంలేదు. ఓటమి భయంతో టీడీపీ తరఫున పోటీ చేయడానికి నాయకులు వెనుకాడుతున్నారు. మరీ ముఖ్యంగా రాష్ట్రంలోని యాభై నియోజకవర్గాల్లో 2009 నుంచి టీడీపీ వరుసగా పరాజయం పాలవుతోంది. గత 2019 ఎన్నికలతో పాటు విభజిత రాష్ట్రానికి 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో ఈ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ చేతిలో టీడీపీ ఓడిపోయింది. అంతకు ముందు 2009 ఎన్నికల్లోనూ ఇవే నియోజకవర్గాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ చేతిలో టీడీపీ ఓటమి పాలైంది. ఈ హ్యాట్రిక్ పరాజయాలతో ఆ స్థానాల్లో పోటీకి ఎవరు వస్తారో కూడా తెలియని స్థితిలో టీడీపీ ఉంది. ఇక్కడ ఎవరిని రంగంలోకి దించాలని కొట్టుమిట్టాడుతోంది. ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లోకి దిగినా ఇక్కడ చంద్రబాబు పప్పులు ఉడకలేదు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డిని ఢీకొనేందుకు వివిధ పార్టీలతో జట్టుకట్టినా ఉపయోగం లేకపోయింది. ఆ తరువాతి ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీని టీడీపీ ఎదుర్కోలేకపోయింది. ఎస్సీ, ఎస్టీ, జనరల్ స్థానాల్లో సైకిల్ పంక్చరయ్యింది. కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా గెలుపొంది ఆ తరువాత టీడీపీ తీర్థం పుచ్చుకుని పోటీ చేసిన వారిని ఆ నియోజకవర్గాల ఓటర్లు ఛీకొట్టారు. ఈ యాభై స్థానాల్లో మూడు పర్యాయాలే కాదు అంతకుముందు కూడా టీడీపీ ఓటమిని చవిచూసింది. వీటిలోనే పీఆర్‌పీ, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందినవి కూడా ఉండటం గమనార్హం.

టీడీపీ వరుస ఓటమి చెందిన స్థానాలివే..

రాజాం, పాలకొండ, పాతపట్నం, కురుపాం, సాలూరు, బొబ్బిలి, పాడేరు, రంపచోడవరం, తుని, జగ్గంపేట, పిఠాపురం, కొత్తపేట, తాడేపల్లిగూడెం, తిరువూరు, పామర్రు, విజయవాడ వెస్ట్, మంగళగిరి, బాపట్ల, గుంటూరు ఈస్ట్, నరసరావుపేట, మాచర్ల, ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు, కందుకూరు, గిద్దలూరు, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, బద్వేలు, రైల్వేకోడూరు, కడప, రాయచోటి, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు, నందికొట్కూరు, కోడుమూరు, ఆళ్లగడ్డ, శ్రీశైలం, కర్నూలు, పాణ్యం, ఆలూరు, జి.డి.నెల్లూరు, పూతలపట్టు, చంద్రగిరి, పీలేరు, మదనపల్లి, పుంగనూరు.

టీడీపీ గెలుపు ఈ స్థానాల్లో..

గత మూడు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు వరుసగా గెలిచింది 8 స్థానాల్లోనే. కుప్పం, హిందూపురం, గన్నవరం, ఉండి, రాజమండ్రి రూరల్, మండపేట, విశాఖ ఈస్ట్, ఇచ్ఛాపురం స్థానాల్లోనే టీడీపీ నెగ్గింది.

బాబు సొంత జిల్లాలోనే..

చంద్రబాబు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరులోని ఆరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు వరుసగా మూడుసార్లు ఓడిపోయారు. చంద్రగిరి స్థానంలో 1999తో పాటు ఆ తరువాత జరిగిన ఏ సాధారణ ఎన్నికల్లోనూ సైకిల్ గెలిచిందే లేదు.

వైఎస్సార్‌లో వైఎస్సార్‌సీపీ జయకేతనం

ఓ పక్క చంద్రబాబు సొంత జిల్లాలో ఆయన పార్టీ ఓడిపోతుంటే.. మరోపక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా వైఎస్సార్ జిల్లాలో వైఎస్సార్‌సీపీదే హవా. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలోని బద్వేలు, రైల్వేకోడూరు, కడప, రాయచోటి, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ వరుసగా విజయం సాధిస్తోంది. అంతకుముందు వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోనూ వైఎస్సార్ జిల్లాలో కాంగ్రెస్‌దే పట్టు.

సమానంగా సంక్షేమ పథకాలు

- అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ
- వైఎస్సార్‌సీపీలో చేరిన మావోయిస్టు మాజీ దళ కమాండర్ చిన్నారావు సహా 162 కుటుంబాలు



చిన్నారావుకు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ కొంద్రు గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ మాజీ దళ కమాండర్ చిక్కుడు చిన్నారావు అలియాస్ సుధీర్, అతడి బంధువులు, పీటీజీ సామాజికవర్గానికి చెందిన 162 కుటుంబాల వారు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అరకులోయ మండల కేంద్రం అరకులోయలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ప్రత్యేక స్థానం ఉంటుందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని చెప్పారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంతోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధిపథంలో నడుస్తున్నాయని చెప్పారు.

చరిత్రాత్మకంగా సంక్షేమ పథకాలు

మావోయిస్టు మాజీ దళ కమాండర్ చిక్కుడు చిన్నారావు అలియాస్ సుధీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలతో పోలిస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. మధ్యవర్తులు లేకుండా పరిపాలన, సంక్షేమ పథకాలు అందించడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతోపాటు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ప్రజలకు చేస్తున్న సేవలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కిల్లో రాజారమేష్‌బోష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్, సర్పంచ్‌లు పాంగి బేసు, సీదరి సాంబ, చిన్నారావు, వంతల చిన్నారావు, కన్వీనర్ గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.

పాపికొండల్లో పులుల గణన ప్రారంభం

- 1012.858 చదరపు కిలోమీటర్ల పరిధిలో పరిశీలన
- డీఎఫ్‌వో జి.నరేంద్రియన్



రంపచోడవరం అటవీశాఖ కార్యాలయంలో సిబ్బందికి సామగ్రి అందజేస్తున్న డీఎఫ్‌వో

రంపచోడవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా): పాపికొండలు నేషనల్ పార్క్‌లో పులుల గణన ప్రారంభమవుతుందని డీఎఫ్‌వో జి.నరేంద్రియన్ తెలిపారు. మే 3వ తేదీ ప్రారంభమైన ప్రక్రియ మే 25వ తేదీ వరకు మూడు వారాల పాటు కొనసాగుతుందన్నారు. రంపచోడవరం వన్యప్రాణి విభాగం రేంజర్ వి.దుర్గాకుమార్ ఆధ్వర్యంలో రంపచోడవరం అటవీశాఖ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వన్యప్రాణి విభాగం సిబ్బంది, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెమెరా ట్రాప్ ద్వారా పులుల గణన పద్ధతులను సీనియర్ శాస్త్రవేత్త మహేష్, మారేడుమిల్లి రేంజర్ ఎం.కరుణాకర్, ట్రైనీ రేంజర్, డిప్యూటీ రేంజర్లు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పులుల గణనకు అవసరమైన బూట్లు, రెయిన్ కోట్‌లు సిబ్బందికి అందజేశారు.

30 చోట్ల ట్రాప్ కెమెరాలు..

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 1,012.858 చదరపు కిలోమీటర్ల పరిధిలో పాపికొండల నేషనల్ పార్క్ విస్తరించి ఉంది. 2008 సంవత్సరంలో కేంద్రప్రభుత్వం పాపికొండలు జంతు సంరక్షణ కేంద్రాన్ని నేషనల్ పార్క్‌గా ప్రకటించింది. పులుల గణన కోసం 30 చోట్ల ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత రెండురోజులకు ఒకసారి కెమెరాల్లో స్టోరేజ్‌ను తీసుకొచ్చి పరిశీలిస్తారు. పాపికొండలు నేషనల్ పార్కు పరిధిలోని రంపచోడవరం, ఇందుకూరు, మారేడుమిల్లి, చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, పోలవరం రేంజ్‌ల పరిధిలో పాపికొండల్లో జంతువుల గణన జరుగుతుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అనేక గ్రామాలను ఖాళీ చేశారు. దీంతో వన్యప్రాణుల సంచారానికి మరింత అవకాశం ఏర్పడడంతో మూడేళ్లలో పాపికొండల్లో జంతువులు పెరగడానికి అవకాశం ఏర్పడింది.

వైభవంగా పౌర్ణమి గరుడ సేవ



గరుడ వాహనంపై విహరిస్తున్న మలయప్ప

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం రాత్రి గరుడ వాహన సేవ అంగరంగ వైభవంగా సాగింది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో బాలిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదుత్పత్తిపై పన్నుల అధికారం రాష్ట్రాలకు లేదు

రాష్ట్రాలకు లేఖ రాసిన కేంద్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: విద్యుత్ ఉత్పత్తిపై పన్నులు వేసే అధికారం రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర విద్యుత్ శాఖ ఓ లేఖ రాసింది. కొన్ని రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తిపై పన్నులు, సుంకాలు విధిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇది చట్టవిరుద్ధమేగాక రాజ్యాంగ విరుద్ధమని ఆ లేఖలో పేర్కొంది. థర్మల్, హైడ్రో, విండ్, సోలార్, న్యూక్లియర్.. ఇలా ఏ రకంగా విద్యుత్ ఉత్పత్తి చేసినప్పటికీ దానిపై పన్నులు విధించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. రాష్ట్రాలు ఏయే అంశాలపై పన్నులు విధించవచ్చనే జాబితా రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో ఉందని, అందులో లేని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రూపంలోను పన్నులు విధించడం కుదరదని తేల్చి చెప్పింది. 7వ షెడ్యూల్‌లోని జాబితాలో లేని ఏ అంశమైనా కేంద్రం పరిధిలోకే వస్తుందని పేర్కొంది. లిస్ట్–2లో ఎంట్రీ 53 ప్రకారం రాష్ట్రాల పరిధిలో విద్యుత్ వినియోగం, అమ్మకంపై మాత్రమే పన్నులు విధించుకోవచ్చని స్పష్టం చేసింది.ఒక రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన విద్యుత్ మరో రాష్ట్రంలో వినియోగించే అవకాశం ఉన్నందున.. విద్యుత్ ఉత్పత్తిపై పన్నులు విధిస్తే అది మరో రాష్ట్రంలోని ప్రజలపై పన్ను విధించినట్టే అవుతుందని, ఏ రాష్ట్రానికీ మరో రాష్ట్రంలో ప్రజలపై పన్నులు విధించే అధికారం లేదని కేంద్రం వివరించింది. రాజ్యాంగంలోని 286వ అధికరణం ప్రకారం రాష్ట్ర పరిధి దాటి సాగే సరఫరాపై ఎలాంటి వస్తు, సేవల పన్నులు విధించే అధికారం రాష్ట్రాలకు లేదని తెలిపింది. రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వినియోగించే, కొనుగోలు చేసే విద్యుత్‌పై రాష్ట్రాలు పన్నులు విధించడం కుదరదని పేర్కొంది. ఒకవేళ ఇప్పటికే విధిస్తే తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్రం ఆదేశించింది.

విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర సలహా మండలి ఏర్పాటు

నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయి సలహా మండలి (స్టేట్ ఎడ్వైజరీ బోర్డు)ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీచేశారు. రాష్ట్ర మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి చైర్మన్‌గానూ, ఆ శాఖ అదనపు కార్యదర్శి(జాయింట్ సెక్రటరీ) మెంబర్ కన్వీనర్‌గానూ వ్యవహరించే ఈ సలహా మండలిలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. వీరితోపాటు విభిన్న ప్రతిభావంతులకు చెందిన ప్రతినిధులుగా బి.రమేష్ (కర్నూలు), ఎ.లక్ష్మీ నరసింహా (అనంతపురం), ఎస్.పెద్దిరెడ్డి(కాకినాడ), కె.శ్యామలాకుమారి (శ్రీకాకుళం), రీనా వీజే (గోపవరం–మహానంది), అమల (గుణదల–విజయవాడ), ఎం.భాగ్యలక్ష్మి (అన్నమయ్య జిల్లా), టి.కృష్ణకుమారి(విజయవాడ)తోపాటు మరో రెండు విభిన్న ప్రతిభావంతుల సంస్థల నుంచి ప్రతినిధులను ఎంపిక చేశారు. రెండేళ్లపాటు కొనసాగే ఈ బోర్డు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి సమావేశమై విభిన్న ప్రతిభావంతుల సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంది.

ఘనంగా ముగిసిన ఏపీ సీఎం కప్ పోటీలు

ఓవరాల్ చాంపియన్‌షిప్ 'విశాఖపట్నం'

క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికెట్ల అందజేత



సీఎం కప్ టోర్నీ ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కలెక్టర్ వెంకటరమణారెడ్డి నుంచి అందుకుంటున్న అందుకుంటున్న విశాఖ జిల్లా క్రీడాకారులు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతిలో ఈ నెల 1నుంచి 5 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, ఖోఖో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ మొత్తం 14 క్రీడల్లో ఈ పోటీలను బాలబాలికలకు విడివిడిగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు 13 జిల్లాల నుంచి ఎంపికైన క్రీడాకారులు 3,584 మందితో పాటు మేనేజర్లు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులు మొత్తం 5,550 మంది హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్‌లో భాగంగా ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని పశ్చిమ గోదావరి, తృతీయ స్థానాన్ని ప్రకాశం జిల్లా చేజిక్కించుకున్నాయి.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

రాష్ట్రంలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో నిర్వహించిన ఏపీ సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విశాఖ, పశ్చిమ గోదావరి, ప్రకాశం క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు. తక్కువ సమయంలో రాష్ట్ర స్థాయి క్రీడలను చక్కగా నిర్వహించేందుకు సహకరించిన శాప్, డీఎస్‌ఏ, సెట్విన్, తదితర విభాగ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన మొదటి మూడు జిల్లాలకు ట్రోఫీలను అందజేశారు. ఆయా క్రీడల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన క్రీడాకారులు, జట్టులకు 1,042 బంగారు, వెండి, కాంస్య పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులందరికీ సర్టిఫికెట్లను అందించారు.

ఫైనల్స్ విజేత పురుషుల విభాగం

క్రీడ	విన్నర్	రన్నర్	3వ స్థానం
అథ్లెటిక్స్	విజయనగరం	విశాఖ	వెస్ట్ గోదావరి
బ్యాడ్మింటన్	పశ్చిమ గోదావరి	వైఎస్సార్‌కడప	కృష్ణా
బాల్‌బ్యాడ్మింటన్	కర్నూలు	విశాఖ	తూర్పు గోదావరి
బాస్కెట్‌బాల్	అనంతపురం	తూర్పు గోదావరి	గుంటూరు
బాక్సింగ్	విశాఖ	శ్రీకాకుళం	విజయనగరం
ఫుట్‌బాల్	విజయనగరం	చిత్తూరు	కృష్ణా
హ్యాండ్ బాల్	కర్నూలు	వైఎస్సార్‌కడప	పశ్చిమ గోదావరి
హాకీ	ఎస్పీఎస్ఆర్ నెల్లూరు	విశాఖ	వైఎస్సార్ కడప
ఖోఖో	ప్రకాశం	విజయనగరం	విశాఖ
కబడ్డీ	ప్రకాశం	తూర్పు గోదావరి	చిత్తూరు
టేబుల్ టెన్నిస్	విశాఖ	కృష్ణా	తూర్పు గోదావరి
టెన్నిస్	విశాఖ	చిత్తూరు	వైఎస్సార్ కడప
వాలీబాల్	ప్రకాశం	పశ్చిమ గోదావరి	కృష్ణా
వెయిట్ లిఫ్టింగ్	పశ్చిమ గోదావరి	శ్రీకాకుళం	తూర్పు గోదావరి

ఫైనల్స్ విజేత మహిళల విభాగం

క్రీడ	విన్నర్	రన్నర్	3వ స్థానం
అథ్లెటిక్స్	విశాఖ	అనంతపురం	కర్నూలు
బ్యాడ్మింటన్	పశ్చిమ గోదావరి	కృష్ణా	వైఎస్సార్‌కడప
బాల్‌బ్యాడ్మింటన్	విశాఖ	తూర్పు గోదావరి	కృష్ణా
బాస్కెట్‌బాల్	అనంతపురం	పశ్చిమ గోదావరి	గుంటూరు
బాక్సింగ్	విశాఖ	తూర్పు గోదావరి	పశ్చిమ గోదావరి
ఫుట్‌బాల్	వైఎస్సార్ కడప	అనంతపురం	ఎస్పీఎస్ఆర్ నెల్లూరు
హ్యాండ్ బాల్	పశ్చిమ గోదావరి	శ్రీకాకుళం	విశాఖ
హాకీ	తూర్పు గోదావరి	అనంతపురం	విశాఖ
ఖోఖో	ప్రకాశం	కృష్ణా	పశ్చిమ గోదావరి
కబడ్డీ	చిత్తూరు	విజయనగరం	శ్రీకాకుళం
టేబుల్ టెన్నిస్	విశాఖ	కృష్ణా	చిత్తూరు
టెన్నిస్	విశాఖ	వైఎస్సార్ కడప	చిత్తూరు
వాలీబాల్	పశ్చిమ గోదావరి	కృష్ణా	విశాఖ
వెయిట్ లిఫ్టింగ్	పశ్చిమ గోదావరి	శ్రీకాకుళం	గుంటూరు

నూజివీడు ట్రిపుల్ ఐటీపై ఆరోపణలు నిరాధారం

ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ఆచార్య విజయ్‌కుమార్



నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఫీజు చెల్లించనిదే ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనే వార్తలు పూర్తి అవాస్తవమని ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌కు సంబంధించి ఆఖరి సెమిస్టర్ పరీక్షలు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం ప్రాజెక్టు సమీక్షలు జరుగుతున్నాయని, ఇవి మరో 15 రోజుల వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. సెమిస్టర్ ఫలితాలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్ల జారీ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఇప్పుడు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదనేది అర్థరహితమని, సత్యదూరం, నిరాధారమైనదని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తోందని, వాటిని తీసుకువచ్చి కళాశాలలో చెల్లించాలని ఎప్పటికప్పుడు విద్యార్థులకు గుర్తు చేస్తున్నామని వివరించారు. ఎప్పుడూ ఫీజు చెల్లిస్తేనే పంపిస్తాం, సర్టిఫికెట్లు ఇస్తాం.. అని నిర్బంధించలేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ విద్యార్థుల కోరిక మేరకు మరో నెల రోజులు పొడిగించి విద్యాదీవెన నిధులను తీసుకువచ్చి ట్రిపుల్ ఐటీలో చెల్లించాలని గడువు ఇచ్చినట్లు తెలిపారు. ట్రిపుల్‌ఐటీ ఎప్పుడూ విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్ కోసమే కృషి చేస్తుందని తెలిపారు.

క్లుప్తంగా...

కర్నూలు జిల్లాలో వజ్రాన్వేషణ



జొన్నగిరి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్న ప్రజలు

తుగ్గలి(కర్నూలు): తొలకరి వర్షాలకు ప్రతి సంవత్సరం కర్నూలు జిల్లా తుగ్గలి ప్రాంతంలో విలువైన వజ్రాలు లభ్యమవుతుంటాయి. దాదాపు 50 ఏళ్లగా పగిడిరాయి, జొన్నగిరి, జి.ఎర్రగుడి, ఉప్పర్లపల్లి, చిన్నజొన్నగిరి, రామాపురం, తుగ్గలి పరిసర ప్రాంతాల్లోని ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ సాగుతోంది. ఏటా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ అదృష్టం పరీక్షించుకునేందుకు ఈ ప్రాంతంలో మకాం వేస్తారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన జనం పొలాల వెంట తిరుగుతున్నారు. పదునైన వర్షం కురువడంతో రైతులు సేద్యపు పనులు ప్రారంభించారు. అయితే, రోజూ జనం పొలాలు తొక్కుతుండడంతో గట్టిపడతాయని ఆందోళన చెందుతున్నారు.

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతికి ప్రవేశాలు

మే 10 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు


సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలోని 164 మోడల్ స్కూళ్లలో ఈనెల 10 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. జూన్ 11న ఉ.10 నుండి మ.12 వరకు మండలాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలల్లోనే 5వ తరగతి స్థాయి సిలబస్‌తో తెలుగు/ఇంగ్లిషు మీడియంలో ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజు కట్టనవసరం లేదని తెలిపారు. ప్రవేశపరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లను మే 25లోగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం 30 మార్కులు పొందాలి. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని/మండల విద్యాశాఖాధికారిని లేదా www.cse.ap.gov.in/apms.ap.gov.in సంప్రదించాలన్నారు.

మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ హర్షం

రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరవ తరగతిలో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించడం హర్షణీయమని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడపర్తి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల్లో కనీస అవసరాల సామర్థ్యాలను పరీక్షించడం అవసరమని పేర్కొన్నారు.

చట్ట సభల్లో బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమం కొనసాగిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచి పార్లమెంట్‌లో బిల్లు పెట్టిస్తామన్నారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే రిజర్వేషన్లు తప్పనిసరిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్ బీసీలకు అన్ని విధాలా ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ చట్ట సభల్లోనూ బీసీల వాణి వినపడాలని, ఇందుకోసం బీసీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు పాల్గొన్నారు.


లొంగిపోయిన గంగిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ–1 నిందితుడు ఎర్ర గంగిరెడ్డి శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టులో లొంగిపోయారు. గంగిరెడ్డి బెయిల్ రద్దుచేస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఉత్తర్వులు వెలువరించిన విషయం తెలిసిందే. జూన్ 30 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఆ తర్వాత రూ.లక్షన్నర పూచీకత్తుతో ట్రయల్ కోర్టు నుంచి బెయిల్ పొందవచ్చని గంగిరెడ్డికి సూచించింది. వివేకా హత్యకేసులో గంగిరెడ్డిని 2019 మార్చి 28న అరెస్ట్ చేశారు. 90 రోజులు గడిచినా ఆయనపై సిట్ చార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో కడప కోర్టులో డీఫాల్ట్ బెయిల్ వచ్చింది. అప్పటి నుంచి బయటే ఉన్న ఆయన... హైకోర్టు ఆదేశాల మేరకు లొంగిపోయారు.

6, 7, 9 తరగతులకు ఎన్సీఈఆర్టీ పుస్తకాలు

స్కూళ్లు తెరిచిన రోజే విద్యార్థులకు ఫస్ట్ సెమిస్టర్ బుక్స్

టెన్త్‌కు మాత్రం ఈ ఏడాది పాత విధానంలోనే.. ఇప్పటికే 75 శాతానికి పైగా పుస్తకాల ముద్రణ



సాక్షి, అమరావతి: విద్యా సంస్కరణలు తీసుకొచ్చి అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ కరిక్యులమ్‌ను కూడా అందుబాటులోకి తెస్తోంది. రాష్ట్ర విద్యార్థులు మెరుగ్గా రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) రూపొందించిన సిలబస్‌తో పాఠ్య పుస్తకాలను అందిస్తోంది. సబ్జెక్టు పాఠ్యాంశాల వరకు ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి తెస్తోంది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో కొనసాగే ప్రైవేట్ స్కూళ్లు కూడా ఎన్సీఈఆర్టీ సిలబస్ పుస్తకాలనే అనుసరించాల్సి ఉంటుంది. గత ఏడాది 8వ తరగతిలో ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టింది.

స్కూళ్లు తెరిచేనాటికి కొత్త పాఠ్యపుస్తకాలు రెడీ

స్కూళ్లు తెరిచే నాటికల్లా కొత్త పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందించేలా పాఠశాల విద్యాశాఖ ముద్రణ పనులను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పాఠ్యపుస్తకాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు జాగ్రత్తలు చేపట్టారు. పేపర్, ముద్రణ నాణ్యమైన రీతిలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. అట్ట డిజైన్‌తోపాటు లోపలి చిత్రాలు, ఇతర అంశాలను కూడా సీఎం సూచనల మేరకు ముద్రిస్తున్నారు. మే చివరి వారానికల్లా పాఠ్యపుస్తకాల ముద్రణ పూర్తికానుంది. ఒకటి నుంచి పదో తరగతి వరకు 404 టైటిళ్లలో 5.05 కోట్ల పుస్తకాలను సిద్ధం చేస్తున్నారు. అన్ని తరగతుల పుస్తకాలను రెండు సెమిస్టర్లుగా ద్విభాషా (బైలింగ్యువల్) విధానంలో ముద్రించి ఇవ్వనున్నారు. ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు జూన్‌లో స్కూళ్లు తెరిచిన వెంటనే సెమిస్టర్ 1 పుస్తకాలను జగనన్న విద్యాకానుక కిట్లలో అందచేస్తారు.

తెలుగు, హిందీ, సోషల్ సబ్జెక్టులకు ఎస్సీఈఆర్టీ

2023–24 విద్యాసంవత్సరంలో 6, 7, 9వ తరగతుల విద్యార్థులకు కూడా ఎన్సీఈఆర్టీ కరిక్యులమ్‌తో కూడిన పాఠ్యపుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెడుతోంది. ఈ ఏడాది 6, 7వ తరగతుల్లో ఇంగ్లిషు, గణితం, సైన్స్ సబ్జెక్టులకు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలు అందించనున్నారు. తెలుగు, హిందీ, సోషల్ సబ్జెక్టులకు మాత్రం రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ) సిలబస్‌తో కూడిన పాఠ్యపుస్తకాలను అందిస్తారు. సబ్జెక్టు అంశాల్లో అత్యున్నత సామర్థ్యాలను సమకూర్చడంతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పోటీ పడేలా సబ్జెక్టు అంశాల్లో మాత్రమే ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ఇవ్వనున్నారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ఇతర చారిత్రక అంశాలపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు వీలుగా ఎస్సీఈఆర్టీ రూపొందించిన సోషల్ పాఠ్య పుస్తకాలను అందించనున్నారు. గత ఏడాది 8వ తరగతిలో ఇంగ్లిషు, మేథ్స్, సైన్సు, సోషల్ సబ్జెక్టుల పుస్తకాలు ఎన్సీఈఆర్టీ సిలబస్‌తో ప్రవేశపెట్టారు. 9వ తరగతి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తెస్తున్నారు. మేథ్స్ సైన్సు, ఇంగ్లీషుతో పాటు సోషల్, హిందీ సబ్జెక్టు పాఠ్యపుస్తకాలు ఎన్సీఈఆర్టీ సిలబస్‌తో పంపిణీ కానున్నాయి. 9వ తరగతి తెలుగు సబ్జెక్టులో ఎస్సీఈఆర్టీ సిలబస్‌తో కూడిన పాఠ్యపుస్తకాలను అందించనున్నారు.

టెన్త్ విద్యార్థులకు 2024-25లో ఎన్సీఈఆర్టీ బుక్స్

పదో తరగతి విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరానికి గతంలో మాదిరిగానే ఎస్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలనే అందించనున్నారు. గత ఏడాది ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను అభ్యసించిన విద్యార్థులు ఈ ఏడాది 9వ తరగతిలో ఎన్సీఈఆర్టీ సిలబస్ పుస్తకాలనే అభ్యసించనున్నారు. వీరు 2024–25లో సీబీఎస్ఈ విధానంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలను రాయనున్నారు. అందుకు అనుగుణంగా 2024–25లో టెన్త్ విద్యార్థులకు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను అందించనున్నారు.

ప్రైవేట్ స్కూళ్లకు అమెజాన్ ద్వారా పంపిణీ!

ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులకు ప్రైవేట్ ప్రింటర్ల ద్వారా పుస్తకాల ముద్రణ చేపట్టిన విద్యాశాఖ వాటిని నేరుగా ఆయా స్కూళ్లకు అందించడంపై కసరత్తు చేస్తోంది. అమెజాన్ ద్వారా వీటిని పంపిణీ చేసేలా సన్నాహాలు జరుగుతున్నాయి.విద్యార్థులు/స్కూళ్ల యాజమాన్యాలు అమెజాన్‌లో పాఠ్యపుస్తకాల కోసం ఆర్డర్ ఇస్తే నేరుగా ప్రింటర్ల ద్వారా సరఫరా చేయటాన్ని పరిశీలిస్తున్నారు. దీనివల్ల పుస్తకాల పేరుతో తల్లిదండ్రులపై బాదుడుకు తెర పడుతుందని భావిస్తోంది.

నర్రెడ్డి సోదరులు చెప్పినట్టే చేశా

▶ మొదటి పేజీ తరువాయి

పూసగుచ్చినట్లు వివరించారు. ఇందులోని పలు సంచలన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇంటర్వ్యూ వివరాలు ఆయన మాటల్లోనే..

రోజులాగే ఆ రోజు వెళ్లాను

నేను 30 ఏళ్లకు పైగా వివేకా సార్ వద్ద పని చేస్తున్నాను. ప్రతిరోజు 5.30 గంటలకు సార్ ఇంటికి వెళ్లే అలవాటు. ఆ రోజు కూడా అలాగే వెళ్లాను. ఆయన నిద్ర లేచి ఉంటే హాలులో లైట్ వేస్తారు. వాచ్‌మెన్ రంగన్న పడుకుని ఉన్నాడు. సార్ ఇంకా లేవలేదని బయటికి వచ్చి, వీధిదీపం కింద ఐదు నిమిషాలు ఆంధ్రజ్యోతి పేపర్ తిరగేశాను. వివేకా సతీమణి సౌభాగ్యమ్మకు ఫోన్ చేశాను. 'సార్ లేట్‌గా వచ్చి ఉంటాడులే.. కొద్దిసేపు పడుకోని' అని ఆమె సూచించారు. తిరిగి పేపర్ చదువుతుండగా.. వంట మనిషి లక్ష్మి, ఆమె కుమారుడు వచ్చారు. సార్ ఇంకా లేవలేదా? అని అడిగారు. 'రాత్రి లేట్‌గా వచ్చి ఉంటారు.. లేప వద్దని మేడమ్ చెప్పింది' అని చెప్పాను. కొద్ది సేపటి తర్వాత.. సార్ లేవకపోతే లేపాలి కదా.. మళ్లీ ఎందుకు లేపలేదు.. అని అరుస్తారని వంటమనిషి లక్ష్మిని బెడ్ రూమ్ సైడుకు వెళ్లి పిలవాలని చెప్పాను. లక్ష్మి బెడ్‌రూము వద్దకు వెళ్లి పిలిచి వచ్చే సమయంలో వాచ్‌మెన్ రంగన్న లేచి.. బెడ్‌షీట్‌ను సందులో పెట్టి ఉత్తరం వైపు ఉండే గార్డెన్ వైపు వెళ్లిపోయాడు. అంతలోనే వాచ్‌మెన్ రంగన్న పరుగెత్తుకుంటూ వచ్చి సార్ పడిపోయాడని చెప్పాడు. నేను, వంటమనిషి కుమారుడు ప్రకాశ్ నార్త్ సైడ్ వాకిలి గుండా లోపలికి పరుగెత్తాము.

లోపలికి వెళ్లి చూస్తే అంతా రక్తమే

ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బెడ్ రూం అంతా రక్తం. భయం వేసింది. ఏసీ, లైట్ ఆన్‌లో ఉన్నాయి. సార్ మాత్రం బెడ్‌పై లేడు. బాత్‌రూములో పడిపోయి ఉన్నాడు. నాడి పట్టుకుని చూశా. తలపై గాయం కనిపిస్తోంది. నాతోపాటు ఉన్న ప్రకాశ్‌తో మన సార్ మనకు లేడని చెప్పా. బయటికి వచ్చి వివేకా సార్ అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డికి ఫోన్ చేశాను. 'బావ ఇక మనకు లేడు. ఎవరో ఏదో చేశారు. ఏదో జరిగింది. తలపై గాయం కనిపిస్తోంది. ఇల్లంతా రక్తం ఉంది' అని చెప్పాను. తర్వాత ఆయన సోదరుడు శివప్రకాశ్‌రెడ్డికి కూడా అదే చెప్పాను. తర్వాత కొద్ది సేపటికి వైఎస్ వివేకా మొబైల్ సోఫాలో కనిపించింది. సైలెంట్‌లో ఉంది. ఏదో ఫోన్ రావడంతో రింగ్ అవుతున్నట్లు గుర్తించి, జేబులో పెట్టుకున్నాను. బెడ్ ముందు ఉన్న వీల్ చైర్ ముందు ఓ పేపరు పడి ఉంది. నేను, ప్రకాశ్ దాన్ని ఓపెన్ చేసి చూశాము. అందులో సార్ రాసిన మ్యాటర్ ఉంది. ఆ లెటర్‌లో అక్షరాలు అంత క్లియర్‌గా లేవు. బాగా పరిశీలిస్తే 'డ్రైవర్ ప్రసాద్ నిన్న డ్యూటీకి త్వరగా రమ్మన్నందుకు నన్ను కొట్టి చంపాడు. మీరు డ్రైవర్ ప్రసాద్‌ను వదిలి పెట్టవద్దు' అని రెండుసార్లు రాసి ఉంది. కింద వైఎస్ వివేకా అని ఉంది.

లెటర్‌ను ఎవరికీ చూపించొద్దన్నారు

నాకు లెటర్ దొరికిన విషయం వెంటనే వివేకా సార్ అల్లుడు రాజశేఖరరెడ్డికి తెలియజేశాను. 'ఆ లెటర్‌ను జాగ్రత్తగా దాచి పెట్టు.. ఎవరికీ చూపించవద్దు' అన్నాడు. నేను పోలీసులతో ప్రాబ్లమ్ అవుతుంది కదా అని అడిగాను. 'అదంతా నేను వచ్చిన తర్వాత మాట్లాడతా. నీకు వచ్చిన ఇబ్బందేమీ లేదు. నేను వచ్చాక పోలీసులకు ఇస్తాను. అప్పటి దాకా దాచి పెట్టు' అని చెప్పాడు. ఈ విషయం శివప్రకాశ్‌రెడ్డికి కూడా తెలియజేసి.. నాకు దిక్కుతోచడం లేదని చెప్పాను. తర్వాత కొద్ది సేపటికి ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి వచ్చారు. నేనే ఆయన్ను లోపలికి పిలుచుకుని వెళ్లాను. అవినాశ్‌రెడ్డితోపాటు శివశంకర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి మరి కొంత మంది ఉన్నారు. తర్వాత అవినాశ్‌రెడ్డి సార్ బయటికి వచ్చి లాన్‌లో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఆ తర్వాత వైఎస్ అవినాశ్‌రెడ్డి చిన్నాన్న, పెద్దనాన్న, కుటుంబ సభ్యులు ఒకరి తర్వాత ఒకరు అక్కడికి వచ్చారు. నేను రంగన్నను పిలిచి దబాయిస్తే, రాత్రి దోశలు తిని నిద్రపోయానని చెప్పాడు.

పోలీసులు బాగా కొట్టారు

అవినాశ్‌రెడ్డి ఉదయాన్నే వచ్చి వెళ్లాడు.. మళ్లీ రాలేదు. రక్తం శుభ్రం చేసే సమయంలో ఆయన లేరు. నేను సీఐ చెప్పినట్లు కంప్లయింట్ రాసిచ్చి ఆస్పత్రికి వెళ్లాను. అక్కడి నుంచి ఇంటికి వెళ్లి.. నా భార్యను తీసుకొచ్చి పోస్టుమార్టం రూమ్ వద్ద సార్‌ను చూపించాను. తర్వాత సార్ డెడ్ బాడీని ఇంటి వద్దకు తెచ్చారు. అప్పుడు లెటర్‌ను నర్రెడ్డి రాజశేఖరరెడ్డికి ఇచ్చాను. తర్వాత 15 నిమిషాలకు ఆ లెటర్‌ను ఎస్పీకి అందజేశానని, నీకు ఇబ్బంది లేదని రాజశేఖరరెడ్డి చెప్పాడు. సాయంత్రం 4 – 4.30 గంటల ప్రాంతంలో నన్ను పోలీసులు తీసుకువెళ్లి జీఎస్‌టీయూ గెస్ట్‌హౌస్‌లో పెట్టారు. అక్కడి నుంచి నాతోపాటు మరికొందరిని వేముల పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం కడప డీటీసీకి తీసుకెళ్లి 13 రోజులు పెట్టుకుని అందరినీ కొట్టారు. తర్వాత నాతోపాటు ప్రకాశ్, ఎర్రగంగిరెడ్డిని ముద్దాయిలుగా చూపిస్తూ రిమాండ్‌కు తరలించారు. మూడు నెలలు జైలులోనే ఉన్నాం. మధ్యమధ్యలో సునీతమ్మ, రాజశేఖరరెడ్డి వచ్చి మాట్లాడిపోయే వారు. మేము బయటికి వచ్చిన కొద్దిరోజుల తర్వాత కేసు సీబీఐకి బదిలీ చేశారు. తర్వాత సునీత, రాజశేఖరరెడ్డి.. సీబీఐకి సహకరించాలని చెప్పేవారు. అప్పటి నుంచి సీబీఐ అధికారులు ఎప్పుడు పిలిచినా వెళ్లి వచ్చాం.

పోలీసులకు చెప్పేద్దామంటే వినలేదు

గుండెపోటు విషయం ఎవరు ఎలా చెప్పారో తెలియదు. లెటర్, రక్తాన్ని బట్టి వైఎస్ వివేకాను ఎవరో ఏదో చేశారని నేను భావించాను. కొద్ది సేపటికి సీఐ శంకరయ్య, ఎర్రగంగిరెడ్డి వచ్చారు. ఎర్ర గంగిరెడ్డి రావడంతోటే బ్లడ్ వాంటింగ్ చేసుకున్నాడని చెప్పాడు. బాత్‌రూములో గోడకు ఆరు, ఏడు అడుగులు రక్తం చిమ్మిందని చెప్పగా.. బేసిన్‌కు తల కొట్టుకుని రక్తం వచ్చి ఉంటుందిలే అన్నాడు. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేద్దామా అంటే ఏం అవసరం లేదులే అన్నాడు. ఎర్రగంగిరెడ్డి ఇలా చెబుతున్నాడని నేను నర్రెడ్డి రాజశేఖరరెడ్డికి ఫోన్ చేసి చెప్పాను. పక్కన సీఐ ఉన్నాడని, మాట్లాడాలని ఫోన్ సీఐకి ఇచ్చాను. వాళ్లిద్దరూ మాట్లాడుకున్నారు. రాజశేఖరరెడ్డి స్టేషన్‌లో కంప్లయింట్ రాసివ్వాలని సూచించారు. కొద్దిసేపటికి ఎర్రగంగిరెడ్డి.. కంప్యూటర్ ఆపరేటర్ ఇనాయతుల్లాకు 'లక్షుమ్మను రమ్మను.. బక్కెట్‌తో నీళ్లు తీసుకుని ఇదంతా క్లీన్ చేయాలి' అని చెప్పాడు. లక్షుమ్మ సగం క్లీన్ చేసి.. కళ్లు తిరుగుతున్నాయని చెప్పి వెళ్లిపోయింది. తర్వాత తన వద్ద పనిచేసే పిల్లలు రాజశేఖర్, ట్యాంకర్ బాషాతో ఇనాయితుల్లా క్లీన్ చేయించారు. సార్ డెడ్‌బాడీ బాత్‌రూము నుంచి తేవడానికి ఎర్రగంగిరెడ్డితో కలిసి నలుగురు వెళ్లారు. తర్వాత అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్లారు.

సీబీఐ వాళ్లూ కొడతారనుకోలేదు

సీబీఐ వాళ్లు ఢిల్లీకి రావాలని చెప్పారని నర్రెడ్డి రాజశేఖరరెడ్డికి తెలియజేశాను. వెళ్లమని చెప్పి.. టికెట్ ఆయనే తీసిచ్చాడు. వారికి సహకరించాలని సూచించాడు. ఢిల్లీలో వాళ్లు నెల రోజులు పెట్టుకున్నారు. మధ్యలో రాంసింగ్ వచ్చి 'నేను చెప్పినట్లు చెబుతావా? లేదా? వైఎస్ అవినాశ్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలు మిమ్మల్ని మ్యానేజ్ చేశారు. ఆ విషయం మీరు చెప్పడం లేదు. మేము చెప్పినట్లు చెప్పకపోతే జైలుకు పంపుతాం' అని బెదిరిస్తూ కొట్టేవారు. సీబీఐ అధికారులు ఇలా కొడతారని ఊహించలేదు. నెల తర్వాత నన్ను పంపించేశారు. ఆ తర్వాత నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, సునీతలు నన్ను హైదరాబాదుకు రమ్మని పిలిచారు. అక్కడికి వెళ్లాక 'నువ్వు రాంసింగ్ సార్ ఎలా చెబితే అలా చేయాలి. లేకపోతే ఇబ్బందుల్లో పడతావు, నువ్వు సహకరిస్తే నిన్ను సేఫ్ చేస్తాం. ఇదొక్కటే మార్గం' అని చెప్పారు. మధ్యమధ్యలో నర్రెడ్డి రాజశేఖరరెడ్డి.. అవినాశ్ మ్యానేజ్ చేశాడని చెప్పమన్నారు.

చెప్పినట్లు వినలేదని పెళ్లి ఆపించేశారు

అప్పటికి వారం రోజుల్లో నా చిన్న కుమారుడి పెళ్లి. సీబీఐ వాళ్లకు నేను సహకరించలేదని నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, సునీతకు కోపం వచ్చింది. వారు పెళ్లి కుమార్తె వారికి ఫోన్ చేసి 'కృష్ణారెడ్డి హత్య కేసులో ఉన్నాడు. వైఎస్ అవినాశ్‌రెడ్డికి సహకరించాడు. త్వరలో ఆస్తులు స్వాధీనం చేసుకుంటారు. ఈ పెళ్లి క్యాన్సిల్ చేసుకోండి' అని ఫోన్ చేసి చెప్పారు. నాకు విషయం తెలిసి నేను నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డి వద్దకు వెళ్లగా, సరైన స్పందన లేదు. పెళ్లి క్యాన్సిల్ అయినా సరే.. నేను నిజాన్ని నిర్భయంగా చెప్పాలని భావించాను. ఆ తర్వాత నా కుమారుడు అమెరికా వెళ్లాడు. నాకు ప్రాణ రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతిపత్రం ఇవ్వబోతే ఆయన తీసుకోలేదు. అందుకే పులివెందుల కోర్టులో ప్రైవేటు కంప్లయింట్ వేశాను. దాని గురించి ఇప్పటివరకు అతీగతీ లేదు. నా పాస్‌పోర్టు రెన్యూవల్ కాకుండా ఆగిపోయింది. నా ప్రమోషన్ ఆగిపోయింది. నా కుమారుడు పెళ్లి ఆగిపోయింది. నేను వివేకాకు సేవ చేసినందుకు ఇస్తామన్న ఐదు ఎకరాల భూమి ఇవ్వలేదు. ఇలా అన్ని విధాలా నాకు అన్యాయం జరిగింది. ఇప్పుడు సీబీఐ కొత్త బృందం వచ్చింది. వారికి నాకు తెలిసిన విషయాలన్నీ చెప్పాను. పారదర్శకంగా విచారణ జరిగితే అసలు దోషులెవరన్నది తెలుస్తుంది. వివేకాకు హైదరాబాద్, పులివెందుల, కడపలో 200 ఎకరాలకు పైగా భూమి ఉంది. ఆ ఆస్తులన్నీ దాదాపు కంపెనీ పేరుపైనే ఉండేవి.

నిజం చెబితే కొడతారేంటి?

'దస్తగిరి, రంగన్నలు మేము చెప్పినట్లు విన్నారు. నువ్వు కూడా చెప్పినట్లు వింటే సేఫ్ చేస్తా' అని రాంసింగ్ తెలిపారు. తెల్లవారగానే నీ ఇద్దరు కుమారులతో కలిసి కడపలోని కేంద్ర కారాగారం గెస్ట్‌హౌస్‌కు రావాలని సూచించారు. నేను ఈ విషయం నర్రెడ్డి రాజశేఖరరెడ్డికి చెప్పగా, వెళ్లాలని సూచించాడు. హైదరాబాదులోని పిల్లలను పిలిపించి ఉదయం 11 గంటలకు వారితో కలిసి వెళ్లాను. మేము చెప్పినట్లుగా సహకరించాలని కోరారు. ఇందుకు నేను మరోమారు అభ్యంతరం చెబుతూ.. నాకు తెలిసిన విషయాలన్నీ చెబుతానని చెప్పాను. దాంతో ఆయన కట్టె తీసుకుని నన్ను కొట్టాడు. నిజం చెబితే కొడతారా? అంటూ మా పిల్లలు అడ్డుతగిలారు. సాయంత్రం వరకు నన్ను అక్కడే పెట్టుకుని బూతులు తిట్టి పంపారు. మళ్లీ పిలిచినప్పుడు కూడా ఇలాగే మాట్లాడితే నీ కథ ఉంటాదని హెచ్చరించారు.

స్కూల్ తెరిచిన రోజే 'విద్యా కానుక'

- నేరుగా పాఠశాలలకే సరఫరా
- నాణ్యత లేని కిట్లను ఉపాధ్యాయులు వెనక్కి పంపించాలి.. ప్రతి విద్యార్థి యూనిఫాం, షూ ధరించాలి
- బదిలీల్లో ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణనలోకి..
- విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



సాక్షి, అమరావతి: కొత్త విద్యా సంవత్సరంలో స్కూళ్లు తెరిచిన రోజే విద్యార్థులకు 'జగనన్న విద్యా కానుక' కిట్లను అందజేస్తామని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. గతంలోలా మండల కేంద్రాలకు కాకుండా నేరుగా పాఠశాలలకే విద్యా కానుక కిట్లు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మంత్రి శుక్రవారం విజయవాడలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్కూళ్లు తెరిచిన వారంలోగా విద్యార్థులందరికీ అన్ని వస్తువులతో కిట్‌ను అందిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చే వస్తువుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నట్టు వివరించారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేకంగా శాంపిళ్లను ప్రదర్శిస్తున్నామన్నారు. వాటిని పరిశీలించి నాణ్యత లేకుంటే తిప్పి పంపాలని ఉపాధ్యాయులకు సూచించామన్నారు. ప్రతి విద్యార్థి కచ్చితంగా యూనిఫాం, షూ ధరించేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని చెప్పారు.

పది రోజుల్లో బదిలీల ప్రక్రియ

ప్రభుత్వ ప్రతిపాదనలతో పాటు ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని బదిలీలు, పదోన్నతులు చేపడుతున్నామని మంత్రి చెప్పారు. ఉపాధ్యాయులతో చర్చించిన అంశాలతో రెండు, మూడు రోజుల్లో మార్పులు చేసి పది రోజుల్లోగా బదిలీల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. రేషనలైజేషన్ కారణంగా ఇబ్బంది పడిన ఉపాధ్యాయులకు పాత విధానంలోనే స్టేషన్ సినియార్టీని కొనసాగించాలన్న ఉద్యోగ సంఘాల ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని స్కూళ్లలో పని చేసే ఉపాధ్యాయులను కూడా ఒకే పాఠశాల వ్యవస్థ కిందకు తీసుకొచ్చేందుకు ఎవరికీ నష్టం లేకుండా సర్వీసు రూల్స్ సవరిస్తామన్నారు. ఉపాధ్యాయులు ఎక్కువగా బోధనపైనే దృష్టి సారించేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం యాప్‌లలో చేయాల్సిన పనిని కొంత తగ్గించి, ఆ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల్లోని వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు అప్పగిస్తామన్నారు. మెరుగైన విద్యను అందించడానికి ప్రత్యేకంగా 8 మంది ఉన్నతాధికారులు విడివిడిగా ప్రతి నెలా రెండు పాఠశాలలను సందర్శించేలా ఓ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఐఐఐటీల్లో ఫలితాలు వెలువడేలోగా విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లిస్తామని తెలిపారు.

విద్యా పథకాలు మెరుగ్గా అమలుచేయాలి

విద్యాశాఖలో అమలుచేస్తున్న మనబడి నాడు–నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద తదితర పథకాల అమలు తీరు సక్రమంగా జరగాలని మంత్రి బొత్స సత్యనారాయణ ఆ శాఖాధికారులను, సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్లను ఆదేశించారు. విజయవాడలోని సమగ్రశిక్ష కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు.

జగనన్న విద్యాకానుక కిట్లు సీఎం పరిశీలిస్తారు

మరోవైపు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ జేవీకే వెండర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ స్వయంగా కిట్‌లను పరిశీలిస్తారని, నాణ్యమైన వస్తువులతో కిట్‌ను సకాలంలో అందించాలని చెప్పారు.

విమానాశ్రయం అభివృద్ధిని వ్యతిరేకించలేదు

- రైతుల నుంచి బలవంతపు భూసేకరణపైనే పోరాడాం
- విమానాశ్రయం పేరిట వేల ఎకరాల భూ దోపిడీని ఎదిరించాం
- నా వ్యాఖ్యలకు ఈనాడు వక్రభాష్యాలు చెప్పడం సిగ్గుచేటు: మంత్రి బొత్స

సాక్షి, అమరావతి: రైతుల భూములను బలవంతంగా అన్యాక్రాంతం చేయాలని చూసిన టీడీపీ పన్నాగాన్ని అడ్డుకున్నామే తప్ప.. ఏనాడూ భోగాపురం విమానాశ్రయం అభివృద్ధిని వ్యతిరేకించలేదని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రాజధానిలో చేసినట్టే భోగాపురంలోనూ వేల ఎకరాల భూ దోపిడీకి కుట్ర పన్నారన్నారు. ఆ సమయంలో తమ పార్టీ రైతులకు అండగా నిలిచిందని, బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని గుర్తు చేశారు. తమ ఒత్తిడి వల్లే 2,300 ఎకరాల్లో విమానాశ్రయం నిర్మాణానికి చంద్రబాబు ప్రభుత్వం టెండర్లు పిలిచిందన్నారు. అయితే భూ సేకరణ పూర్తి చేయలేకపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఒప్పించి, కోర్టు కేసులను పరిష్కరించుకుని భూ సేకరణ పూర్తి చేసి పనులు ప్రారంభించామన్నారు. దీనిని జీర్ణించుకోలేని టీడీపీ, ఎల్లో మీడియా వాస్తవాలను వక్రీకరిస్తూ అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తన వ్యాఖ్యలను 'ఈనాడు' వక్రీకరించడం సిగ్గుచేటన్నారు. రామోజీ, చంద్రబాబు మాదిరిగా తాము ఫ్యాబ్రికేటెడ్ మనుషులం కాదని మంత్రి ఎద్దేవా చేశారు. 'మందీ మార్బలం లేకుండా రైతుల వద్దకు వెళ్లమంటున్నారు. రామోజీరావు వస్తే ఇద్దరం కలిసి వెళ్దాం. నా సెక్యూరిటీ కూడా వెంట రాదు.' అని చెప్పారు. కాగా, ఆర్–5 జోన్‌పై హైకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు.

టీడీపీ రియల్ వ్యాపారులకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు

- త్వరలోనే 48 వేల మందికిపైగా పేదలకు ఇళ్ల పట్టాలిస్తాం
- ఇళ్ల నిర్మాణంతో అమరావతి నగర నిర్మాణం వేగం పుంజుకుంటుంది
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: నిరుపేదలకు అమరావతిలో ఇళ్ల స్థలాలిస్తే సామాజిక అసమతుల్యతకు దారి తీస్తుందంటూ అడ్డుపడ్డ రైతుల ముసుగులోని టీడీపీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు ఇచ్చిందని ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు), వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని రీతిలో 31 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేస్తూ సీఎం జగన్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. టీడీపీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోర్టుకు వెళ్లడంతో అక్కడ ఇన్నాళ్లూ ఇళ్ల పట్టాల పంపిణీకి బ్రేక్ పడిందన్నారు. తాజా తీర్పుతో అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి మార్గం సుగమమైందన్నారు. త్వరలోనే 48 వేల మందికిపైగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. వేగంగా గృహాలను కూడా నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేస్తామన్నారు. అమరావతిలో నిరుపేదలకు నివసించే అవకాశమే లేదనే దుస్సాహసానికి టీడీపీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒడిగట్టారని మండిపడ్డారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమన్నారు. శ్రామికులు, కార్మికులు లేని నగరం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అమరావతిని చంద్రబాబు ఎడారిగా మార్చితే సీఎం జగన్ ఓ నగరాన్ని నిర్మిస్తున్నారన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి గృహాలను నిర్మించడం ద్వారా అమరావతి నగర నిర్మాణం వేగం పుంజుకుంటుందన్నారు.

బాబు మోసగిస్తే జగన్ ఆదుకున్నారు

టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లితే చంద్రబాబు ప్రచారపిచ్చితో గ్రామాల్లోకి వెళ్లి నష్ట పరిహారాన్ని మదింపు చేయకుండా అధికార యంత్రాంగాన్ని అడ్డుకునేవారని సజ్జల పేర్కొన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించకుండా రైతులను చంద్రబాబు మోసగిస్తే సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక చెల్లించారని తెలిపారు. వర్షాల వల్ల పంటలు నష్టపోతే వెంటనే మదింపు చేపట్టి అదే సీజన్‌లో సీఎం జగన్ నష్ట పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని చెప్పారు. విపత్తుల్లో రైతులను, ప్రజలను ఆదుకోవడంలో సీఎం జగన్ రోల్‌మోడల్‌గా నిలిచారని ప్రశంసించారు.

ముంపు ప్రాంతంలో రాజధానా?

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు కొన్ని చోట్ల జగనన్న కాలనీల్లోకి నీరు చేరితే ఎల్లో మీడియా, టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చిన్నపాటి వర్షం కురిస్తే ముంపునకు గురయ్యే ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేసింది చంద్రబాబు కాదా? దాన్నెందుకు తప్పు పట్టరని ఎల్లో మీడియాను నిలదీశారు. గత సర్కార్ హయాంలో ముంపు ప్రాంతాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టలేదా? అని ప్రశ్నించారు.

క్లుప్తంగా...

యూకేలో కౌన్సిలర్‌గా తెలుగు వ్యక్తి


బ్రిటన్ ప్రధాని రిషిసునాక్‌తో చంద్రశేఖర్

సాక్షి, అమరావతి: యునైటెడ్ కింగ్‌డం (యూకే)లో ఇటీవల జరిగిన కౌన్సిలర్ల ఎన్నికల్లో 'స్లోబరో'లోని 'లాంగ్లే మేరిష్' వార్డు నుంచి తెలుగు వ్యక్తి మువ్వల చంద్రశేఖర్ రెండో సారి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ నేతృత్వం వహిస్తున్న కన్జర్వేటివ్ పార్టీ నుంచి భారీ మెజారిటీతో గెలుపొందడం ఆనందంగా ఉందని, వార్డు సభ్యులందరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్నేహశీలి చంద్రశేఖర్ గెలుపు సంతోషకరమని తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్‌డం అడ్వైజరీ బోర్డు చైర్మన్ వంటిద్దు మట్టారెడ్డి పేర్కొన్నారు.

సూడాన్ నుంచి సురక్షితంగా చేరిన 98 మంది ప్రవాసాంధ్రులు

సాక్షి, అమరావతి: సూడాన్ దేశం నుంచి ఇప్పటి వరకు 98 మంది ప్రవాసాంధ్రులను సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు ఏపీ ఎన్‌ఆర్టీఎస్ సీఈవో వెంకట్ మేడపాటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 97 మందిని స్వగ్రామాలకు తరలించగా, శనివారం ఉదయం మరో వ్యక్తి విజయవాడకు చేరుకుంటారని వెల్లడించారు. సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా ఆ దేశంలో చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు సూడాన్ బాధితులను సురక్షితంగా తీసుకువచ్చే ప్రక్రియను రాష్ట్ర సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ముత్యాల రాజు నేతృత్వంలో ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ హిమాన్షు కౌశిక్, ఇతర అధికారులతో కూడిన బృందం పర్యవేక్షిస్తోంది. ఈ నేపథ్యంలో స్వదేశానికి చేరుకున్న వారిలో 63 మందిని ముంబై, ఢిల్లీ, బెంగళూరు, కొచ్చిన్, హైదరాబాద్, అహ్మదాబాద్‌ల నుంచి సొంత గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో తరలించినట్లు వెంకట్ మేడపాటి తెలిపారు. సొంత గ్రామాలకు క్షేమంగా చేరుకునే విధంగా ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఏర్పాట్లు చేయించిన సీఎం జగన్‌కు ప్రవాసాంధ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు.

చైల్డ్ లైన్ సేవలు అభినందనీయం

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ అప్పారావు

సాక్షి, అమరావతి: ఆపదలో ఉన్న బాలల రక్షణ కోసం దేశవ్యాప్తంగా చైల్డ్‌లైన్–1098 అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యులు ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కేసలి అప్పారావు మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణానికి అందరూ కృషిచేయాలని సూచించారు. చైల్డ్‌లైన్ సంస్థ రూపొందించిన 'బాలల భద్రత–అందరి బాధ్యత' వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అన్ని జిల్లాల చైల్డ్ లైన్ కో–ఆర్డినేటర్లు హాజరయ్యారు. కమిషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్, పద్మావతి, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఇంటి'పైనా అక్కసేనా రామోజీ!?

నిరుపేదలకు ప్రభుత్వం చేస్తున్న మేలును వక్రీకరిస్తూ రాతలా?

సాక్షి, అమరావతి

రాష్ట్రంలోనే కాదు, దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 30 లక్షలకు పైగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపడుతూ నిరుపేదల సొంతింటి కలను సీఎం జగన్ సాకారం చేస్తున్నారు. 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకం కింద రూ.56,103 కోట్లు ఖర్చుచేసి 71,811 ఎకరాల్లో 30 లక్షలకు పైగా పేద మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇలా వైఎస్సార్, జగనన్న కాలనీల రూపంలో ఏకంగా 17,005 కొత్త ఊళ్లను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కో లబ్ధిదారునికి పక్కా ఇంటి రూపంలో రూ.10 లక్షల మేర స్థిరాస్తి సమకూరుతోంది. దీంతో చంద్రబాబుకు రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో ఏదో రకంగా బాబుకు మేలు చేయాలని నిశ్చయించుకున్న ఈనాడు రామోజీరావు పేదలకు ప్రభుత్వం చేస్తున్న మంచిపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా.. పేదలందరికీ ఇళ్ల పథకంపై పనిగట్టుకుని నిత్యం విష ప్రచారం చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'ఇవేం కాలనీలు జగనన్నా?' అంటూ ఈనాడులో ఓ కథనం ప్రచురించారు. చిరుజల్లులు కురిసినా కాలనీలు జలమయం అవుతున్నాయంటూ అడ్డగోలుగా రాసుకొచ్చారు. ఈ క్రమంలో రామోజీ విష ప్రచారం వెనుక వాస్తవాలివీ..

గృహ యజ్ఞంపై దుష్ప్రచారం

ఇక పేదలందరికీ ఇళ్ల పథకంపై తరచూ విషపు రాతలు రాయడం రామోజీ దుష్ప్రచారంలో భాగమే. ఈ పథకం కింద ఇళ్ల పట్టాల పంపిణీకి రూ.56,102.91 కోట్లు, వైఎస్సార్ జగనన్న కాలనీల్లో సదుపాయాల కల్పన కోసం మరో రూ.36,026 కోట్లు.. లబ్ధిదారులకు ప్రభుత్వ వాటా కింద చెల్లింపులు, ఇతర రాయితీల రూపంలో రూ.13,758 కోట్లు చొప్పున ప్రభుత్వం ఖర్చుచేస్తూ సీఎం జగన్ గృహ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు.

ఫ్యాక్ట్‌చెక్


ఈనాడులో ప్రచురించిన కంకిపాడు మండలం గొడవర్రు లేఅవుట్ ఫోటో ఇది


ఈనాడు : కృష్ణాజిల్లా కంకిపాడు మండలం గొడవర్రు జగనన్న కాలనీ జలమయం అయింది. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు.


శుక్రవారం ఉదయం కంకిపాడు మండలం గొడవర్రు లేఅవుట్‌లో పరిస్థితి ఇలా

వాస్తవం : గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో ఎడతెగని వర్షాలు కురుస్తున్నాయి. ఇదే క్రమంలో ఈనెల మూడో తేదీన రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం కురిసిన ప్రాంతాల్లో కంకిపాడు మండలం కూడా ఒకటి. లోతట్టు ప్రాంతాల్లో నీరు ఆగడం సర్వసాధారణం. అలాంటిది కంకిపాడు మండలంలోని లేఅవుట్‌లో నీరు ఆగిందంటూ ఈనాడు గుండెలు బాదుకుంది. అయితే, ఈ లేఅవుట్‌లో ఇప్పటికే 50 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 254 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.



ఈనాడులో ప్రచురించిన కాకినాడ జిల్లా పెదపూడి మండలం అచ్యుతాపురత్రయం లేఅవుట్ ఫొటో


శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా అచ్యుతాపురత్రయం లేఅవుట్ పరిస్థితి ఇలా

ఈనాడు : కాకినాడ జిల్లా పెదపూడి మండలం అచ్యుతాపురత్రయం గ్రామంలోని లేఅవుట్‌లో చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలిచాయి. చెరువును తలపిస్తోంది.

వాస్తవం : శుక్రవారం ఉదయం ఈ లేఅవుట్‌లో సాధారణ పరిస్థితి నెలకొంది. చెరువును తలపించేలా వర్షపునీరు లేదు. ఈ లేఅవుట్‌లో ఇప్పటికే 47 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 115 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. మొత్తంగా 234 ఇళ్లు ఈ లేఅవుట్‌లో నిర్మిస్తున్నారు.

ఈనాడు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చినవలసల లేఅవుట్‌లోనూ వర్షానికి నీళ్లు ఆగాయి.

వాస్తవం : గడిచిన నాలుగు రోజులుగా ఈ మండలంలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల రెండో తేదీన తాళ్లరేవు మండలంలో 91 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీ మధ్య ఈ మండలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. ఈ లేఅవుట్‌లో కూడా 30 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఇళ్లు నిర్మాణ దశల్లో ఉండగా, 103 ఇళ్లు నిర్మించాల్సి ఉంది.

నాడు కళ్లకు గంతలు

పేదలకు పెద్దఎత్తున మేలు జరుగుతుంటే దానిపైనా నేడు రామోజీరావు దుష్ప్రచారం చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చిన్నపాటి వర్షానికే సంద్రాన్ని తలపించే లోతట్టు ప్రాంతంలోనే చంద్రబాబు రాజధాని తలపెట్టారు. అదే విధంగా రూ. వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించిన తాత్కాలిక సచివాలయంలో ధారగా వర్షం కారిన విషయం అందరికీ తెలిసిందే. అయితే, సీఎం తమవాడన్న కారణంతో రామోజీకి అప్పట్లో అవేమీ కనపడలేదు. కళ్లుండి కబోది అయ్యారు. కానీ, నేడు అవన్నీ మర్చిపోయి గోరంతను కొండంతగా చూపి విషం కక్కుతున్నారు. నిజానికి.. తేలికపాటి వర్షాలకే ముంబై, చెన్నై, హైదరాబాద్ వంటి మహానగరాలు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాంటిది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం పడిన రోజుల్లో లేఅవుట్‌లలో నీరు నిలిచిందని రామోజీ రాద్ధాంతం చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఏయూఈఈటీ-2023 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

మొదటి ర్యాంకు సాధించిన విశాఖపట్నానికి చెందిన కదలి తేజస్వి

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ (సెల్ఫ్ సపోర్ట్) నాలుగేళ్ల కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఏయూఈఈటీ–2023 ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి విడుదల చేశారు. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే పరీక్ష ఫలితాలను వెల్లడించారు. పరీక్షకు 3,952 మంది దరఖాస్తు చేయగా 3,542 మంది హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 3న విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప నగరాలలో ఏర్పాటు చేసిన తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఫలితాలను ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ www. audoa. in లో పొందుపరిచారు. త్వరలో కౌన్సెలింగ్ తేదీలను ప్రకటించి, మొత్తం ఐదు విభాగాలలో 510 సీట్లను భర్తీ చేస్తారు.

ర్యాంకర్లు వీరే..

ప్రవేశ పరీక్షలో విద్యార్థులు సాధించిన ర్యాంక్ ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కొద్దిరోజుల్లో విడుదల చేస్తారు. ప్రవేశ పరీక్షలో కదలి తేజస్వి (విశాఖ) మొదటి ర్యాంకు, రెడ్డి జ్యోతి భాస్కర్ (శ్రీకాకుళం) రెండో ర్యాంకు, దువ్వి నక్షత్ర మానస (గుంటూరు) మూడో ర్యాంకు, జి.కిషోర్ (విశాఖ) నాల్గవ ర్యాంకు, జి.ఎస్ చంద్రశేఖర్ (పశ్చిమ గోదావరి) ఐదో ర్యాంకు సాధించారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

- ఎల్లో మీడియా వక్రీకరణలను నమ్మొద్దు
- జిల్లాకో ప్రత్యేక అధికారిని నియమించాం
- సీజన్ ముగియకుండానే పరిహారం ఇస్తాం
- ఈనాడు కథనాన్ని ఖండించిన వ్యవసాయశాఖ

సాక్షి, అమరావతి : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని.. ఎలాంటి ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో భరోసా ఇచ్చింది. రైతుల్లో భయాందోళనలను సృష్టించేందుకే ఈనాడు పత్రిక అధికారుల మాటలను వక్రీకరించినట్లు పేర్కొంది. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పత్రికా విలువలను కాలరాయొద్దని హితవు పలికింది. వర్షాల కారణంగా తడిసిన, రంగు మారిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టంచేసింది. ఉద్దేశపూర్వకంగా కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రైతులకు అండగా నిలవడంలో కచ్చితమైన ఆదేశాలు ఇచ్చినట్లు వివరించింది. అలాగే.. ''పంట నష్టపోయిన రైతులకు సీజన్ ముగియక ముందే ఇన్‌పుట్ ఇబ్సిడీ విడుదల చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా జరుగుతోంది. రబీ సీజన్‌లో ఇప్పటికే 5.23 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. రైతును ఆదుకునేందుకు జిల్లాకో ప్రత్యేక అధికారిని నియమించాం. రైతులు విష ప్రచారాలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరంలేదు''.. అని వ్యవసాయశాఖ ఆ ప్రకటనలో స్పష్టంచేసింది.

అకాల వర్షాలపై రాజకీయం చేస్తావా?

- చంద్రబాబుపై మంత్రులు చెల్లుబోయిన, కారుమూరి ధ్వజం
- వ్యవసాయం దండగన్న నువ్వా రైతులను ఉద్ధరించేది

రామచంద్రపురం/తణుకు అర్బన్: అకాల వర్షాలను రాజకీయంగా వాడుకోవాలని చూడటం దుర్మార్గమని, గతంలో వ్యవసాయం దండగన్న చంద్రబాబు ఇప్పుడు రైతులను ఉద్ధరిస్తానంటే ఎవ్వరూ నమ్మరని రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలిచింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, ఆయన చంద్రబాబులా ప్రచారం కోసం పని చేసే ముఖ్యమంత్రి కాదని చెప్పారు. అకాల వర్షాలకు ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం ఇప్పటికే చెప్పారన్నారు.

దుర్బుద్ధితోనే చంద్రబాబు వ్యాఖ్యలు: మంత్రి వేణు



రామచంద్రపురంలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ శుక్రవారం మాట్లాడుతూ.. చంద్రబాబు కోనసీమ పర్యటనలో భాగంగా వేగాయమ్మపేట గ్రామంలో రైతులు జగనన్న కాలనీలో ధాన్యం ఆరబెట్టుకున్న చోటుకు వెళ్లి సీఎం వైఎస్ జగన్‌పైన, తనపైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. జైలులో ఉన్న టీడీపీ నాయకులను కలవడానికి వచ్చిన చంద్రబాబు.. అకాల వర్షాలను రాజకీయాలకు వాడుకుందామన్న దుర్బుద్ధితో ఉన్నారని దుయ్యబట్టారు. ఒకపక్క రైతుల నుంచి కొన్న ధాన్యం ట్రాక్టర్లకు ఎగుమతి అవుతుంటే చూసి కూడా పట్టించుకోకుండా, పదే పదే అబద్ధాలను వల్లె వేశారని మండిపడ్డారు. వర్షం కురిసిన రోజే ఆయా గ్రామాలకు వెళ్లి తడిసిన ధాన్యం సహా మొత్తం ప్రభుత్వం కొంటుందంటూ రైతులకు భరోసా ఇచ్చామని చెప్పారు. ఇంగిత జ్ఞానం లేకుండా రైతులను ఆత్మహత్యలకు పురిగొల్పేలా చంద్రబాబు మాట్లాడటం భావ్యం కాదన్నారు. ఇక్కడ చంద్రబాబు 'షో' జనంలేక అట్టర్‌ఫ్లాప్ అయ్యిందన్నారు.

గతంలో చంద్రబాబు పరిహారం ఎగ్గొట్టారు: మంత్రి కారుమూరి



పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శుక్రవారం మంత్రి కారుమూరి విలేకరులతో మాట్లాడుతూ.. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. పౌరసరఫరాల వ్యవస్థను కూడా నాశనం చేసి రూ. 409 కోట్లు పసుపు కుంకుమ పేరుతో చంద్రబాబు మళ్లించారని విమర్శించారు. చంద్రబాబు జిల్లాకు వచ్చిన సమయంలో నిడదవోలు, తాడేపల్లిగూడెంలకు చెందిన బేరగాళ్లను రైతులుగా చెప్పి మైకులో మాట్లాడించారని, రైతులెవరూ చంద్రబాబు వద్దకు రాలేదని మంత్రి తెలిపారు. తణుకు మండలం దువ్వ గ్రామ టీడీపీ నేత.. దళారీల్లేకుండా ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తున్న పద్ధతి బాగుందని చెబితే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ఘనత టీడీపీ నేతలదని మంత్రి విమర్శించారు.

విస్తృతంగా వర్షాలు

▶ మొదటి పేజీ తరువాయి

వాయుగుండంగా మారే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత ఉత్తర దిశగా కదులుతూ తుపానుగా మారే అవకాశం ఉంది. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ తుపాను బంగ్లాదేశ్, మయన్మార్ తీరాల దిశగా వెళ్లే అవకాశముందని చెబుతున్నారు. దీని ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండే అవకాశంలేదని వాతావరణ శాఖ తెలిపింది. కానీ, అల్పపీడనం, వాయుగుండం ప్రభావం మాత్రం ఉండవచ్చని చెబుతున్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే పరిస్థితుల దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని, వేటకు వెళ్లిన వారు శనివారంలోగా తిరిగి రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో తమ కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు. అత్యవసర సాయం, సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101కు ఫోన్‌చేయాలని సూచించారు.

11 నుంచి మళ్లీ వడగాడ్పులు

ఇక రాష్ట్రంలో ఈనెల 10 వరకు సాధారణ లేదా అంతకంటే తక్కువగా పగటి ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. తుపాను బలహీనపడిన తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. దీంతో ఈనెల 11వ తేదీ తర్వాత నుంచి పగటి (గరిష్ట) ఉష్ణోగ్రతలు ఉధృతమవుతూ కోస్తాంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాడ్పులు వీచే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది.

విశాఖలో గ్లోబల్ టెక్ సమ్మిట్

- సెప్టెంబర్‌లో నిర్వహణ
- పల్సస్ సీఈవో గేదెల శ్రీనుబాబు వెల్లడి



స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో 'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అప్లికేషన్ ఇన్ మెడికల్ అండ్ క్లినికల్ ప్రాక్టీస్' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నటెక్నాలజీ రంగ ప్రముఖులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడులను ఆకర్షించే విధంగా విశాఖపట్నం వేదికగా సెప్టెంబర్‌లో గ్లోబల్ టెక్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు పల్సస్ గ్రూపు సీఈవో గేదెల శ్రీనుబాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు యూరప్, దుబాయ్, చికాగోలలో రోడ్‌షోలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో 'అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అప్లికేషన్ ఇన్ మెడికల్ అండ్ క్లినికల్ ప్రాక్టీస్' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో టెక్నాలజీ రంగ ప్రముఖులు పాల్గొన్నట్లు తెలిపారు. వివిధ దేశాల్లో ఫార్మా టెక్ సమ్మిట్ సిరీస్, మెడ్ టెక్ సమ్మిట్ సిరీస్, హెల్త్ టెక్ సమ్మిట్ సిరీస్, అగ్రిటెక్ సమ్మిట్ సిరీస్, డిజిటల్ హెల్త్ వంటి అంశాలపై కూడా రోడ్‌షోలను నిర్వహించినట్లు వివరించారు. అంతర్జాతీయ టెక్ కమ్యూనిటీకి విశాఖపట్నం కేంద్రంగా మారుతోందన్నారు.

వైఎస్సార్‌సీపీ కోసం ఎందాకైనా సిద్ధం

- నాకు రాజకీయ భిక్ష పెట్టింది వైఎస్సారే
- ఆ కుటుంబం కోసం మంత్రి పదవిని సైతం త్యజించా
- తప్పుడు ప్రచారాలు దారుణం
- 'గడప గడపకూ' కోసమే రీజినల్ కో–ఆర్డినేటర్‌గా తప్పుకున్నా
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ

ఒంగోలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం ఏ త్యాగానికైనా సిద్ధమేనని, ఎంతవరకైనా పోరాడతానని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక లాయరుపేటలోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని తెలిపారు. తన తండ్రి 1978లోనే జనతా పార్టీ నుంచి పోటీ చేశారని, తాను క్రమశిక్షణగల నాయకునిగా 1987 నుంచి కాంగ్రెస్‌లో కొనసాగడం వల్లే 1999లో తనకు వైఎస్సార్ టిక్కెట్ ఇచ్చారన్నారు. 2009లో తనకు మంత్రి పదవిని కూడా ఇచ్చారని, కానీ ఆయన మూడు నెలలకే దుర్మరణం పాలవ్వడం తన రాజకీయ చరిత్రలో తీరని లోటన్నారు. తాను నమ్మిన రాజశేఖరరెడ్డి కుటుంబం కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించి, వైఎస్ జగన్ వెంట నడిచానని గుర్తు చేశారు. నెలలో 25 రోజులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలో పాల్గొనాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో రీజినల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించలేక ఆ పదవి నుంచి తప్పుకున్నానని స్పష్టం చేశారు.



సాధారణ బదిలీల్లో భాగంగా ఒంగోలు డీఎస్పీ బదిలీ అయి ఉండవచ్చన్నారు. తాను విలువలు గల రాజకీయాలు మాత్రమే చేస్తానని తెలిపారు.

తప్పు చేశామని నిరూపించాలి

తెలంగాణలో ఉంటున్న గోనె ప్రకాశరావుకు తనపై ఆరోపణలు గుప్పించాల్సిన అవసరం ఏమిటని బాలినేని ప్రశ్నించారు. తన గురించే కాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, భారతమ్మల గురించి కూడా దారుణంగా మాట్లాడటం బాధ కలిగించిందన్నారు. అమెరికా నుంచి కొంత మంది అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హవాలా, భూ కబ్జాలు, సినిమాల్లో పెట్టుబడులు, వందల కోట్ల ఆస్తులంటూ ఆరోపించడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేశామని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరొచ్చినా తన చేతనైన సాయం చేయడం కూడా నేరమన్నట్లు మాట్లాడటం బాధాకరం అన్నారు. ఈ సమావేశంలో బాలినేని ప్రణీత్ రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కటారి శంకర్, గంటా రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులూ.. మీ సంగతి తేలుస్తా

సాక్షి, రాజమహేంద్రవరం:/రామచంద్రపురం రూరల్/కడియం: 'పోలీసులూ మీ సంగతి తేలుస్తా' అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పోలీసులపై చిందులు తొక్కారు. శుక్రవారం ఆయన కోనసీమ జిల్లా వేగాయమ్మపేట, తూర్పు గోదావరి జిల్లా కడియం గ్రామాల్లో పంటలను పరిశీలించి, ప్రసంగించారు. చిట్‌ఫండ్ కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త ఆదిరెడ్డి వాసును రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే భవానీని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'టీడీపీ కార్యకర్తలు రైతులతో సమావేశం పెడితే అరెస్టు చేస్తున్నారు. పోలీసులూ జాగ్రత్తగా ఉండాలి. మేం అధికారంలోకి వస్తే ఎవరినీ వదలను. ఎక్కడున్నా పట్టుకొస్తా. మీ సంగతి తేలుస్తా. మీ ప్రతాపం చూపాల్సింది రైతులపై కాదు. బాబాయ్‌ని చంపిన వాళ్లని పట్టుకురావడంలో' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. మరోపక్క చిట్‌ఫండ్ కేసులో అరెస్టయిన వారితో ములాఖత్‌కు తనను అనుమతించిన రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజారావును ప్రశంసించారు. పోలీసులందరూ రాజారావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆదిరెడ్డిది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబమని, బాబాయ్‌ని చంపిన వాళ్లని కాపాడాలనుకునే కుటుంబం కాదని వ్యాఖ్యానించారు. ఆదిరెడ్డి కుటుంబంపై కక్షకట్టి కేసుల్లో ఇరికించారని ఆరోపించారు. వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే ఆదుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. అధికారులు, మంత్రులు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. తేమ, తరుగు, రవాణా, హమాలీల పేరుతో బస్తాకు రూ.300 నుంచి రూ.600 వరకు కోత వేస్తున్నారన్నారు. దెబ్బతిన్న పంటలను చూసేందుకు తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి వచ్చే ఓపిక సీఎంకు లేదని విమర్శించారు. బటన్ నొక్కడం, డబ్బులు బొక్కడం, బాబాయ్‌ను చంపినోళ్లను కాపాడటంతో బిజీ అయ్యారని ఆరోపించారు. పనలపై, కళ్లాల్లో ఉన్న ధాన్యం మొత్తాన్ని 72 గంటల్లో కొనాలని, వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు పరిహారమిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మంగళవారం నుంచి దశలవారీగా ఆందోళనలు చేపడతామన్నారు. శుక్రవారం తానే నిరసన దీక్షకు కూర్చుంటానన్నారు. బాబు పర్యటనలో రైతులెవరూ పాల్గొనకపోవడంతో పేలవంగా సాగింది.


తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బాబు

ధాన్యం తొక్కేశారు

బాబు పర్యటనతో తమకు నష్టం కలిగిందని కడియం రైతులు వాపోయారు. బాబుతో పాటు వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది, టీడీపీ నాయకులు ధాన్యం కుప్పలను తొక్కేయడంతో మరింత నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పరామర్శలో ఇలాంటి ఫ్లెక్సీలా?

రామచంద్రపురం నియోజకవర్గంలో బాబు పర్యటనలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. నష్టపోయిన రైతులను పరామర్శించినప్పుడు ఆ చిత్రాలు కాకుండా, చంద్రబాబు మార్కు విక్టరీ పోజుతో ఫ్లెక్సీలు పెట్టారు. వీటిని చూసి జనం ఇవేమి ఫ్లెక్సీలంటూ వ్యాఖ్యానించారు.

ఏనాడైనా సకాలంలో పరిహారం చెల్లించావా బాబూ?

- చంద్రబాబుకు రైతుల గురించి మాట్లాడే అర్హతే లేదు
- పండించిన ప్రతి గింజా కొనాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- తడిసిన, రంగు మారిన, మొలకలు వచ్చిన ధాన్యానికీ గిట్టుబాటు ధర
- ఆ మేరకు సీఎం జగన్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు
- బాబు బకాయి పెట్టిన పరిహారాన్నీ మా ప్రభుత్వం చెల్లించింది
- వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్

సాక్షి, అమరావతి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతన్నను ప్రభుత్వం ఆదుకుంటుందని, తడిసిన, రంగు మారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని సైతం గిట్టుబాటు ధరకు కొనాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ చెప్పారు. పంట నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని చెప్పారు. ఏ సీజన్లో జరిగిన నష్టానికి అదే సీజన్లో పరిహారం ఇస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్నది బాబేనని, బషీర్‌బాగ్‌లో రైతులను కాల్చి చంపిన ఘటనను ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ఆయనకు రైతుల గురించి మాట్లాడే అర్హతే లేదని అన్నారు. ఆయన అధికారంలో ఉండగా ఏనాడైనా సకాలంలో పరిహారం అందించారా అని ప్రశ్నించారు. ఏనాడైనా వర్షాలు కురుస్తుండగానే అధికారులు పంట నష్టం అంచనాలు వేశారా, వర్షం కురిసిన మరుసటిరోజే పరిహారాన్ని అందించారా అని నిలదీశారు. అసలు, బాబు హయాంలో పంట నష్టం జరిగిన రెండేళ్ల తర్వాతే పరిహారం చెల్లించారన్నారు. రైతులకు పరిహారాన్ని కూడా బాబు బకాయిలు పెట్టారని, దానినీ తమ ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రస్తుత వర్షాలు, పంటనష్టంపై సీఎం జగన్ సమీక్షలు చేస్తూనే ఉన్నారన్నారు. గోనె సంచుల నుంచి మిల్లర్లకు తరలింపు, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపు వరకు నిరంతరం పరిశీలిస్తున్నారని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 75 కిలోల బస్తా రూ.1,530కి కొంటున్నారని రైతులు చంద్రబాబుకే చెప్పడం గమనార్హమన్నారు.



బాబుదే దరిద్రపాదం

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కరువు ఎంతగా తాండవించిందో అందరికీ తెలుసన్నారు. కరువు పరిహారం ప్రకటించిన పాలన బాబుదేనని, ఆయనది దరిద్రపు పాదం అని అందరూ భయపడిన సంగతి తెలిసిందేనన్నారు. వైఎస్సార్, సీఎం జగన్ హయాంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తూ రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాజధాని ప్రాంతంలో పేదలకు స్థలాలివ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని తెలిపారు. డైవర్షన్ రాజకీయాల్లో బాబు బిజీ బిజీగా ఉన్నారని, ఆర్ 5 జోన్‌పై హైకోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే తంటాలు పడుతున్నారని చెప్పారు. లోకేశ్ కోసమే జూనియర్ ఎన్టీఆర్‌ను బాబు పక్కన పెట్టారని, పొరుగు రాష్ట్రం నుంచి రజనీకాంత్‌ను పిలిపించుకుని పొగిడించుకున్నారని తెలిపారు.



దోహా డైమండ్ లీగ్ మీట్: నీరజ్ చోప్రాకు అగ్రస్థానం... పారిస్ ఒలింపిక్స్‌కూ అర్హత

ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్ అథ్లెటిక్స్ మీట్ సిరీస్‌లో భాగంగా శుక్రవారం రాత్రి దోహా వేదికగా జరిగిన తొలి సిరీస్‌లో భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మెరిశాడు. ఎనిమిది మంది మేటి జావెలిన్ త్రోయర్లు పోటీపడిన ఈ మీట్‌లో నీరజ్ చోప్రా బల్లెంను 88.67 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని సంపాదించాడు. ఈ ప్రదర్శనతో నీరజ్ వచ్చే ఏడాది పారిస్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడలకు కూడా అర్హత సాధించాడు. జావెలిన్ ఈవెంట్‌లో పారిస్ ఒలింపిక్స్ అర్హత ప్రమాణం 85.50 మీటర్లు. నీరజ్ ఈ దూరాన్ని తొలి ప్రయత్నంలోనే నమోదు చేశాడు. ఆ తర్వాత నీరజ్ 86.04 మీటర్లు, 85.47 మీటర్లు, 84.47 మీటర్లు, 86.52 మీటర్లు నమోదు చేశాడు. ఐదో ప్రయత్నంలో నీరజ్ ఫౌల్ చేశాడు. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ పీటర్స్ అండర్సన్ (గ్రెనెడా: 85.88 మీటర్లు) రెండో స్థానంలో... జాకుబ్ వాడ్లెచ్ (చెక్ రిపబ్లిక్: 88.63 మీటర్లు) మూడో స్థానంలో నిలిచారు. ఇదే మీట్‌లో పురుషుల ట్రిపుల్ జంప్‌లో పోటీపడిన భారత అథ్లెట్ ఎల్డోజ్ పాల్ 15.84 మీటర్ల దూరం దూకి పదో స్థానంలో నిలిచాడు. డైమండ్ లీగ్‌లో మొత్తం 14 సిరీస్‌లు జరుగుతాయి. అనంతరం సెప్టెంబర్‌లో గ్రాండ్ ఫైనల్‌ను నిర్వహిస్తారు.

తిరుగులేని టైటాన్స్

- రాజస్తాన్‌పై ఏకపక్ష విజయం
- 9 వికెట్లతో చిత్తుగా ఓడిన రాయల్స్
- రాణించిన రషీద్, హార్దిక్ పాండ్యా



రషీద్, పాండ్యా

ఐపీఎల్ ప్రస్తుత సీజన్‌లో గురువారం వరకు జరిగిన 47 మ్యాచ్‌లలో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఏ జట్టూ కూడా 18 ఓవర్లలోపు ఆలౌట్ కాలేదు. కానీ శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ పేలవ ఆటతో మరో 13 బంతులు మిగిలి ఉండగానే కుప్పకూలింది. గుజరాత్ టైటాన్స్ కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు సొంతగడ్డపై నిలవలేకపోయిన రాయల్స్ భారీ ఓటమిని ఎదుర్కొంది. 119 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఏకంగా 37 బంతులు మిగిలి ఉండగానే ఛేదించిన గుజరాత్... గత మ్యాచ్‌లో తమ వేదికపై రాజస్తాన్ చేతిలో ఎదురైన ఓటమికి ఈ గెలుపుతో లెక్క సరి చేసేంది.

జైపూర్: డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో తమ అగ్రస్థానాన్ని మరింత పటిష్టపర్చుకుంది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ 9 వికెట్ల తేడాతో రాజస్తాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ 17.5 ఓవర్లలో 118 పరుగులకే ఆలౌటైంది. సంజూ సామ్సన్ (20 బంతుల్లో 30; 3 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రషీద్ ఖాన్ (3/14) ప్రత్యర్థిని దెబ్బ తీశాడు. అనంతరం గుజరాత్ 13.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు సాధించి గెలిచింది. వృద్ధిమాన్ సాహా (34 బంతుల్లో 41 నాటౌట్; 5 ఫోర్లు), హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 39 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) శుబ్‌మన్ గిల్ (35 బంతుల్లో 36; 6 ఫోర్లు) గెలిపించారు.

సమష్టి వైఫల్యం...

పాండ్యా తొలి ఓవర్లోనే బట్లర్ (8) వెనుదిరగ్గా... షమీ ఓవర్లో సిక్స్, ఫోర్‌తో జోరు ప్రదర్శించిన గత మ్యాచ్ హీరో యశస్వి జైస్వాల్ (14) దురదృష్టవశాత్తూ రనౌట్ కావడంతో జట్టు పతనం మొదలైంది. సామ్సన్ బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా ఆడిన షాట్‌ను అభినవ్ చక్కటి ఫీల్డింగ్‌తో ఆపగా, బంతిని అందుకున్న మోహిత్ నాన్‌స్ట్రయికింగ్ ఎండ్‌వైపు విసిరాడు. సింగిల్ కోసం ప్రయత్నించి జైస్వాల్ దూసుకురాగా, సామ్సన్ స్పందించలేదు. ఇద్దరూ ఒకేవైపు ఉండిపోగా, జైస్వాల్ వెనక్కి వెళ్లటంలో విఫలమయ్యాడు. టీమ్‌ను ఆదుకోవాల్సిన సామ్సన్ కూడా తర్వాతి ఓవర్లోనే అవుట్ కావడం రాయల్స్‌ను దెబ్బ తీసింది. ఆ తర్వాత ఏ ఒక్కరూ పట్టుదల ప్రదర్శించకపోవడంతో జట్టు కోలుకోలేకపోయింది.

అలవోకగా...

స్వల్ప లక్ష్యాన్ని గుజరాత్ ఆడుతూ పాడుతూ అందుకుంది. ఓపెనర్లు సాహా, గిల్ చకచకా పరుగులు సాధించడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 9 ఫోర్లతో 49 పరుగులకు చేరింది. తొలి వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యం తర్వాత ఎట్టకేలకు గిల్‌ను అవుట్ చేసి రాయల్స్ ఈ జోడీని విడదీసింది. జంపా ఓవర్లో పాండ్యా వరుస బంతుల్లో 6, 4, 6, 6 బాదడం ఇన్నింగ్స్‌లో హైలైట్‌గా నిలిచింది.

స్కోరు వివరాలు

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (రనౌట్) 14; బట్లర్ (సి) మోహిత్ (బి) పాండ్యా 8; సామ్సన్ (సి) పాండ్యా (బి) లిటిల్ 30; పడిక్కల్ (బి) నూర్ 12; అశ్విన్ (బి) రషీద్ 2; పరాగ్ (ఎల్బీ) (బి) రషీద్ 4; హెట్‌మైర్ (ఎల్బీ) (బి) రషీద్ 7; జురేల్ (ఎల్బీ) (బి) నూర్ 9; బౌల్ట్ (బి) షమీ 15; జంపా (రనౌట్) 7; సందీప్ శర్మ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (17.5 ఓవర్లలో ఆలౌట్) 118. వికెట్ల పతనం** : 1-11, 2-47, 3-60, 4-63, 5-69, 6-77, 7-87, 8-96, 9-112, 10-118. **బౌలింగ్:** షమీ 4-0-27-1, పాండ్యా 2-0-22-1, రషీద్ 4-0-14-3, లిటిల్ 4-0-24-1, నూర్ 3-0-25-2, మోహిత్ 0.5-0-5-0.

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (నాటౌట్) 41; గిల్ (స్టంప్డ్) సామ్సన్ (బి) చహల్ 36; పాండ్యా (నాటౌట్) 39; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (13.5 ఓవర్లలో వికెట్ నష్టానికి) 119. వికెట్ల పతనం:** 1-71. **బౌలింగ్:** బౌల్ట్ 3-0-28-0, సందీప్ శర్మ 3-0-19-0, జంపా 3-0-40-0, చహల్ 3.5-0-22-1, అశ్విన్ 1-0-8-0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	10	7	3	0	14	0.752
లక్నో	10	5	4	1	11	0.639
చెన్నై	10	5	4	1	11	0.329
రాజస్తాన్	10	5	5	0	10	0.448
బెంగళూరు	9	5	4	0	10	-0.030
ముంబై	9	5	4	0	10	-0.373
పంజాబ్	10	5	5	0	10	-0.472
కోల్‌కతా	10	4	6	0	8	-0.103
హైదరాబాద్	9	3	6	0	6	-0.540
ఢిల్లీ	9	3	6	0	6	-0.768

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

చెన్నై x ముంబై (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
ఢిల్లీ x బెంగళూరు (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ప్రిక్వార్టర్ ఫైనల్లో హుసాముద్దీన్, నవీన్



తాష్కెంట్: ప్రపంచ సీనియర్ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ బాక్సర్ హుసాముద్దీన్ (57 కేజీలు) వరుసగా రెండో విజయంతో ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. భారత్‌కే చెందిన నవీన్ కుమార్ (92 కేజీలు) కూడా ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకోగా... ఆశిష్ చౌధరీ (80 కేజీలు) రెండో రౌండ్‌లో నిష్క్రమించాడు. శుక్రవారం జరిగిన రెండో రౌండ్ బౌట్‌లలో హుసాముద్దీన్ 5-0తో లియు పింగ్ (చైనా)పై, నవీన్ 5-0తో జియోంగ్ జెమిన్ (దక్షిణ కొరియా)పై ఏకపక్ష విజయాలు సాధించారు. ఆశిష్ 2-5తో రెండుసార్లు ఒలింపిక్ చాంపియన్ అర్లెన్ లోపెజ్ (క్యూబా) చేతిలో ఓడిపోయాడు.

అర్జున్ పరాజయం





గుకేశ్

మాల్మో (స్వీడన్): టెపి సెగెమన్ ఓపెన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్, తెలంగాణ ప్లేయర్ ఇరిగేశి అర్జున్ తొలి ఓటమి చవిచూశాడు. శుక్రవారం జరిగిన రెండో రౌండ్‌లో వరంగల్ జిల్లాకు చెందిన 19 ఏళ్ల అర్జున్ తెల్ల పావులతో ఆడుతూ 57 ఎత్తుల్లో స్వీడన్ గ్రాండ్‌మాస్టర్ నిల్స్ గ్రాండెలియస్ చేతిలో పరాజయం పాలయ్యాడు. భారత్‌కే చెందిన మరో యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ వరుసగా రెండో విజయంతో రెండు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రెండో రౌండ్‌లో తమిళనాడుకు చెందిన గుకేశ్ 35 ఎత్తుల్లో విన్సెంట్ కీమెర్ (జర్మనీ)పై గెలుపొందాడు. భారత సంతతికి చెందిన అమెరికా గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా రెండో రౌండ్‌లో 43 ఎత్తుల్లో జోర్డెన్ వాన్ ఫోరీస్ట్ (నెదర్లాండ్స్)పై విజయం సాధించాడు.

మీరాబాయి చాను విఫలం



జింజూ (దక్షిణ కొరియా): ఆసియా సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను నిరాశపరిచింది. టోక్యో ఒలింపిక్స్‌లో రజత పతకం నెగ్గిన ఈ మణిపూర్ లిఫ్టర్ శుక్రవారం జరిగిన 49 కేజీల విభాగంలో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. మీరాబాయి మొత్తం 194 కేజీలు బరువెత్తింది. ఆమె స్నాచ్‌లో 85 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 109 కేజీలు బరువెత్తింది. క్లీన్ అండ్ జెర్క్‌లో మీరాబాయి చివరి రెండు ప్రయత్నాల నుంచి వైదొలిగింది. మీరాబాయి వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన 207 కేజీలుకాగా, ఆసియా చాంపియన్‌షిప్‌లో ఆమె 13 కేజీలు తక్కువ ఎత్తింది. జియాంగ్ హుయిహువా (చైనా; 207 కేజీలు) స్వర్ణం... హు జిహుయ్ (చైనా; 204 కేజీలు) రజతం... సెరోద్ చనా (థాయ్‌లాండ్; 200 కేజీలు) కాంస్య పతకం సాధించారు.

డబ్ల్యూటీసీ ఫైనల్‌కు కూడా...

గాయంతో కేఎల్ రాహుల్ దూరం



న్యూఢిల్లీ: భారత క్రికెటర్, ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ తొడ కండరాల గాయం కారణంగా రాబోయే కొన్ని నెలల పాటు క్రికెట్‌కు దూరం కానున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌తో పాటు వచ్చే నెలలో లండన్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ నుంచి కూడా రాహుల్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా అతనే నిర్ధారించాడు. సోమవారం లక్నోలో బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ రాహుల్ గాయపడ్డాడు. 'భారత జట్టుకు అందుబాటులో లేకపోవడం చాలా నిరాశగా ఉంది. దేశం తరఫున ఆడటమే నా మొదటి ప్రాధాన్యత. నా గాయానికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు చెప్పారు. వీలైనంత త్వరగా కోలుకునేందుకు ప్రయత్నిస్తా. బాధగా ఉన్నా ఆటకు దూరం కావడం తప్పడం లేదు' అని రాహుల్ పేర్కొన్నాడు. **ఐపీఎల్‌కు దూరమైన రాహుల్ స్థానంలో లక్నో సూపర్ జెయింట్స్ కర్నాటక బ్యాటర్ కరుణ్ నాయర్‌ను జట్టులోకి తీసుకుంది. గతంలో ఐదు వేర్వేరు జట్ల తరఫున ఐపీఎల్ ఆడిన నాయర్ 1496 పరుగులు చేశాడు.**

సౌరవ్ శుభారంభం



షికాగో: ప్రపంచ స్క్వాష్ చాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో భారత ప్లేయర్ సౌరవ్ ఘోషాల్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన తొలి రౌండ్‌లో సౌరవ్ 5-11, 11-6, 11-13, 11-6, 11-3తో యాయా ఎల్నావాస్నీ (ఈజిప్ట్)పై గెలిచాడు.

న్యాయ నిపుణులతో రెజ్లర్ల చర్చలు

కొనసాగుతున్న నిరసన



న్యూఢిల్లీ: పోలీసుల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురవుతున్నప్పటికీ భారత స్టార్ రెజ్లర్లు తమ నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు కావడం, సుప్రీంకోర్టులో కేసు విచారణ ముగియడం... ఢిల్లీ న్యాయపరిధిలో తేల్చుకోవాలన్న కోర్టు సూచనపై రెజ్లర్లు న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నారు. 'శుక్రవారం రెండు కమిటీలు ఏర్పాటు చేశాం. ఖాప్ పంచాయత్, రైతులు, మహిళా సంఘాలకు చెందిన 31 మంది సభ్యులున్న ఒక కమిటీ, తొమ్మిది మంది సభ్యులుగా ఉన్న మరో కమిటీని ఏర్పాటు చేశాం. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ నిజం వైపు నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ముగ్గురు రెజ్లర్లకే ఈ పోరాటం పరిమితం కాదు. హైకోర్టుకు వెళ్లి మళ్లీ మా పోరాటం మొదలుపెట్టే అవకాశాలున్నాయి' అని రెజ్లర్ బజరంగ్ పూనియా తెలిపాడు.

దర్యాప్తుతోనే వాస్తవాలు: క్రీడల మంత్రి ఠాకూర్

'రెజ్లర్ల డిమాండ్లన్నీ తీరుతాయి. ముందయితే ఢిల్లీ పోలీసుల దర్యాప్తు జరగనివ్వండి. దీనిపై సుప్రీం కోర్టు కూడా అదే చెప్పింది. విచారణలో పోలీసులు పాలకు పాలు, నీళ్లకు నీళ్లు తేటతెల్లం చేస్తే... న్యాయబద్ధంగా గట్టి చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది' అని కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు.

గంగూలీ ఏమన్నాడంటే...

భారత జట్టు మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ 'రెజ్లర్లు దేశానికెంతో చేశారు. అంతర్జాతీయ వేదికలపై పతకాలతో కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. వారి పోరాటం వాళ్లని చేసుకోనివ్వండి. ఈ వ్యవహారంపై నాకు పూర్తి వివరాలు తెలియదు. పత్రికల్లో చదివిందే! ఏదేమైనా ఈ వివాదం త్వరలోనే పరిష్కారం కావాలని ఆశిస్తున్నా' అని అన్నాడు.

సినిమా

నిజం కచ్చితంగా గెలుస్తుంది



నాగచైతన్య, కృతీ శెట్టి

'నిన్ను సీఎం సెక్యూరిటీకి అని పంపిస్తే.. నువ్వు ఆవిడ బండినే ఆపేస్తావా?' అనే డైలాగ్‌తో 'కస్టడీ' సినిమా ట్రైలర్ విడుదలైంది. నాగచైతన్య, కృతీ శెట్టి జంటగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన చిత్రం 'కస్టడీ'. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్‌ని శుక్రవారం విడుదల చేశారు. 'నిన్ను కోర్టుకి తీసుకెళ్లి అప్పగిస్తాను.. లేకపోతే ట్రై చేస్తూ చస్తాను', 'ఒక్కసారి న్యాయం పక్క నిలబడి చూడు.. నీ లైఫే మారిపోతుంది', 'నిజం గెలవడానికి లేట్ అవుతుంది.. కానీ కచ్చితంగా గెలుస్తుంది' (నాగచైతన్య), 'నువ్వు ఏం చేస్తావో నాకు తెలీదు కానీ ఎలాగైనా నన్ను తీసుకెళ్లు.. లేకపోతే నా చావు నేను చస్తా' (కృతీ శెట్టి) వంటి డైలాగులు ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ చిత్రంలో ప్రియమణి ముఖ్యమంత్రిగా, అరవింద్ స్వామి విలన్‌గా, శరత్ కుమార్ పోలీసాఫీసర్‌గా నటించారని ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: ఇళయరాజా, యువన్ శంకర్ రాజా, కెమెరా: ఎస్ఆర్ కతీర్, సమర్పణ: పవన్ కుమార్.

ముప్పై కోట్ల ఫైట్



సల్మాన్‌ఖాన్

'ఏక్తా టైగర్', 'టైగర్ జిందా హై' చిత్రాల తర్వాత 'టైగర్' ఫ్రాంచైజీలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'టైగర్ 3'. 'ఏక్తా టైగర్', 'టైగర్ జిందా హై' చిత్రాల్లో హీరో, హీరోయిన్లుగా నటించిన సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్‌లు 'టైగర్ 3'లోనూ జంటగా నటిస్తున్నారు. యాక్షన్ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు మనీష్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్ రాజ్ ఫిలింస్ పతాకంపై ఆదిత్యా చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రం కోసం ఈ నెల 8 నుంచి ముంబైలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేసింది యూనిట్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో షారుక్ ఖాన్ గెస్ట్‌గా కనిపిస్తారు. ఈ ఒక్క ఫైట్ కోసమే నిర్మాత ఆదిత్యా చోప్రా దాదాపు రూ. 30 కోట్లు కేటాయించారని, జైలు బ్యాక్‌డ్రాప్‌లో ఈ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుందని బాలీవుడ్ టాక్. 'టైగర్ 3' సినిమాను ఈ ఏడాదే రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

దేశం గర్వించే వీరుల కథ



శివ కార్తికేయన్, కమల్‌హాసన్

శివ కార్తికేయన్, సాయి పల్లవి జంటగా కొత్త సినిమా షురూ అయింది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'ఎస్‌కే 21' (శివకార్తికేయన్) అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని చెన్నైలో జరిగిన ఓ వేడుకలో ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శక-నిర్మాతలు మాట్లాడుతూ–''దేశభక్తి కథాంశంతో రూపొందుతున్న చిత్రం ఇది. 'మేజర్'లాంటి విజయవంతమైన చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టిన సోనీ పిక్చర్స్ మరోసారి దేశం గర్వించే వీరుల కథతో 'ఎస్‌కే 21'ని నిర్మిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్లలో శుక్రవారం ప్రారంభమైంది'' అన్నారు.

జూలైలో మహావీరుడు... శివ కార్తికేయన్ అదితీ శంకర్ జంటగా నటించిన తాజా చిత్రం 'మహావీరుడు'. తమిళంలో 'మహావీరన్' పేరుతో రూపొందింది. మడోన్ అశ్విన్ దర్శకత్వం వహించారు. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని జూలై 14న విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

బిచ్చగాడు బంధాలను గుర్తు చేసింది

\- ఆర్. నారాయణమూర్తి



విజయ్ కుమార్, ఫాతిమా, విజయ్ ఆంటోని, కావ్య, నారాయణమూర్తి, శ్రీనివాసరావు

''విజయ్ ఆంటోని నటించిన 'బిచ్చగాడు' చిత్రం అన్ని బంధాలను బాగా గుర్తుచేసింది. ఆ సినిమాకి సీక్వెల్‌గా ఇప్పుడు 'బిచ్చగాడు 2' కూడా అలాంటి సెంటిమెంట్‌తోనే వస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ సినిమాని ప్రేక్షకులు పెద్ద హిట్ చేయాలి'' అని ప్రముఖ నటుడు, దర్శక-నిర్మాత ఆర్. నారాయణమూర్తి అన్నారు. విజయ్ ఆంటోని హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'బిచ్చగాడు 2'. కావ్య థాపర్ హీరోయిన్. ఫాతిమా విజయ్ ఆంటోని నిర్మించిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 19న విడుదలవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో విజయ్ ఆంటోని మాట్లాడుతూ– ''మొదటి భాగంలో మదర్ సెంటిమెంట్ చూశారు.. రెండో భాగంలో సిస్టర్ సెంటిమెంట్ చూడబోతున్నారు'' అన్నారు. 'బిచ్చగాడు 2'ని తెలుగులో విడుదల చేస్తున్న ఉషా పిక్చర్స్ విజయ్ కుమార్ మాట్లాడుతూ– ''ఏపీ, తెలంగాణలో తొలిసారి డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాం'' అన్నారు. ''బిచ్చగాడు'ని తెలుగువారు ఎంతో ఆదరించారు. 'బిచ్చగాడు 2' అంతకంటే ఎక్కువగా మీకు నచ్చుతుంది'' అన్నారు ఫాతిమా. ''బిచ్చగాడు'ని తెలుగులో నేనే విడుదల చేశాను. ఆ సినిమా కంటే 'బిచ్చగాడు 2' ఇంకా పెద్ద హిట్ కావాలి'' అన్నారు నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు. నటుడు జాన్ విజయ్, తెలుగు అనువాద రచయిత భాష్య శ్రీ పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ ఆంటోని, కెమెరా: విజయ్ మిల్టన్, ఓం ప్రకాష్.

వినోదాల పరేషాన్



తిరువీర్, పావని

'మసూద' ఫేమ్ తిరువీర్ హీరోగా నటించిన చిత్రం 'పరేషాన్'. రూపక్ రోనాల్డ్‌సన్ దర్శకత్వం వహించారు. హీరో రానా దగ్గుబాటి సమర్పణలో వాల్తేర్ ప్రొడక్షన్స్‌పై సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈ సినిమాని జూన్ 2న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ''తెలంగాణలోని ఒక పల్లెటూరి నేపథ్యంలో సాగే చిత్రం 'పరేషాన్'. పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. ఇప్పటికే విడుదలైన మా సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది'' అని దర్శక-నిర్మాతలు అన్నారు. పావని కరణం, బన్నీ అభిరన్, సాయి ప్రసన్న, అర్జున్ కృష్ణ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: వాసు పెండమ్, సంగీతం: యశ్వంత్ నాగ్, లైన్ ప్రొడ్యూసర్: ప్రవీణ్ విన్సెంట్, అసోసియేట్ ప్రొడ్యూసర్స్: విశ్వదేవ్ రాచకొండ, హేమ రాళ్లపల్లి.

అంజనాద్రి కోసం సాహసాలు



తేజ సజ్జా

అంజనాద్రి కోసం అహర్నిశలు కష్టపడ్డారు తేజ సజ్జా. అంజనాద్రి రక్షణకు ఈ యువ హీరో ఎలాంటి సాహసాలు చేశాడు అనేది 'హను-మాన్' సినిమాలో చూడాలి. తేజ సజ్జా, అమృతా అయ్యర్ హీరో హీరోయిన్లుగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హను-మాన్'. చైతన్య సమర్పణలో కె. నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 12న రిలీజ్ కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడింది. 'అంజనాద్రి' అనే ఊహాత్మక ప్రదేశం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'హను-మాన్'. హనుమంతుని శక్తులను పొంది అంజనాద్రి కోసం కథానాయకుడు ఎలా పోరాడాడనేది చిత్రకథాంశం. ''హను-మాన్' టీజర్‌పై ప్రేక్షకులు చూపించిన ప్రేమ మా బాధ్యతను బాగా పెంచింది. గ్రాఫిక్స్ వర్క్స్ పెండింగ్ ఉండటం వల్ల ఈ సినిమా రిలీజ్‌ను వాయిదా వేస్తున్నాం. త్వరలో కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళం, ఇంగ్లిష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషలలో పాన్ వరల్డ్‌గా హను-మాన్ చిత్రం రిలీజ్ కానుంది. వినయ్ రాయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం: గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్, కెమెరా: శివేంద్ర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అస్రిన్ రెడ్డి.



అనుష్కా శర్మ

కాన్స్ కాలింగ్

బాలీవుడ్ నటి – నిర్మాత అనుష్కా శర్మకు కాన్స్ నుంచి కాల్ వచ్చిందని బాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. 76వ కాన్స్ చలన చిత్రోత్సవాలు ఈ నెల 16 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఈ చిత్రోత్సవాల్లో పాల్గొనవలసిందిగా జ్యూరీ నుంచి అనుష్కా శర్మకు ఆహ్వానం అందిందట. ఈ వేడుకల్లో 'టైటానిక్' ఫేమ్ హాలీవుడ్ నటి కేట్ విన్స్‌లెట్‌తో కలిసి కొందరు మహిళా విజేతలకు అవార్డులు అందిస్తారట అనుష్కా శర్మ. ఇక గతంలో ఐశ్వర్యా రాయ్, దీపికా పదుకోన్, సోనమ్ కపూర్, ఆలియా భట్ వంటి తారలు కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది తమన్నా, పూజా హెగ్డే వంటి తారలు కాన్స్ చిత్రోత్సవాల్లో మెరిశారు. ఈసారీ పలువురు నాయికలు అక్కడ సందడి చేసే చాన్స్ ఉంది.

దేశభక్తి నేపథ్యంలో...



డి.సురేశ్ బాబు, ధీన్ రాజ్

నీరోజ్ పుచ్చా, సోనమ్ టిండప్, సుభా రంజన్, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'భారతీయన్స్'. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రవాస భారతీయుడు డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించిన చిత్రం ఇది. 'ప్రేమించుకుందాం రా, కలిసుందాం రా' ఫేమ్ రచయిత ధీన్ రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను నిర్మాత డి. సురేష్‌బాబు రిలీజ్ చేసి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. ''ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే చిత్రమిది'' అన్నారు ధీన్ రాజ్. ఈ సినిమాకు సంగీతం: సత్య కశ్యప్, కపిల్‌కుమార్, కెమెరా: జయపాల్ రెడ్డి నిమ్మల.

కయ్యాలే...కయ్యాలే



దివ్యాంశ కౌశిక్

సిద్ధార్థ్, దివ్యాంశ కౌశిక్ జంటగా నటించిన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టక్కర్'. కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 26న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రం నుంచి 'కయ్యాలే...కయ్యాలే' అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ను ఇటీవల చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. నివాస్ కె. ప్రసన్న సంగీత సారథ్యంలో కృష్ణకాంత్ లిరిక్స్ అందించిన ఈ పాటను నిరంజన్ రామనన్ ఆలపించారు. ఈ సినిమాకు సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మయాంక్.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.

INTRODUCING MG COMET EV

THE NO-NONSENSE CAR



INTRODUCTORY PRICE STARTS AT ₹ 7 98 000*

BIG INSIDE, COMPACT OUTSIDE.



- **230 km** on a Single Charge**
- **₹519*/month** Charging Cost
- **Prismatic Cell Battery** with IP67 Rating
- **Automatic**



Floating Twin Display with Wireless Android Auto and Apple CarPlay***



i-SMART~ with 55+ Connected Car Features and Digital Key Sharing***

- ABS+EBD
- DUAL FRONT AIRBAGS
- ISOFIX CHILD SEAT ANCHORS
- TYRE PRESSURE MONITORING SYSTEM

15+ Standard Safety Features

COMET EV e-SHIELD

- 3 YEARS OR 1 LAKH KM WARRANTY^
- 3 YEARS ROAD SIDE ASSISTANCE
- 3 FREE LABOUR SERVICES^^
- 8 YEARS OR 1.2 LAKH KM WARRANTY ON BATTERY PACK

3-60 PLAN"**

Assured buy back value of 60% for 3 years at an attractive price.

CHARGING SOLUTIONS

Complementary 3.3 kW home charging box installation

MG will take care of all your charging needs.^^^



VISIT YOUR NEAREST MG SHOWROOM FOR THE MG COMET EV EXPERIENCE.
CALL 1800 100 6464 OR VISIT WWW.MGMOTOR.CO.IN

Terms and Conditions Apply. *Ex-Showroom price for base variant. **The range figure is based on internal test at ARAI under standard test conditions. Actual performance figures may differ in conditions other than test conditions. #Running cost calculated over 1000 km per month as applicable in Delhi NCR. ***Top variant features. ~i-Smart services are complementary for 1 year with the purchase of a new MG that hosts the i-smart technology. The services are activated on the date of delivery and validity period of services will commence from such date. 2GB Data/Month free for 1 year from date of delivery. After the consumption of 2GB within a month customer needs to recharge to continue data related services. ^The warranty on 12V battery and tyres is valid for 1 year. ^^For first 3 scheduled services. ""Contact your nearest MG dealer for specific package details. ^^^This includes: the charging box, feasibility of the site, cabling at the location up to 100m, installation and demo of the charging box done through vendors ECB and Allianz. Any kind of civil work is not included (wall construction, underground work etc.).

SOUTH: ANDHRA PRADESH: Guntur: MG Guntur (+919100069569) Nellore: MG Nellore (+919912916666) Rajahmundry: MG Rajahmundry (+917337559869) Tirupati: MG Tirupati (+919912916666) Vijayawada: MG Vijayawada (+919100068969) Vizag: MG Vizag (18001232748) | KARNATAKA: Belgaum: MG Belgaum (+919686689132) Bengaluru: MG Bengaluru Central (+919611600055), MG Bengaluru Chord Road (+919611600055), MG Bengaluru Electronic City (+919611600055), MG Bengaluru JP Nagar (+919611600055), MG Bengaluru Kalyan Nagar (+919611600055), MG Bengaluru ORR (+919611600055) Gulbarga: MG Gulbarga (+919606020518) Hassan: MG Hassan (+917227800880) Hubli: MG Hubli (+919364008122) Mangalore: MG Mangalore (+919770400055) Mysuru: MG Mysuru (+917227800880) Shimoga: MG Shimoga (+918758885454) Udupi: MG Udupi (+919770400055) | KERALA: Alleppey: MG Alleppey (+9189437 11111) Calicut: MG Calicut (+9189437 11111) Kannur: MG Kannur (+917593820351) Kochi: MG Kochi (+9189437 11111) Kollam: MG Kollam (+919567866647) Kottayam: MG Kottayam (+9189437 11111) Malappuram: MG Malappuram (+9189437 11111) Palakkad: MG Palakkad (+918943711111) Thrissur: MG Thrissur (+918943711111) Trivandrum: MG Trivandrum (+918606977039) | TAMIL NADU: Ambattur: MG Ambattur (+918585944994) Chennai: MG Chennai Anna Salai (+918585920900), MG Chennai OMR (+918447130606), MG Chennai Studio Z (Velachery) (+919811994070) Coimbatore: MG Coimbatore (+917995550009) Erode: MG Erode (+917995550009) Hosur: MG Hosur (+918585957080) Madurai: MG Madurai (+917995550009) Puducherry: MG Puducherry (+918447170202) Salem: MG Salem (+917995550009) Thanjavur: MG Thanjavur (+917995550009) Trichy: MG Trichy (+917995550009) Vellore: MG Vellore (+918447277227) TELANGANA: Hyderabad: MG Hyderabad Banjara Hills (+917799935258), MG Hyderabad Gachibowli (+917799935258), MG Hyderabad Kondapur (+917799935258), MG Hyderabad Kukatpally (+917799935258), MG Hyderabad LB Nagar (+918096154444) Karimnagar: MG Karimnagar (+919154843124) Khammam: MG Khammam (+919154843124) Mahbubnagar: MG Mahbubnagar (+919154843124) Nizamabad: MG Nizamabad (+919154843124) Warangal: MG Warangal (+919154843124)

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

శనివారం । 6 । మే । 2023



చిన్నారిని మింగేసిన డ్రెయిన్

స్నేహితులతో కలిసి నీటిలో కాగితం పడవలు వదులుతూ ఆడుకుంటున్న చిన్నారిని అవుట్ ఫాల్ డ్రెయిన్ మింగేసింది. విజయవాడ నాలుగో డివిజన్‌లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. -IIలో▸



దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు

అకాల వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న ధాన్యాన్ని రైస్ మిల్లర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి ఎం.గిరిజాశంకర్ తెలిపారు. -IIలో▸



ఇంద్రగిరికి భక్తిహారం

ఇంద్రకీలాద్రి: పౌర్ణమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ శుక్రవారం నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు పల్లకీలో ఆసీనులై విహరించారు.

న్యూస్‌రీల్

ఇబ్రహీంపట్నంలో ఈసీ నీలం సాహ్ని పర్యటన



ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.సుహాసిని, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, ఎంపీడీవో రామకృష్ణ నాయక్‌తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల పాలనా విధానం తెలుసుకున్నారు. ఎంపీపీ కార్యాలయం, గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పథకాలు, అభివృద్ధిపై ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు. ఔట్ పేషెంట్ వైద్య సేవలు, ల్యాబ్ సదుపాయం, కుటుంబ నియంత్రణపై ఆరాతీశారు. ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందుతున్న సేవలు తెలుసుకున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి, డాక్టర్ సుధాప్రసూజా, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శభాష్ తనూష



విజయవాడ స్పోర్ట్స్: రోలర్ స్కేటింగ్ జాతీయ పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించిన ఏలేవు తనూషను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా అభినందించారు. పోలీస్ కమిషనరేట్‌లో సీపీ రాణాను తనూష, ఆమె తల్లిదండ్రులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆరేళ్ల వయసున్న తనూష ఇటీవల చండీగఢ్‌లో జరిగిన జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిందని సీపీ రాణా అన్నారు. 5–7 వయసు కేటగిరీ రింక్–3, రింక్–2 విభాగాల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రెండు గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిందన్నారు.

సీఎం కప్ పోటీల్లో జిల్లాకు 14 పతకాలు



విజయవాడ స్పోర్ట్స్: సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఈ నెల ఒకటో తేదీన తిరుపతిలో ప్రారంభమైన ఈ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లా నుంచి పలు క్రీడాంశాల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు 14 పతకాలను కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్ఏ అజీజ్ అభినందించారు.

పేదలకు టెలి మెడిసిన్ సేవలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల ద్వారా స్పెషలిస్టు వైద్యులతో వెబ్ కన్సల్టేషన్(టెలి మెడిసిన్) ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆయా సెంటర్‌లలో అందుతున్న సేవలను పరిశీలించేందుకు శుక్రవారం ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ పరిధిలోని మూలపాడు సచివాలయం–1 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సెంటర్‌లో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వెబ్ కన్సల్టేషన్ ద్వారా స్పెషలిస్టు వైద్యుల సేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మధుమేహంతో బాధపడుతున్న రోగికి సంబంధిత ప్రత్యేక వైద్య నిపుణులు వెబ్ కన్సల్టేషన్ ద్వారా చికిత్స ఇవ్వడాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సచివాలయం పరిధిలో నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించారు. ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. డీపీఎంఓ డాక్టర్ నవీన్, వైద్యాధికారి డాక్టర్ సుధా ప్రసూజ పాల్గొన్నారు.

గ్రహణం వీడె.. ఇక గృహయోగమే

- అడ్డంకులను ఎదుర్కొని ముందుకెళ్లిన ప్రభుత్వం
- హైకోర్టు ఆదేశాలతో విజయవాడలో 20,589మందికి లబ్ధి
- వారం పది రోజుల్లో పట్టాల పంపిణీకి ఏర్పాట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు, ప్రజాసంఘాలు

అమరావతిలో ఇళ్ల స్థలాలకు లైన్ క్లియర్



అమరావతి ప్రాంతంలో లే అవుట్ వద్ద పత్రాలను పరిశీలిస్తున్న జేసీ సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్

సాక్షి ప్రతినిధి, విజయవాడ : సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకూడదనే టీడీపీ కుట్రకు తెర పడింది. విజయవాడ నగర పరిధిలోని 20,589 మందికి ఇంటి పట్టాల పంపిణీకి మార్గం సుగమం అయ్యింది. సొంతింటి స్థలం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న పేదలకు హైకోర్టు తీర్పు ఆనందదాయకమైంది. సామాజిక అసమతుల్యత అంటూ పేదలు అమరావతిలో నివసించే అవకాశం లేదని దుర్మార్గంగా వ్యవహరించిన టీడీపీ నాయకులకు తగిన బుద్ధి చెప్పేలా కోర్టు తీర్పు ఉందని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్–5 జోన్లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు లైన్ క్లియర్ కావడంతో, త్వరలో ఇంటి పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సీఆర్డీఏ పరిధిలో లే అవుట్లను సర్వే చేసేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి మందడం, కురగల్లు, నిడమర్రు, ప్రాంతాల్లోని 569.46 ఎకరాల భూమిలో 11 లే అవుట్లు వేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని లే అవుట్లను శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా జేసీ పి. సంపత్‌కుమార్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితిసింగ్ ఇతర అధికారులు పర్యటించారు.

ప్రత్యేక బృందాలు..

పేదలకు త్వరితగతిన ఇంటి పట్టాలు పంపిణీ చేసేందుకు వీలుగా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా లే అవుట్లలో పెగ్ మార్కింగ్ చేసి ప్లాట్లకు స్టోన్ మార్కింగ్ చేసేందుకు వీలుగా 74 ప్రత్యేక బృందాలను నియమించారు. లే అవుట్ల అభివృద్ధి కోసం మరో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే సీఆర్డీఏ పరిధిలో ప్లాట్ల అభివృద్ధికి టెండర్లు పిలిచారు. రూ.46కోట్ల విలువైన పనులను ఆరు ప్యాకేజీలుగా విభజించారు. అక్కడ భూమిని అభివృద్ధి చేసి, మే నెల మూడో వారం నాటి కల్లా ప్లాట్లు మార్కింగ్ చేసి, స్టోన్ ప్లాంటేషన్ చేసే ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రణాళిక రచించారు.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలు..

నియోజకవర్గం	లబ్ధిదారులు
విజయవాడ సెంట్రల్	6,654
విజయవాడ తూర్పు	6,975
విజయవాడ పశ్చిమ	6,960
మొత్తం	20,589

పట్టాల పంపిణీకి ఏర్పాట్లు..



సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈనెల మూడో వారంలో పట్టాలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. నగర పరిధిలో 20,589 పేదలకు ఇంటి స్థలాలు ఇస్తున్నాం. దీనికి సంబంధించి పట్టాల ప్రింటింగ్ ప్రక్రియ పూర్తయ్యింది. పట్టాలపైన అధికారుల సంతకాలు సైతం సిద్ధం చేసి ఉంచాం. లే అవుట్ల అభివృద్ధి, ప్లాట్ల మార్కింగ్ కోసం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం.

– ఢిల్లీరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

కోర్టు తీర్పు సంతోషదాయకం..

అమరావతిలో పేదలు ఉండకూడదని చెప్పటం దారుణం. అక్కడ ఎవరైనా నివసించవచ్చని కోర్టు తీర్పు ఇవ్వటం సంతోషంగా ఉంది. మాకు అక్కడ స్థలం కేటాయించారని వలంటీర్ చెప్పారు. రెండేళ్ల తర్వాత ప్రభుత్వం కేటాయించిన విధంగా మాకు స్థలం రావటం సంతోషాన్నిస్తోంది.

– జి. లక్ష్మీరాజ్యం, లబ్ధిదారు, మల్లికార్జునపేట, విజయవాడ

సీఎం చిత్తశుద్ధికి నిదర్శనం..



ఈ తీర్పు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధికి, చక్కని పరిపాలన దక్షతకు అద్దం పడుతుంది. పేదలకు అమరావతి ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తే దానిని చంద్రబాబునాయుడు వ్యతిరేకించి అడ్డుకోవటానికి న్యాయస్థానాల్లో కేసులు వేయించారు. ఆయనకు న్యాయస్థానం తీర్పు కనువిప్పు కలిగించాలి. నగరంలోని పేదలు 25 వేల మందికి అమరావతిలో ఇళ్లు కేటాయించారు.

– వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

తీర్పుతో సామాజిక న్యాయం..



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అద్భుతమైన విధానాలతో రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేసేందుకు పాటుపడుతోంది. ఆ క్రమంలోనే పేదలు సైతం అమరావతి ప్రాంతంలో నివాసించాలనే ఇళ్లను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. దానిని అడ్డుకోవటానికి ప్రయత్నించిన శక్తులకు న్యాయస్థానం తన తీర్పు ద్వారా చక్కని గుణపాఠాన్ని చెప్పింది.

– నరహరిశెట్టి శ్రీహరి, అధ్యక్షుడు, జాతీయ కాపు సమాఖ్య

ఇది ప్రజా విజయం



అమరావతి ప్రాంతంలో కనీసం 35 శాతం పేదలకు ఇళ్లు ఇవ్వాలి. పేదల అభ్యున్నతిని సహించలేని టీడీపీ ప్రభుత్వం ఇలాంటివి బుట్టదాఖలు చేసి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టింది. సామాజిక సమతుల్యతకు వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉంది. ఇది ప్రజల విజయం. ఈ ప్రాంతంలో పేదలకు ఇళ్లు ఇవ్వటం ద్వారా 45వేల మంది పేదలకు లబ్ధిచేకూరుతుంది.

– దేవినేని అవినాష్, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, విజయవాడ తూర్పు నియోజకవర్గం

ఈ తీర్పు చెంపపెట్టు..



టీడీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వటానికి ఒప్పుకోలేదు.. కానీ జోన్ల పేరుతో కార్పొరేట్, విదేశీ సంస్థలకు తక్కువ ధరలకు భూములను కేటాయించింది. రాజధాని ప్రాంతంలో పేదలకు భూములు కేటాయించాలని నిబంధనలు ఉన్నా వాటిని ఖాతరు చేయకుండా జోన్లు ఏర్పాటు చేసింది. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన తీర్పు టీడీపీకి చెంపపెట్టు.

– డాక్టర్ ఎస్. మారేష్, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం

వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్), కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో వేసవి క్రీడా ఉచిత శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. పాఠశాల ఆవరణలో జరిగే ఈ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయుడు కేవీ ప్రేమ్‌సాగర్, న్యాయవాది కోనేరు రాజేష్ ప్రారంభించారు. జూన్ 4వ తేదీ వరకు జరిగే ఈ శిబిరంలో బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, సెపక్‌తక్రా, బాక్సింగ్ క్రీడాంశాల్లో ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఏఎన్‌యూ దూరవిద్య పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది మార్చి నెలలో నిర్వహించిన ఎంఏ తెలుగు, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్‌వర్క్, జర్నలిజం, ఎంహెచ్‌ఆర్‌ఎం, ఎమ్మెస్సీ బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, మాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్స్ అండ్ న్యూట్రీషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఎంకాం, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, ఎంబీఏ ఎల్ఎల్ఎం కోర్సుల పరీక్ష ఫలితాలను శుక్రవారం వీసీ ఆచార్య పి.రాజశేఖర్ విడుదల చేశారు. ఫలితాలను www.anucde.info వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు. జవాబుపత్రాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 19 ఆఖరు తేదీగా నిర్ణయించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, పరీక్షల కో–ఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్, డెప్యూటీ రిజిస్ట్రార్ జైనులాబ్దీన్, శివరామకృష్ణ, వలీ తదితరులు పాల్గొన్నారు.

అద్భుత మేధ.. ఆవిష్కరణల ప్రభ

- ఇన్‌స్పైర్ మనాక్‌లో ఎన్టీఆర్ జిల్లా విద్యార్థుల సత్తా
- జాతీయ స్థాయికి నాలుగు ప్రాజెక్టులు

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): సరికొత్త ఆవిష్కరణలతో పాఠశాల విద్యార్థులు దూసుకుపోతున్నారు. తమలోని నైపుణ్యాలతో వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. సూక్ష్మ పరిశీలనతో గృహావసరాల నుంచి సామాజిక అవసరాల వరకు ఏయే వస్తువులు అవసరమో వాటిని వినూత్నంగా రూపొందిస్తున్నారు. విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించడం ద్వారా వారిని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నిపుణులుగా తయారు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నో వేషన్ ఫెడరేషన్(ఎన్ఐఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ పేరిట పోటీలు నిర్వహిస్తున్నాయి. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు మెరిశారు.

జాతీయ స్థాయికి ఇలా..

ఇన్‌స్పైర్ మనాక్ అవార్డ్స్ ప్రోగ్రాంలో భాగంగా 2021–22 సంవత్సరంలో ఎన్ఐఎఫ్ ద్వారా జిల్లా తరఫున 165 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల నుంచి 14 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గత నెల ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో నాలుగు ప్రాజెక్ట్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. జూన్ నెలలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. జాతీయ స్థాయిలో 60 ప్రాజెక్టులను ఎంపిక చేసి అవి తయారు చేసిన విద్యార్థులకు పేటెంట్ హక్కు కల్పిస్తుంది. ఉత్తమ ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులు తమ ప్రతిభను మరింత పెంచుకునేందుకు వీలుగా సైంటిస్టులతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేస్తారు. జాతీయ స్థాయికి ఎంపికైన నాలుగు ప్రాజెక్టుల గురించి ఇప్పుడు చూద్దాం..

ప్రాజెక్ట్ పేరు: సెల్ఫ్ టాయిలెట్ క్లీనర్

విద్యార్థి వివరాలు: నిర్భయ్ అంజన్, 9వ తరగతి, ఎస్టీబీటీఎం హైస్కూల్



పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేసేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. టాయిలెట్ బేసిన్‌ను శుభ్రం చేసేందుకు దీనిని సులభంగా ఆపరేట్ చేయవచ్చు. వాటర్ కొట్టడం, కెమికల్ కలపడం అన్ని పనులు సెల్ఫ్ టాయిటెంట్ క్లీనర్ చేసుకుంటుంది. దీని పనిభారం తగ్గుతుంది. సులభతరం అవుతుంది.

ప్రాజెక్ట్ పేరు: ఫిజియో స్టడీ చైర్

విద్యార్థి వివరాలు: ఆర్. సాయి ప్రణవి, 9వ తరగతి, కేంద్రీయ విద్యాలయ–2, విజయవాడ



విద్యార్థులు చైర్‌లో కూర్చొని చదువుకునే సమయంలో నడుమునొప్పి, వెన్నునొప్పి రకరకాల ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఫిజియో స్టడీ చైర్ విద్యార్థులకు ఒత్తిడి, కంటిచూపు, వెన్నునొప్పి మొదలైనవి లేకుండా సహాయపడుతుంది. ఎక్కువ సమయం చదివే విద్యార్థులు.. స్ట్రెచబుల్ బ్యాక్ రెస్ట్‌ని ఉపయోగించి విశ్రాంతి తీసుకోవచ్చు.

ప్రాజెక్టు పేరు: మల్టీపర్పస్ చైర్

విద్యార్థి వివరాలు: వై.హేమ వైష్ణవి, 7వ తరగతి, చైత్ర ఇంగ్లిష్ మీడియం స్కూల్, పటమట, విజయవాడ



దీనిని కుర్చీగాను, నిచ్చెనగాను ఉపయోగించవచ్చు. స్థలాభావం ఉన్న చోట నేల స్థలాన్ని ఆదా చేయడంలో కుర్చీ చాలా సహాయకారిగా ఉంటుంది. ఇది చేరుకోలేని ఎత్తులను త్వరగా, సమర్థంగా యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. చిన్న స్థలంలో కూడా దాని నిర్మాణాన్ని మార్చడం ద్వారా సర్దుబాటు చేయవచ్చు.



ప్రాజెక్టు పేరు: మెన్యూర్ స్ప్రే ట్రాలీ

విద్యార్థి వివరాలు: వి. వెంకట కౌశిక్, 10వ తరగతి, జిల్లా పరిషత్ స్కూల్, వత్సవాయి

రైతులు పంట పొలాలకు అవసరమైన ఎరువులు అందిస్తుంటారు. ఆ సమయంలో బరువైన బస్తాలు మోసుకెళ్లి ఎరువులు చల్లుతూ ఉంటారు. అలా చల్లిన ఎరువులు చాలా వరకు వృథా అవుతుంటాయి. కొన్ని మొక్కలకు సక్రమంగా అందవు. ఈ మెన్యూర్ స్ప్రే ట్రాలీతో బరువులు మోసే అవసరం ఉండదు. దీనివల్ల మొక్కలకు సమానంగా మందు అందుతుంది. వృథాను నివారిస్తుంది.

జాతీయ స్థాయిలో రాణించాలి..



జిల్లా నుంచి జాతీయ స్థాయికి 4 ప్రాజెక్టులు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. జాతీయ స్థాయిలోనూ విద్యార్థులు రాణించాలి. ప్రాజెక్టులకు మెరుగులు దిద్ది ప్రాజెక్టులు ఎంపికయ్యేలా గైడ్ టీచర్లు తీర్చిదిద్దాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో జిల్లాకు పేరుతేవాలి.

– సీవీ రేణుక, డీఈఓ, ఎన్టీఆర్ జిల్లా

విద్యార్థులకు పూర్తి సహకారం



జాతీయ స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేలా విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తున్నాం. గైడ్ టీచర్స్ బాగా కో ఆపరేట్ చేస్తున్నారు. జాతీయ స్థాయిలోనూ జిల్లా విద్యార్థులు సత్తా చాటుతారు.

– మైనం హుస్సేన్, ఎన్టీఆర్ జిల్లా సైన్స్ అధికారి

పేదింట పెళ్లి సందడి



చెక్కును అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు. చిత్రంలో ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు

- లాంఛనంగా వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా ప్రారంభం
- ఎన్టీఆర్ జిల్లాలో 383 జంటలకు రూ. 3.13 కోట్లు పంపిణీ
- లబ్ధిదారులకు చెక్కును అందజేసిన కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బాల్య వివాహాలను నివారించి బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా అమలు చేస్తోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. పేద వర్గాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులు వారిని ఉన్నత చదువులు చదివించి గౌరవప్రదంగా వివాహాలు జరిపించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. జనవరి నుంచి మార్చి 2023 మొదటి త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన వధూవరులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాల ద్వారా శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఆర్థిక సహాయాన్ని వారి ఖాతాలలో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఢిల్లీరావు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం జిల్లాకు చెందిన 383 మంది వధూవరులకు రూ. 3.13 కోట్లు ఆర్థిక సహాయపు చెక్‌ను అందజేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకే..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆపివేస్తున్నారన్నారు. వారికి బాల్య వివాహాలు జరిపిస్తున్నారన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలను నివారించేందుకు ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీ తోఫా ద్వారా ఆర్థిక చేయూతనందిస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఈ పథకం అమలు జరుగుతోందన్నారు. జిల్లాలో 383 మంది లబ్ధిదారుల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన వారు 169 మంది, మైనార్టీలు 53 మంది, ఎస్సీలు 130, ఎస్టీలు 24, విభిన్న ప్రతిభావంతులు 7 జంటలు ఉన్నారన్నారు. ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా ఇంటర్‌మీడియెట్ వరకు సహాయన్ని అందిస్తోందన్నారు. జగనన్న విద్య దీవెన, జగనన్న వసతి దీవెన ద్వారా ఉన్నత విద్యకు తోడ్పాటు ఇస్తోందన్నారు. వీటితో పాటు కల్యాణమస్తుతో కుటుంబంగా స్థిరపడే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వివక్ష లేకుండా..

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తోందన్నారు. వివాహమైన వారు 30 రోజుల్లోగా పథకానికి దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి కల్యాణమస్తు, షాదీ తోఫా మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర పాలక సంస్థ డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు బండి పుణ్యశీల, ఎం. శివరామకృష్ణ, పెదపాటి అమ్మాజి, టి. శ్రీకాంత్, కె. గీతాంజలిదేవి, ద్వామా పీడీ జె.సునీత, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక ఆసరా..



వైఎస్సార్ కల్యాణమస్తు పథకం ద్వారా పొందిన ఆర్థిక సాయం మా కుటుంబానికి ఆర్థిక ఆసరాగా ఉపయోగపడుతుంది. పదో తరగతి వరకు చదువుకొని టీవీ మెకానిక్‌గా పనిచేస్తున్నాను. పేద కుటుంబం నుంచి వచ్చిన మాకు ఈ ఆర్థిక సాయం ఎంతో తోడ్పాటును అందిస్తుంది. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– సంగెద్ద నాగరాజు, వెంకటనాగలక్ష్మి, రామవరపుమోడి, బంటుమిల్లి మండలం

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం..



వైఎస్సార్ కల్యాణమస్తు – వైఎస్సార్ షాదీ తోఫా పథకం ద్వారా ఆర్థిక సాయం అందించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం. గుడివాడ మునిసిపాలిటీలో డ్రైవర్‌గా తాత్కాలికంగా పనిచేస్తున్నాను. ఈ ఆర్థికసాయంతో జీవన విధానాన్ని మెరుగుపరుచుకుంటాం.

– షేక్ ఫరీద్, ఎండీ ముబాషారున్నీసా, నిజాంపేట, గుడివాడ

క్లుప్తంగా

నేడు టెన్నిస్ బాల్ క్రికెట్ జిల్లా జూనియర్ జట్ల ఎంపిక

కంకిపాడు(పెనమలూరు): ఉమ్మడి కృష్ణాజిల్లా టెన్నిస్ క్రికెట్ అండర్–17 జూనియర్ జట్ల ఎంపిక పోటీలు మండలంలోని ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో శనివారం జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నంద్యాల జిల్లా చాగలమర్రిలో రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా స్థాయి జట్ల ఎంపిక స్థానికంగా నిర్వహిస్తామని వివరించారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రం లేదా పదో తరగతి మార్కుల జాబితాతో ఎంపిక ప్రాంగణానికి రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 88977 34354 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

15 నుంచి మిర్చి యార్డుకు వేసవి సెలవులు

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు ఈనెల 15 నుంచి జూన్ నెల 11వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించినట్లు యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకరరెడ్డి, యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డిలు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. మిర్చి యార్డు దిగుమతి, ఎగుమతి షాపుల కార్మిక సంఘం, దిగుమతి వ్యాపారుల సంఘం సూచనలు, అభ్యర్థనల మేరకు వేసవి సీజనులో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఎప్పటిలాగ ఈ ఏడాది కూడా వేసవి సెలవులు ప్రకటించామని పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ వరకు మిర్చి బస్తాలను యార్డులోకి అనుమతిస్తారని పేర్కొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు. చిత్రంలో ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వరలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు

కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలను స్థాపించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని అధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేలకోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బందరు పోర్టు నిర్మాణం, ఫిషింగ్ హార్బర్‌కు అనుబంధంగా ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పేందుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైన వాతావరణాన్ని జిల్లాలో కల్పించాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. ముఖ్యంగా స్థలాల కేటాయింపు, మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు నెలకొల్పడానికి జిల్లాలో 3,677 దరఖాస్తులు రాగా 3,558 ఆమోదం పొందాయని వివరించారు. 113 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించామని, మరో ఆరు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పరిధిలో ఐదు దరఖాస్తులు, కర్మాగారాల శాఖ పరిధిలో ఒకటి పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం ద్వారా 220 దరఖాస్తులు రాగా 106 యూనిట్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ గొరిపర్తి వరలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకట్రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.సీతారాం, కార్మికశాఖ డెప్యూటీ కమిషనర్ శ్రీమన్నారాయణ, డీపీఓ నాగేశ్వరనాయక్, ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.భాస్కరరావు, వాణిజ్య పన్నుల శాఖ అధికారి వి.వెంకటేశ్వరరావు, పర్యావరణ సహాయ ఇంజినీర్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్‌లో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉపాధి ఆధారిత కోర్సులను యువత సద్వినియోగం చేసుకుని జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అధికార భాషాసంఘం అధ్యక్షుడు పి.విజయబాబు సూచించారు. మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం షార్ట్‌హ్యాండ్ అండ్ ఫారిన్ ల్యాంగ్వేజెస్ కోర్సుల ప్రారంభోత్సవం జరిగింది. విజయబాబు ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలానుగుణంగా డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించి సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సర్టిఫికెట్ కోర్సుల వల్ల త్వరగా ఉపాధి లభిస్తుందన్నారు. రిసోర్స్ పర్సన్ రమణబాబు షార్ట్‌హ్యాండ్ కోర్సుల వల్ల ఉపయోగాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. తమ వద్ద సర్టిఫికెట్ కోర్సులు పూర్తిచేసిన ఎంతో మంది విద్యార్థులు ఉపాధి పొందారని గుర్తు చేశారు. తాము ఎప్పటికప్పుడు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సర్టిఫికెట్ కోర్సులు నడుపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.ఎల్.సి.దేవి, ఎ.రోజలిండ్, డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని మింగేసిన అవుట్‌ఫాల్ డ్రెయిన్

- కాగితం పడవలతో ఆడుకుంటూ నీటిలో పడిన బాలుడు
- బాలుడి ఆచూకీ కోసం మూడున్నర గంటలపాటు గాలింపు
- భారతీనగర్ వద్ద బాలుడి మృతదేహం వెలికితీత
- ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చిన మేయర్



అభిరామ్ (ఫైల్)



బాలుడి తల్లి నూకరత్నంను పరామర్శిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్



అభిరామ్ మృతితో రోదిస్తున్న కుటుంబ సభ్యులు



బాలుడి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలిస్తూ..

ఆటోనగర్(విజయవాడ తూర్పు): స్నేహితులతో కలిసి నీటిలో కాగితం పడవలు వదులుతూ కేరింతలు కొట్టిన చిన్నారిని చూసి విధి పగబట్టిందో ఏమో డ్రెయిన్‌లో ముంచి ప్రాణాలను బలిగొంది. తల్లిదండ్రులకు నూరేళ్లకు సరిపడా కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన విజయవాడ నాలుగో డివిజన్, సీటీఓ కాలనీలో ఎన్ఏసీ కల్యాణ మండపం వెనుక శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తూర్పు గోదావరి జిల్లా శ్రీరామవరం గ్రామానికి చెందిన టేకు వీరబాబు, నూకరత్నం దంపతులు బతుకుదెరువు కోసం ఇద్దరు కుమారులతో నగరానికి వలస వచ్చారు. సీటీఓ కాలనీలో ఎన్ఏసీ కల్యాణ మండపం వెనుక నివసిస్తున్నారు. పెద్దకుమారుడు (6) కల్యాణ మండపం వెంబడి ఉన్న అవుట్‌ఫాల్ డ్రెయిన్‌లో శుక్రవారం మధ్యాహ్నం స్నేహితులతో కలసి కాగితం పడవలను మురుగునీటిలో వదులుతూ ఆడుకున్నారు. పడవలను నీటిలో వదిలే క్రమంలో అభిరామ్ కాలుజారి డ్రెయిన్‌లో పడ్డాడు. తోటిపిల్లలు వెంటనే అభిరామ్ డ్రెయిన్‌లో పడిన విషయాన్ని అతని తల్లిదండ్రులకు చెప్పారు. దీంతో వీరబాబు, నూకరత్నం దంపతులు ఆందోళనతో డ్రెయిన్ వద్దకు ఒక్క పరుగున వచ్చారు. స్థానికులు డ్రెయిన్‌లో బాలుడి కోసం గాలింపు చేపట్టారు. డ్రెయిన్‌లో బాలుడి గల్లంతు సమాచారం తెలుసుకున్న పటమట పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అభిరామ్ కోసం జల్లెడపట్టారు. మురుగు ప్రవాహం ఉధృతంగా ఉండటంతో చిన్నారి ఆచూకీ లభించలేదు. మూడున్నర గంటల గాలింపు అనంతరం భారతీనగర్ టవర్ లైన్‌లో డ్రెయిన్‌లో బాలుడి మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలుడి మృతితో వీరబాబు, నూకరత్నం దంపతులు భోరున విలపించారు. పటమట సీఐ కాశీవిశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేయర్

స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌లో బాలుడు గల్లంతైన విషయం తెలుసుకున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పలువురు అధికారులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బాలుడి ఆచూకీ కోసం క్రేన్, భారీ యంత్రాలను తెప్పించారు. బాలుడు మృతిచెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించిన తల్లి నూకరత్నం, తండ్రి వీరబాబును ఓదార్చారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం

నిబంధనల ప్రకారం స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌లను మూసేయటానికి లేదు. వర్షం వచ్చినప్పుడు, డీసిల్టింగ్‌కు ఇబ్బందులు తలెత్తుతాయని వాటిని మూసేయడం లేదు. ఈ డ్రెయిన్ మూడు అడుగుల లోతే ఉన్నా ప్రమాద సమయంలో మురుగు ప్రవాహం ఉధృతంగా ఉంది. ఈ డ్రెయిన్‌లపై ఉన్నత స్థాయిలో సమీక్షించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం. బాధిత కుటుంబానికి నగరపాలక సంస్థ అండగా ఉంటుంది. ఇకపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగరపాలక సంస్థ కమిషనర్

దేవినేని ట్రస్ట్ ద్వారా రూ.50 వేల సాయం

డ్రెయిన్‌లో బాలుడు గల్లంతైన సమాచారాన్ని అమెరికా పర్యటనలో ఉన్న వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలుసుకొని సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీశారు. బాలుడి కోసం గాలించేందుకు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. అభిరామ్ మృతిచెందడంతో అతని కుటుంబానికి దేవినేని నెహ్రూ ట్రస్ట్ ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కడియాల బుచ్చిబాబు, గల్లారవి, వర, చందు, కొరివి చైతన్య, గల్లా పద్మావతి సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since : 2001) అధరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

REAL ESTATE

FLAT FOR SALE

■ శివపార్వతి ప్రెస్టేజ్ ఎస్టేట్స్ పంటకాలువ రోడ్డు ఆనుకొని తులసీనగర్‌లో 2000, 2200 Sft గల East & North ఫేస్ Land Owner ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94908 72459

■ బందరురోడ్డు, టైమ్ హాస్పిటల్ వెనుక, వరలక్ష్మీ పురంలో న్యూ 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. కానూరు నవత రోడ్డు, వినాయక్ నగర్‌లో న్యూ 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 94407 70992, 63006 61266

■ Gated community East Facing Luxury 3BHK 2050 Sq.ft Flat for sale in SLV Amaravati Grand. Call : 96767 15522

■ Premium 3BHK Flats for sale. Ready to Move 2300 Sq.ft E.W.N Facing flats available, near Vikas School Rd, Ballem Vari Street. Cont : 92810 16248

■ 2 & 3 Bed Room flats for sale. Price 3600/- Per Sft. G+4 Apartments Near Pipula Road Junction, Ambapuram, Singh Nagar, Vijayawada. Ph : 94922 50021, 99594 71959

PLOT FOR SALE

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 93906 65999

■ 180 & 550 గజాలు వెస్ట్ ఫేస్ 13800/- గజం, SBI సెంటర్‌కి 1 కి.మీ. దూరంలో వికాస్ కాలేజి రోడ్ నున్న, విజయవాడ. సంప్ర.: 8971062957, 7670940371

COMPLEX FOR SALE

■ విజయవాడ, గవర్నర్‌పేట, అన్నపూర్ణ థియేటర్ బ్యాక్‌సైడ్, NTR కాంప్లెక్స్ ఎదురు రోడ్లో 186 గం॥ ఈస్ట్‌ఫేస్, G+3 కమర్షియల్ కాంప్లెక్స్, న్యూ బిల్డింగ్ మొత్తంగా లేదా 1, 2, 3 ఫ్లోర్‌పైగా గాని అమ్మబడును ✆ 98663 55572

TO-LET COMMERCIAL

■ విజయవాడ, పాయకాపురం, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర చికిత్సా హాస్పిటల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1250 S.ft., గోడౌన్, 2 BHK (1250 S.ft) ఆఫీస్ అద్దెకు కలదు ✆ 89785 52432

■ 2 BHK ఇండిపెండెంట్ ఫ్లాట్ ఆఫీసు / కమర్షియల్ / గోడౌన్‌కు అద్దెకు కలదు. సెంటినీ హాస్పిటల్ లయోలా కాలేజి దగ్గర, విజయవాడ. ✆ 70132 95446

■ Rent for Show Rooms గుడివాడ, బందర్ రోడ్ ఆటోనగర్, మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ ప్రక్కన షోరూమ్స్ అద్దెకు కలవు. వివరములకు : నిర్మలా ఇండస్ట్రీస్, గుడివాడ. ✆ 94403 37208

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర ✆ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

ASTROLOGY

■ తాళపత్రములు చూసి మీ బొటన వేలిముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు, మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. విజయవాడ. ఫీజు 1000/- ✆ 83176 84903, 98943 44159

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

WANTED

■ VJA ఆటోనగర్‌లో ప్రముఖ కంపెనీకి పికింగ్ & ప్యాకింగ్ బాయ్స్ (హెల్పర్స్) కావలెను. జీతం : 11000 + ESI + PF. టైమ్ : 9 am - 7 pm ఆదివారం సెలవు ✆ 88855 58892

■ ఆటోనగర్ బస్టాండ్ సమీపంలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, జీ: 12000, 50 సం॥లోపు వారు సంప్ర : ✆ 95020 64738

■ పేరొందిన సెక్యూరిటీ కంపెనీకి తాడిగడప ప్రాంతంలో సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ : 12 గం॥లు, జీతం:13000+4 వీక్లీ ఆఫ్‌లు + PF+ESI సంప్ర ✆ 96408 42023

■ సెక్యూరిటీ గార్డ్స్ & వార్డ్ బాయ్స్ : విజయవాడ, భారతినగర్, బందర్‌రోడ్డు, మొగల్‌రాజపురం & రామవరప్పాడులో పనిచేయుటకు కావలెను. ✆ 93982 32899, 79817 83436

■ Telephone Operator Inter (P/F)-3 Female, Office Assistant Inter Pass-3 Female, Office Assistant B.Tech, P/F-2,M/F ✆ 94 90 66 66 56

■ ప్రసాదంపాడు, ఎనికేపాడులో గల ఆఫీసు నందు 12 గంటల డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు 45 సం॥లోపు 10th పాస్ ✆: 93970 32323

■ ELIM School, Bapunagar, Nuzivd, Quality Education with reasonable Fee Admissions are open, needed agents for campaigning ✆ 95159 01692

■ Req : Qual Teachers to Teach Lower Classes, Eng, Sci, Maths, F/T, 7th to 10th P.S., Social, Hindi, P/T, Sri Satya Sai (EM) School, Yanamala Kuduru, VJA ✆ 99498 93883

■ విజయవాడలోని ఆఫీస్ నందు అనుభవం లేని / 2 సం॥రాలు అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవాన్ని బట్టి జీతము ఇవ్వబడును. ✆ 70361 73015

■ Qualified & English Fluency Teacher for All subjects both Primary & Higher. Spoken English, Drawing & P.E.T. S.T.R.E.M. High School, VJA-1 ✆ 92926 59508

■ Wanted Drivers For Dost Vehicle for Vijayawada Local Contact Modern Food Products Phase-III, Plot no -31 Auto Nagar Vijayawada Contact 9848650567

■ Wanted Teachers: An English Medium School at Pamarru (Near Vuyyuru) Krishna Dt requires Experienced Teachers to Teach English & Social, Maths & Science for Higher Classes, & To teach All Subjects for Primary Classes* PET Also required. Contact immediately to 99487 54447

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్, రిసెప్షనిస్ట్ (F), టెలీకాలర్స్ (F), ఆఫీస్ సర్వెంట్ కావలెను. ✆ 70132 95446, 70329 36436

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 83413 71684

■ హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమం తూర్పుగోదావరి, విడదవోలు, ఉండ్రాజవరంలో జీతం పై పనిచేయుట సేవ భావం గల వంట చేయువారు, సహాయకులు, వార్డెన్లు, ఆయాలు, డ్రైవర్, కార్యనిర్వాహకులు కావలెను. సంప్రదించండి. 94409 42148, 6281704979

■ సర్వే (గ్యాస్) చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూం+ఫుడ్ ఫ్రీ. జీతం : 10K-15K, రూములో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9989984872, ఐది కన్సల్టెన్సీ కాదు.

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 8074612837.

■ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+టిఫిన్+రూమ్ వసతి కలదు. ఫోన్ : 9490165188

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16K-18K. విజయవాడ ఫోన్: 9640528899 / 9640648899

■ VIP's ఇంట్లో పేషెంట్స్ చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ. Hyd. Ph: 7995984445

■ Looking PHP Developers with 1-2 years of Experience and PHP Trainers in Vijayawada Contact 9177345872

ప్రైవేటు ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ అలోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలుపై శుక్రవారం తన కార్యాలయం నుంచి వైద్యాధికారులు, జిల్లాస్థాయి సలహా కమిటీ సభ్యులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. జిల్లాలో 385 ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు, 162 క్లినిక్‌లు, 203 ల్యాబ్‌లు యాక్ట్ కింద నమోదయ్యాయని తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ద్వారా 47 ప్రైవేటు ఆస్పత్రులు ఎంప్యానల్ చేసుకున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అలోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబిలిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం నమోదైన ప్రైవేటు ఆస్పత్రులు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యాక్టు సమర్థవంతగా అమలు చేయడానికి ఏర్పాటైన సలహా కమిటీ ప్రైవేట్ ఆస్పత్రులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో వసతి సౌకర్యం, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, సహాయక సిబ్బంది వివరాలు, ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు, వైద్య పరికరాలు, ఆస్పత్రి ఆర్థిక పరిస్థితి వంటి వివరాలతో స్టాంప్ పేపర్ డిక్లరేషన్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ వివరాలను పొందుపరిచి ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేటు ఆస్పత్రులు రోగులకు అందించే వైద్య సేవలకు సంబంధించి ఫీజు వివరాలు, వైద్యుల పేర్లు, వైద్య సేవల్లో అర్హతలను సూచిస్తూ డిస్‌ప్లే బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో పారదర్శక వైద్య సేవలు అందించేలా కమిటీ కృషి చేయాలన్నారు. ఎం.సుహాసిని, డాక్టర్ నళినీదేవి, అప్నా అధ్యక్షుడు డాక్టర్ హనుమయ్య, కార్యదర్శి దినేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సూర్యానారాయణ, కమిటీ సభ్యులు ఫ్రాన్సిస్ తంబి, నందిగం జోషిబాబు, మస్తానమ్మ పాల్గొన్నారు.

ఆటోల్లో మర్చిపోయిన బ్యాగుల ఆచూకీ అరగంటలో లభ్యం

విజయవాడ స్పోర్ట్స్: వేర్వేరు ప్రయాణికులు వేర్వేరు ఆటోల్లో మర్చిపోయిన బ్యాగుల ఆచూకీని కమాండ్ కంట్రోల్ పోలీసులు అర గంట వ్యవధిలోనే గుర్తించారు. రామవరప్పాడురింగ్ నుంచి బెంజిసర్కిల్‌కు ఆటోలో ప్రయాణించిన ఓ యువతి తన బ్యాగ్‌ను ఆటోలోనే మర్చిపోయి దిగేసింది. కొద్ది సేపటి తరువాత తన బ్యాగు విషయం గుర్తుకొచ్చి అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్‌లకు చెప్పింది. గవర్నర్‌పేటలోనూ ఇదే తరహాలో ఓ మహిళ తన బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయి సమీపంలోని పోలీసులను ఆశ్రయించింది. ఈ రెండు ప్రాంతాల్లో విధుల్లో ఉన్న పోలీసులు ఇచ్చిన సమాచారంతో కమాండ్ కంట్రోల్ రూం పోలీసులు రంగంలోకి దిగారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండు బ్యాగు లను కేవలం అరగంట వ్యవధిలోనే గుర్తించి బాధితులకు అప్పగించారు.

దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుకు చర్యలు

ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి గిరిజాశంకర్



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్, జేసీ సంపత్ కుమార్

రామవరప్పాడు(గన్నవరం): అకాల వర్షాలకు దెబ్బతిన్న ధాన్యాన్ని రైస్ మిల్లర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ ఎం.గిరిజాశంకర్ భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి దెబ్బతిన్న ధాన్యం, జొన్నల రాసులను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తదితర అధికారులతో కలిసి గిరిజాశంకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడ రూరల్ మండలంలోని నున్న, పాతపాడు, కండ్రిక, గూడవల్లి గ్రామాల్లో రైతులు వరి పంట కోసి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించే తరుణంలో 9,018 క్వింటాళ్ల ధాన్యం వర్షాలకు తడిసి దెబ్బతిందన్నారు. పంట దెబ్బతిన్న విషయం ప్రభుత్వం దృష్టికి రాగానే క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవా లని పౌర సరఫరా అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. జిల్లాలో 400 టన్నుల జొన్నలు వర్షానికి తడిసి దెబ్బతిన్నట్లు అంచనా వేశామన్నారు. దెబ్బతిన్న జొన్నలను కొనుగోలు చేసేలా మార్క్‌ఫెడ్ అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక అధికారి

జేసీ సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలుకు పౌర సరఫరా శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తున్నామన్నారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ కోమలి పద్మ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.నాగమణమ్మ, ఏడీ వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారులు రఘురామ్, రంగనాథ్‌బాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు యర్కారెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

ఎన్టీఆర్ జిల్లాలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని, దెబ్బతిన్న జొన్నలను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జిల్లా ప్రత్యేక అధికారి, స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్‌కు తెలిపారు. జిల్లాలో దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాయలంలో గిరిజాశంకర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామం వద్ద అకాల వర్షాలకు తడిసి దెబ్బతిన్న ధాన్యం కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు చేసేలా జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు

విజయవాడ స్పోర్ట్స్: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ విజయవాడ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ ఎస్.రజని శుక్రవారం తీర్పు చెప్పారు. విజయవాడ వాంబేకాలనీకి చెందిన 15 ఏళ్ల బాలిక తల్లిదండ్రులతో కలిసి నివసిస్తోంది. అదే ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల భూపతి జయరాజు అలియాస్ వాసుదేవరావు అలియాస్ భూమా బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఆమె ఇంట్లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలిసి ప్రశ్నించిన బాలిక తండ్రిని నిందితుడు బ్లేడుతో బెదిరించాడు. 2020 అక్టోబర్ 16వ తేదీన జరిగిన ఈ ఘటనపై నున్న పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఘటన అనంతరం తప్పించుకు తిరుగుతున్న నిందితుడు జయరాజును రెండు రోజుల తరువాత వాంబేకాలనీలోని డిస్నీలాండ్ గేటు వద్ద పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.నాగిరెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. ఆరుగురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు జయరాజుకు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.16 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితుడు చెల్లించిన జరిమానాలో రూ.12 వేలు, ప్రభుత్వం తరఫున మరో రూ.50 వేలను బాధితురాలికి పరిహారంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

ప్రేయసికి పెళ్లి కుదిరిందని యువకుడి ఆత్మహత్య

పెనమలూరు: తాను ప్రేమించిన యువతికి పెళ్లి కుదరటంతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై పెనమలూరు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.కిషోర్‌బాబు కథనం మేరకు.. బిహార్ రాష్ట్రం మాలిక్‌పుర గ్రామానికి చెందిన సన్నిదేవ్‌లాల్‌కుమార్ (23) ఆరేళ్లుగా కానూరు జేఆర్‌డీ టాటా ఎస్టేట్‌లోని ఓ ప్లాస్టిక్ కంపెనీలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. అతను తన స్వగ్రామంలో ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఆమెకు పెళ్లి కుదిరిందన్న సమాచారం తెలుసుకున్న సన్నిదేవ్‌లాల్‌కుమార్ తాను పని చేస్తున్న కంపెనీలో గురువారం ప్లాస్టిక్ తాడుతో ఉరేసుకుని మృతి చెందాడు. అయితే ఈ సమాచారం ఆలస్యంగా పోలీసులకు శుక్రవారం అందింది. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాని పోస్టుమార్టంనకు తరలించారు.



సన్నిదేవ్‌లాల్‌కుమార్ మృతదేహం

క్లుప్తంగా

పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు

గుణదల (విజయవాడ తూర్పు): ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కడియాల బుచ్చిబాబు అన్నారు. 5వ డివిజన్ పరిధిలోని క్రీస్తురాజపురం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొరివి చైతన్య, బచ్చు మురళి, సొంగా రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు. 5వ డివిజన్ కు చెందిన మార్తమ్మ అనే మహిళ కు జీవనోపాధి నిమిత్తం దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15 వేల రూపాయల ఖరీదు చేసే తోపుడు బండిని పంపిణీ చేశారు.

ఫార్మసీ కళాశాలలో స్వచ్ఛ భారత్

లబ్బీపేట(విజయవాడతూర్పు):నగరంలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు పీకడంతో పాటు, చెత్తను సేకరించి తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.సునీత మాట్లాడుతూ మన చుట్టు పక్కల ఉన్న పర్యావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జె. సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు చంద్రబాబు తీరని ద్రోహం

లబ్బీపేట(విజయవాడతూర్పు): తాను అధికారంలో ఉండగా ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు తీరని ద్రోహం చేశారని ముస్లిం డెవలప్‌మెంట్ సొసైటీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం అన్నారు. ముస్లింల ద్రోహిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారన్నారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదన్నారు. విదేశీ విద్య, షాదీ తోఫా పేరుతో మోసం చేశారన్నారు. కానీ నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలతో పాటు ముస్లింలకు విదేశీ విద్య పథకం వర్తింప చేయడంతో పాటు, షాదీతోఫాను విడుదల చేశారన్నారు.

బుద్ధుని మార్గం అనుసరణీయం


సిద్ధార్థ జంక్షన్‌లోని బుద్ధుని విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు):ప్రజలు సుఖసంతోషాలతో జీవించడానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ చెప్పారు. బుద్ధపౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం సిద్ధార్థజంక్షన్‌లోని బుద్ధుడి విగ్రహానికి నివాళులర్పించారు. జల్లి విల్సన్ మాట్లాడుతూ వేలాది సంవత్సరాల క్రితమే మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను అభ్యుదయం వైపునకు బుద్ధుడు మలుపు తిప్పాడన్నారు. బుట్టి రాయప్ప, ఎస్.వెంకట సుబ్బయ్య, ఆర్.పిచ్చయ్య, పేరయ్య, ఆనందరావు, చిన్నప్ప, రాజు, జి.ప్రసాద్, రాము. నారాయణ, గుప్తా, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ పూర్ణిమ ప్రపంచ పండుగ

బుద్ధపూర్ణిమ ప్రపంచ పండుగ అని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు చెప్పారు. స్థానిక మధుచౌక్‌లోని బౌద్ధ గుహల దగ్గర ఏపీ ప్రొఫెషనల్స్ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం బుద్ధపూర్ణిమ వేడుకలు జరిగాయి. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ బుద్ధ భగవానుడి ధమ్మచక్రం...బౌద్ధ మతం ప్రపంచంలోనే మొదటి ప్రపంచ మతమన్నారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవీ ప్రసాద్, ఫోరం సభ్యులు రాము, నేతి మహేశ్వరరావు, ఝాన్సీ, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నోటి క్యాన్సర్‌ను గుర్తించడంపై శిక్షణ


నోటి క్యాన్సర్‌ను గుర్తించడంపై ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు):నోటి క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించడంపై గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లలో పనిచేసే మిడ్ లెవల్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రామా బయోటెక్ వారి సౌజన్యంతో విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆధునిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరికరమైన ఓరోస్కోప్ ఉపయోగించి క్యాన్సర్ నిర్ధారించడంపై అవగాహన కలిగించారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ నోటి క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించేందుకు ఓరోస్కోప్ పరికరం ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణుల్లో నోటి క్యాన్సర్‌ను నిర్ధారించేందుకు దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్‌లో స్క్రీనింగ్ చేస్తున్నందుకు వారికి శిక్షణ అవసరం ఉందన్నారు. రామా బయోటెక్‌కు చెందిన డాక్టర్ రామరాజు, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజాజీ, నేషనల్ హెల్త్ మిషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్, కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ, ఎండోడాంటిక్స్ విభాగాధిపతి డాక్టర్ మురళీమోహన్, ఓరల్ మెడిసిన్ , రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ అనురాధ, డాక్టర్ మేరీ సుజాత, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సువర్ణ, డాక్టర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

లబ్బీపేట(విజయవాడతూర్పు):ప్రజాశక్తినగర్ రత్నమాంబ వీధిలోని మురళీకృష్ణ కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ టీవీ మురళీకృష్ణ తెలిపారు. తమ ఆస్పత్రి రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ, ఆప్తమాలజీ (కంటి వైద్యం) ఉచిత కన్సల్టేషన్‌తో పాటు, షుగర్‌కు సంబంధించి ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్, హెచ్‌బీఎ1సీ నిర్ధారణ పరీక్షలు, సీబీపీ, లిపిడ్ ప్రొఫైల్, లివర్, కిడ్నీ ప్రొఫైల్, ఇసీజీ, 2డీ ఎకో వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి రాయితీపై మందులు అందచేస్తామన్నారు. కంటి వైద్య పరీక్షలు డాక్టర్ సి. త్రివేణి నిర్వహిస్తుందని, జనరల్ మెడిసిన్ పరీక్షలు తాను చేయనున్నట్లు డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత వైద్య పరీక్షలు ప్రారంభంకానున్నట్లు చెప్పారు.

భవిష్యత్తుకు దిక్సూచి ఎడ్యుకేషనల్ ఎక్స్‌పో


ఎడ్యుకేషన్ ఎక్స్‌ఫోను ప్రారంభిస్తున్న కత్తిరావన్, ఇతర ప్రతినిధులు

లబ్బీపేట(విజయవాడతూర్పు):ఎడ్యుకేషనల్ ఎక్స్‌పోలు విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచీ లాంటివని విద్యావేత్త కత్తిరావన్ అన్నారు. చెన్నైకు చెందిన ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఎడ్యుకేషనల్ ఎక్స్‌పో శుక్రవారం ప్రారంభమైంది. ఈ ఎక్స్‌పోలో 25 స్టాల్స్ ఏర్పాటు చేయగా, దేశంలోని అనేక విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆయా విద్యా సంస్థల్లో సీటు పొందడం ఎలా, ఫీజుల వివరాలు వంటి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఎస్ఆర్ఎం చెన్నై రామాపురం క్యాంపస్ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ కథిరవన్, టర్న్‌కీ ఈవెంట్స్ సీఈఓ రాధాకృష్ణ, ఐఆర్ఎంఎస్ ఫౌండర్ సీఈఓ రాజా తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్లలో వ్యర్థాలు తొలగించాలి

కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట: డ్రెయిన్లలో మురుగునీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు తొలగించాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని 56 వ డివిజన్ పాతరాజరాజేశ్వరిపేటలో జె.పి.అపార్ట్‌మెంట్, 57 వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట తదితర ప్రాంతాల్లో కమిషనర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రధాన అంతర్గత రోడ్లలో కొనసాగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. 56 వ డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు, చీఫ్ ఇంజినీర్ యం. ప్రభాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, ఇతర అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి ఉచిత శిక్షణ

లబ్బీపేట(విజయవాడతూర్పు):వేసవి సెలవుల్లో విద్యార్థినులు, మహిళలకు శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న శిక్షణలో భాగంగా బ్యూటీషియన్ కోర్సు, మెహిందీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, టై అండ్ డై, పాట్ పెయింటింగ్, క్యాన్వాస్ పెయింటింగ్, 3డి పెయింటింగ్, ఐషన్ ఆర్ట్, మౌల్డ్ ఇట్ వర్క్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

రేపు నవ్వుల దినోత్సవం

లబ్బీపేట(విజయవాడతూర్పు):ఏటా మే మొదటి ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా నవ్వుల దినోత్సవం జరుపుకుంటారని విజయవాడ లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకులు తొండెపు హనుమంతరావు తెలిపారు. ఈ ఏడాది మే 7న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నవ్వుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

బాలుడి మృతిపై టీడీపీ విమర్శలు సిగ్గుచేటు

పటమట(విజయవాడతూర్పు): బాలుడి మృతిపై టీడీపీ నాయకులు చేస్తున్న విమర్శలు సిగ్గుచేటని డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. డ్రెయినేజీ మరమ్మతులు జరుగుతున్న సమయంలో ఆరేళ్ల బాలుడు ఆటలాడుకుంటు ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమని చెప్పారు. ఈ ఘటనపై టీడీపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడం హేయమైన చర్యని తెలిపారు. బాలుడి చావును రాజకీయ లబ్ధికి వాడుకోవాలి అనుకోవడం దుర్మార్గమని చెప్పారు. ఘటన గురించి తెలియగానే హుటాహుటిన చేరుకుని అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టామన్నారు.

కార్పొరేషన్ తరఫున తగు నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీ యువజన విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కొరివి చైతన్య మాట్లాడుతూ శవ రాజకీయాలు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వాళ్ల అధినేతను ఆదర్శంగా తీసుకొన్నారన్నారు. టీడీపీ హయాంలో నగరాభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు.

మేజిక్‌తో పిల్లల్లో ఆత్మవిశ్వాసం


శిక్షణ ప్రారంభిస్తున్న రిటైర్డ్ ప్రిన్సిపల్ రామరాజు, ఇంద్రజాలికుడు క్రాంతికార్

కృష్ణలంక(విజయవాడతూర్పు):పిల్లలు మూఢ నమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకునేందుకు, మంచి అలవాట్లు నేర్చుకోవడానికి మేజిక్ శిక్షణ ఉపయోగపడుతుందని లయోలా కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ ఎస్.పి.రామరాజు అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో అమరావతి బాలోత్సవ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ ఇంద్రజాలికుడు క్రాంతికార్ పర్యవేక్షణలో 10 రోజుల ఉచిత మేజిక్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మేజిక్ నేర్చుకోవడం ద్వారా సృజనాత్మక పెరుగుతుందని తెలిపారు. బాలోత్సవ్ ప్రధాన కార్యదర్శి ఆర్.కొండలరావు మాట్లాడుతూ ప్రశ్న పిల్లవాని అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. మేజిక్ శిక్షణ కార్యక్రమం నిర్వాహకుడు చంద్రశేఖర్, బాలోత్సవం బాధ్యులు యూ.వి.రామరాజు, క్రాంతికిరణ్, రవీంద్ర, ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
695	187
61,054	18,069

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (శుక్ర రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	12,210	▲ 224
డోజోన్స్	33,580	▲ 453
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,778	▲ 76
డాక్స్	15,961	▲ 227
షాంఘై	3,334	▽ 16
నికాయ్ (మంగళవారం ముగింపు)	29,158	▲ 35

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

బులియన్ రూ.లలో (ముంబై)	
బంగారం (99.9 గ్రాములు)	
61,923	▲ 277
బంగారం (99.5 గ్రాములు)	
61,979	▲ 279
వెండి (కిలో)	
76,794	▲ 330

మనీ లాండరింగ్ పరిధిలోకి సీఏలు

- పీఎంఎల్‌ఏ కిందికి కాస్ట్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలు
- అయిదు రకాల ఆర్థిక లావాదేవీలకు వర్తింపు
- కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

న్యూఢిల్లీ: నల్ల ధనం చలామణీ, మనీ లాండరింగ్ కార్యకలాపాలను నిరోధించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన కేంద్రం ఆ దిశగా మరో కీలక చర్య తీసుకుంది. బ్లాక్ మనీ చలామణీకి ఆస్కారం ఉండే అయిదు రకాల ఆర్థిక లావాదేవీలను, వాటిని క్లయింట్ల తరఫున నిర్వహించే చార్టర్డ్ అకౌంటెంట్లు, కాస్ట్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలను మనీ–లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) పరిధిలోకి చేర్చింది. దీంతో ఇకపై సదరు లావాదేవీలను నిర్వహించే సీఏలు, సీఎస్‌లు కూడా విచారణ ఎదుర్కొనాల్సి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మే 3న నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థిరాస్తుల కొనుగోలు, విక్రయం; క్లయింట్ల డబ్బు, సెక్యూరిటీలు లేదా ఇతర ఆస్తుల నిర్వహణ; బ్యాంక్, సేవింగ్స్ లేదా సెక్యూరిటీస్ అకౌంట్ల నిర్వహణ; కంపెనీల ఏర్పాటు, నిర్వహణ కోసం నిధులు సమీకరించడంలో తోడ్పాటు; వ్యాపార సంస్థల కొనుగోళ్లు, విక్రయం.. మొదలైన అయిదు రకాల ఆర్థిక లావాదేవీలు ఇందులో ఉన్నాయి. పీఎంఎల్‌ఏ చట్టం 2002ను ప్రయోగించాల్సి వస్తే క్లయింట్ల స్థాయిలోనే సీఏలు కూడా జరిమానా, విచారణ ఎదుర్కొనాల్సి వస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. 'పీఎంఎల్‌ఏ నిబంధనలను అమలు చేస్తే క్లయింట్లతో సమానంగా సీఏలు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా లావాదేవీ జరిగినట్లుగా భావిస్తే ఆ విషయాన్ని సీఏలు వెంటనే నియంత్రణా సంస్థకు తెలియజేయాలి' అని వివరించాయి.

రిపోర్టింగ్ అధికారులుగా సీఏలు..

ఆయా లావాదేవీల విషయంలో సీఏలు ఇకపై నియంత్రణ సంస్థలకు తెలియజేయాల్సిన రిపోర్టింగ్ అధికారులుగా వ్యవహరించాల్సి ఉంటుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) పేర్కొంది. సదరు లావాదేవీలు నిర్వహించే క్లయింట్లందరి వివరాలను సేకరించి (కేవైసీ), రికార్డులను నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని తెలిపింది. క్లయింట్ల తరఫున ఏయే ఆర్థిక లావాదేవీలు జరపకుండా నిషేధం ఉందనే దాని గురించి తమ సభ్యుల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐసీఏఐ వివరించింది. కొత్త మార్పులు సరైన కోణంలో అమలయ్యేలా చూసేందుకు, వృత్తి నిపుణులు పోషించగలిగే పాత్ర అర్థమయ్యేలా వివరించేందుకు నియంత్రణ సంస్థలు, అధికారులతో కలిసి పనిచేయనున్నట్లు ఐసీఏఐ తెలిపింది. నల్ల ధనం కట్టడికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పీఎంఎల్‌ఏ నిబంధనలను కఠినతరం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు .. రాజకీయాలతో ప్రమేయమున్న వ్యక్తుల (పీఈపీ) ఆర్థిక లావాదేవీలను రికార్డు చేయడాన్ని తప్పనిసరి చేసింది. అలాగే లాభాపేక్ష రహిత సంస్థల ఆర్థిక లావాదేవీల సమాచారాన్ని కూడా ఆర్థిక సంస్థలు, రిపోర్టింగ్ ఏజెన్సీలు సేకరించాల్సి ఉంటోంది. ఇక వర్చువల్ అసెట్స్ లావాదేవీలు నిర్వహించే క్రిప్టో ఎక్స్ఛేంజీలు, మధ్యవర్తిత్వ సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించే యూజర్ల వివరాలను సేకరించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది.



ఒలెక్ట్రా ఆదాయం రూ. 376 కోట్లు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ. 376 కోట్ల ఆదాయం (కన్సాలిడేటెడ్)పై రూ. 27 కోట్ల నికర లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం క్యూ4లో ఆదాయం రూ. 271 కోట్లుగా, లాభం రూ. 18 కోట్లుగా నమోదైంది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం 84 శాతం ఎగసి రూ. 594 కోట్ల నుంచి రూ. 1,091 కోట్లకు చేరింది. నికర లాభం 86 శాతం వృద్ధితో రూ. 35 కోట్ల నుంచి రూ. 66 కోట్లకు పెరిగింది. 2021–22లో 259 ఎలక్ట్రిక్ బస్సులు డెలివరీ చేయగా, 2022–23లో 117 శాతం అధికంగా 563 ఈ–బస్సులను అందించినట్లు సంస్థ తెలిపింది. మొత్తం 3,394 బస్సుల కోసం ఆర్డర్లు ఉన్నట్లు వివరించింది. ఎలక్ట్రిక్ టిప్పర్లను కూడా విక్రయించడం ప్రారంభించామని, క్యూ4లో 17 వాహనాలను డెలివరీ చేశామని పేర్కొంది. సరఫరా వ్యవస్థ, స్థూల పరిస్థితులపరమైన రిస్కులు నెలకొన్నప్పటికీ తాము తయారీ, సాంకేతిక సామర్థ్యాలను పెంచుకోవడంపై మరింతగా దృష్టి పెడుతున్నట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ సీఎండీ కె.వి. ప్రదీప్ తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల విభాగంలో అగ్రగామిగా కొనసాగేందుకు ఇది తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు.

పతంజలి 'వెయిట్‌గో' తో సత్ఫలితాలు

హైదరాబాద్: బరువు తగ్గించడంలో తాము అభివృద్ధి చేసిన 'దివ్య వెయిట్‌గో' సత్ఫలితాలను ఇస్తున్నట్లు పతంజలి రీసెర్చ్ ఫౌండేషన్ తెలిపింది. తేలిక పాటి వ్యాయామాలు చేస్తూ, ఈ ఆయుర్వేదిక్ ఔషధాన్ని వినియోగిస్తే శరీరంలోని కొలెస్ట్రాల్, గ్లూకోజ్, ఇన్సులిన్‌లను తగిన స్థాయిల్లో ఉండేలా చేస్తుందని ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జర్నల్ 'బయోమెడిషన్ అండ్ ఫార్మాకో థెరపీ'లో ఈ ఔషధం పనితీరు గురించి ప్రచురితమైనట్లు వివరించింది.



ఫెడరల్ బ్యాంక్ లాభం హైజంప్

క్యూ4లో రూ. 954 కోట్లు

ముంబై: ప్రైవేట్ రంగ సంస్థ ఫెడరల్ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం(2022–23) చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 954 కోట్ల నికర లాభం ఆర్జించింది. 62 శాతం ఎగసింది. ఇది ఒక త్రైమాసికానికి బ్యాంక్ చరిత్రలోనే అత్యధికం కాగా.. ఇందుకు పెట్టుబడుల విక్రయ లాభాలు దోహదపడినట్లు బ్యాంక్ పేర్కొంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 61 శాతం ఎగసి రూ. 3,165 కోట్లకు చేరింది. అంతక్రితం ఏడాది(2021–22) రూ. 1,970 కోట్లు మాత్రమే ఆర్జించింది. కాగా.. క్యూ4లో నికర వడ్డీ ఆదాయం 25 శాతం పుంజుకుని రూ. 1,909 కోట్లను అధిగమించింది. ఇతర ఆదాయం 58 శాతం ఎగసి రూ. 734 కోట్లను తాకింది. దీంతో రికార్డ్ లాభం ఆర్జించినట్లు బ్యాంక్ వెల్లడించింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 2.78 శాతం నుంచి 2.35 శాతానికి తగ్గాయి.



సూచీలకు హెచ్‌డీఎఫ్‌సీ ద్వయం షాక్..!

- వారాంతాన ఒక శాతం పతనమైన మార్కెట్
- సెన్సెక్స్ నష్టం 695 పాయింట్లు
- 18,100 దిగువకు నిఫ్టీ

ముంబై: ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ల ద్వయం 66% పతనంతో దేశీయ స్టాక్ సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. విలీన ప్రక్రియ తర్వాత సుమారు 150 – 200 మిలియన్ డాలర్ల మేర అవుట్‌ఫ్లో ఉండొచ్చని ఎంఎస్‌సీఐ నివేదిక తెలపడంతో ఇరు కంపెనీల షేర్లు గడిచిన మూడేళ్లలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశాయి. అలాగే అమెరికా బ్యాంకింగ్ సంక్షోభ భయాలు, వాల్ స్ట్రీట్ నుంచి బలహీన సంకేతాలు, ఈసీబీ పావుశాతం వడ్డీరేట్ల పెంపుతో పాటు వారాంతపు రోజు కావడంతో ట్రేడర్లు కీలక కంపెనీల షేర్లలో లాభాల స్వీకరణకు పాల్పడటం సెంటిమెంట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. సెన్సెక్స్ ఉదయం 586 పాయింట్ల నష్టంతో 61,163 వద్ద మొదలైంది. ట్రేడింగ్‌లో కొనుగోళ్ల మద్దతు లభించకపోవడంతో ఒక దశలో 747 పాయింట్లు క్షీణించి 61,002 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. చివరికి 696 పాయింట్లు నష్టపోయి 61,054 వద్ద ముగిసింది. నిఫ్టీ 139 పాయింట్ల పతనంతో 18,117 వద్ద మొదలైంది. ట్రేడింగ్‌లో 18,217 – 18,055 పరిధిలో కదలాడింది. ఆఖరికి 187 పాయింట్లు నష్టపోయి 18,069 వద్ద నిలిచింది. బ్యాంకింగ్, ఫైనాన్స్, మెటల్, మీడియా, ఐటీ రంగాల షేర్లకు చెందిన చిన్న, మధ్య తరహా షేర్ల పతనంతో బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 0.50%, 0.30% చొప్పున నష్టపోయాయి. కాగా ఆటో, ఎఫ్ఎంసీజీ, కన్జూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్ రంగాల షేర్లకు స్వల్పంగా కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగానూ, యూరప్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ట్రేడయ్యాయి. బీఎస్‌ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.43 లక్షల కోట్లు హరించుకుపోయింది.



- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు 5.63% పతనంతో రూ.1625 వద్ద నిలిచింది. బ్యాంక్ రూ.56,228 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. హెచ్‌డీఎఫ్‌సీ 5.84% నష్టంతో రూ.1625 వద్ద క్లోజైంది. రూ.29,572 కోట్ల మార్కెట్ క్యాప్ ఆవిరైంది.

బంగారం డిమాండ్‌కు ధర సెగ

- భారత్ వినియోగదారుల కొనుగోళ్లు వాయిదా
- జనవరి–మార్చిలో డిమాండ్ 17 శాతం డౌన్
- ప్రపంచ స్వర్ణ మండలి నివేదిక

ముంబై: దేశంలో బంగారం ధరలు తీవ్ర స్థాయికి చేరడంతో, జనవరి–మార్చి త్రైమాసికంలో డిమాండ్ భారీగా 17 శాతం పడిపోయింది. వినియోగదారులు తీవ్ర ధరల కారణంగా కొనుగోళ్లను వాయిదా వేసుకునే పరిస్థితి నెలకొంది. 'మొదటి త్రైమాసికంలో పసిడి డిమాండ్ ట్రెండ్స్' పేరుతో ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) విడుదల చేసిన ఒక నివేదికలో కొన్ని ముఖ్యాంశాలు...

- ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో భారత్ పసిడి డిమండ్ 112.5 టన్నులు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 135.5 టన్నులు.
- పసిడి ఆభరణాల డిమాండ్ ఇదే కాలంలో 94.2 టన్నుల నుంచి 78 టన్నులకు పడిపోయింది. 2010 నుంచి ఒక్క మహమ్మారి కరోనా కాలాన్ని మినహాయిస్తే పసిడి ఆభరణాల డిమాండ్ మొదటి త్రైమాసికంలో 100 టన్నుల దిగువకు పడిపోవడం ఇది నాల్గవసారి.



- విలువల రూపంలో చూస్తే, మొత్తంగా పసిడి కొనుగోళ్లు 9 శాతం క్షీణించి రూ.61,540 కోట్ల నుంచి రూ.56,220 కోట్లకు పడిపోయాయి.
- ఒక్క ఆభరణాల డిమాండ్ విలువల్లో చూస్తే, 9 శాతం పడిపోయి రూ.42,800 కోట్ల నుంచి రూ.39,000 కోట్లకు పడిపోయాయి.
- పెట్టుబడుల పరిమాణం పరంగా డిమాండ్ (కడ్డీలు, నాణేలు) 17 శాతం తగ్గి 41.3 టన్నుల నుంచి 34.4 టన్నులకు క్షీణించింది.

ప్రపంచ పసిడి డిమాండ్ కూడా మైనస్సే..

ఇదిలావుండగా, ప్రపంచ వ్యాప్తంగా కూడా పసిడి డిమాండ్ మొదటి త్రైమాసికంలో బలహీనంగానే నమోదయ్యింది. 13 శాతం క్షీణతతో ఈ పరిమాణం 1,080.8 టన్నులుగా ఉంది.

రూపాయి ఎఫెక్ట్...



పసిడి ధరలు పెరడానికి అంతర్జాతీయ అంశాలు ప్రధాన కారణంగా కనబడుతున్నాయి. ముఖ్యంగా ఇక్కడ అమెరికా సెంట్రల్ బ్యాంక్– ఫెడ్ ఫండ్ రేటు పెరుగుదలను ప్రస్తావించుకోవాల్సి ఉంటుంది. డాలర్ బలోపేతం, రూపాయి బలహీనత వంటి కారణాలతో గత ఏడాదితో పోల్చితే పసిడి ధర 19 శాతం పెరిగింది. పసిడి 10 గ్రాముల (స్వచ్ఛత) ధర రూ.60,000 పైన నిలకడగా కొనసాగుతోంది. ధర తీవ్రతతో తప్పనిసరి పసిడి అవసరాలకు వినియోగదారులు తమ పాత ఆభరణాల రీసైక్లింగ్, తద్వారా కొత్త కొనుగోళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పెట్టుబడులకు సంబంధించి డిజిటల్ గోల్డ్ ప్లాట్‌ఫామ్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ విభాగంలో కొనుగోళ్ల పరిమాణాలు కొంత మెరుగుపడుతున్నాయి. డిమాండ్ వార్షికంగా 750 నుంచి 800 టన్నులు శ్రేణిలో నమోదుకావచ్చు.

– సోమసుందరం,
డబ్ల్యూజీసీ భారత్ రీజినల్ సీఈఓ.

కర్బూజ పండంటి ఆరోగ్యం

వేసవిలో మనకు అధికంగా దొరికే పండు ఖర్బూజ పండు. ఈ పండులో అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. కర్బూజలో దాదాపు తొంబై శాతం నీరు ఉంటుంది. కాబట్టి వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి, వేసవిలో శరీరం కోల్పోయే నీటిని తిరిగి అందించడంలో కర్బూజపండు బాగా ఉపయోగపడుతుంది. ఈ పండు ముఖ్యంగా శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. అధిక రక్తపోటుని తగ్గిస్తుంది. ఈ పండులో ఉన్న పోషక విలువలేంటో తెలుసుకుందాం.



- కర్బూజ పండులో ఎక్కువ శాతంగా ఉండే బీటాకెరోటిన్, విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీరంలోని తెల్ల రక్తకణాలను వృద్ధి చెందేలా చేసి రక్తంలో ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.
- కర్బూజలో విటమిన్ ఎ ఎక్కువగా ఉండటం వల్ల కంటి సంబంధిత సమస్యలను దూరం చేసి కంటిచూపు బాగా ఉండేలా చేస్తుంది. వడదెబ్బ నుండి రక్షిస్తుంది.
- కర్బూజ పండులో విటమిన్ కె, విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. దీనివలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. అంతేకాకుండా రక్త ప్రసరణ చక్కగా పని చేసేలా ఉపయోగపడుతుంది.
- ఈ పండులో అధిక మోతాదులో పొటాషియం ఉండటం వలన గుండెకు మంచి న్యూట్రియన్స్‌ని అందజేస్తుంది. దీనిలో ఫోలెట్ ఉండటం వలన అది హార్ట్ ఎటాక్ నుండి, గుండె జబ్బుల నుండి కాపాడుతుంది.
- తక్కువ క్యాలరీస్, ఎక్కువ పీచు పదార్థం ఉండటం వలన అధిక బరువుని తగ్గిస్తుంది.
- ఖర్బూజ జ్యూస్ తాగడం వలన మెదడుకి ఆక్సిజన్ సరఫరా బాగా జరిగి, ఒత్తిడి తగ్గి నిద్ర బాగా పడుతుంది. ఈ జ్యూస్‌ని క్రమం తప్పకుండా సేవిస్తే రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుంది.
- ఈ పండు కిడ్నీలో రాళ్లను సైతం కరిగిస్తుంది. జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది.
- ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండడం గర్భిణులకు ఎంతో మేలు చేస్తుంది. బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది.
- కంటి ఆరోగ్యం, శ్లేష్మాన్ని తగ్గించడానికి కర్బూజా సహాయపడుతుంది. వేసవిలో కర్బూజ పండు ముక్కలతోపాటు జ్యూస్ తాగటం వల్ల మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు.

• వడదెబ్బ జాగ్రత్త పడదాం ఇలా...

మే ఎండలు మండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్య నిపుణులు, అనుభవజ్ఞులు చెప్పిన చిట్కాలు...



ఎండల ధాటికి వడదెబ్బ ప్రభావం శరీరంపై పడే అవకాశం ఉంది. శరీరంలో నీటిశాతం తగ్గితే, వడదెబ్బ తగులుతుంది. అందువల్ల వేసవిలో శరీరంలో నీటిశాతం తగ్గకుండా చూసుకోవాలి. ఇంకా ఎండల్లో ఎక్కువ తిరగకుండా ఉండాలి. అధికంగా ఎండలో తిరగటంతో రక్తకణాలు కుంచించుకు పోతాయి. దీనిమూలంగా కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. అందువల్ల కొన్ని రకాల జాగ్రత్తలు పాటించడం అవసరం.

ఎలా గుర్తించాలి?

• చర్మం పొడిబారుతుంది. కళ్లు మంటలు రావడం, గుంజినట్లు అవడం జరుగుతుంది. • శరీరంలో నీటి శాతం లోపిస్తుంది. శరీరం అదుపుతప్పతుంది. • నీరసంగా అనిపిస్తుంది. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. • వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు అవుతాయి. • శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. • దాహం ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, మతి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికి ముప్పు ఏర్పడుతుంది.

ఎవరిపై ఎక్కువ ప్రభావం?

60 సంవత్సరాలు పైబడిన వారు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవాళ్లు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగే వాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు జాగ్రత్తగా ఉండాలి. వేసవి లో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

ముందుజాగ్రత్తలు ఏమిటి?



• ప్రతిరోజు మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలి. • ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్ పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి. • రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. • సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. • ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. • వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. • నూనె పదార్థాల వాడకం తగ్గించాలి. • కొబ్బరి బోండాం, మజ్జిగ తాగండి. • బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. • అలాగే నీళ్ల బాటిల్ తీసుకెళ్లండి. • మధ్యాహ్నం 12 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగకూడదు. • కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినడంవల్ల శరీరానికి నీటితోపాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది. • శరీరంలో నీటిశాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరినీళ్లు తాగాలి. • వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఉల్లిపాయను మెత్తగా నూరి శరీరానికి రాయాలి. • జీలకర్ర దోరగా వేయించి పొడిచేయండి. అర స్పూన్ పొడిని గ్లాసు నిమ్మరసంలో కలిపి ఉప్పు, పంచదార వేసుకొని తాగితే శరీరానికి బోలెడంత ఎనర్జీ వస్తుంది. • ఈ కాలంలో సలాడ్స్, తాజా కాయగూరలు, పండ్ల రసాలు తీసుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

వడదెబ్బ తగిలితే ఏం చేయాలి?

• నీరుల్లిపాయ రసం రెండు కణతలకు, ఛాతీమీద పూస్తే వడదెబ్బ తగలడం వలన కలిగిన బాధలు తగ్గుతాయి. • వడదెబ్బ తగిలిన వారి ముఖం మీద, ఒంటిమీద నీళ్లు చల్లుతూ ఉండాలి. నిమ్మరసంలో ఉప్పు కలిపి ఇవ్వాలి. • కుమ్మున ఉడికించిన మామిడికాయ రసంలో ఉప్పు, జీలకర్ర కలిపి తాగుతుంటే వడదెబ్బ తగలదు. • శరీరం మీద ఉన్న దుస్తులను వదులు చేసి విశ్రాంతిగా పడుకోనివ్వాలి. • గ్లాసు నీళ్లలో స్పూను తేనె కలిపి ఇస్తే ఉపశమనం కలుగుతుంది. • తరువాణి తేటలో ఉప్పును చేర్చి ఇవ్వాలి. • లేత తాటిముంజలను పంచదారతో కలిపి తినిపించాలి. • నాలుకకు పాత ఉసిరిక పచ్చడి రాసి పుల్లని మజ్జిగలో ఉప్పువేసి అన్నంలో పోసి పిసికి పిప్పిని పారవేసి ఆ రసాన్ని తాగించాలి. • వేడివేడి పలచటి గంజిలో ఉప్పు వేసి తాగించాలి. • బయటకు వెళ్లేటప్పుడు ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ కలిపిన నీరు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగడం మంచిది. • వీలయినంత వరకు ఎండవేళలో బయటికి వెళ్లకుండా ఉండటం ఉత్తమం. తప్పనిసరిగా వెళ్లవలసి వస్తే, గొడుగు వాడాలి లేదా కనీసం నెత్తిన టోపీ లేదా రుమాలు పెట్టుకుని ఉంటే కొంత ఉపశమనం కలుగుతుంది.

వ్యాధులనుంచి కాపాడుకుందాం

బోయిందనుకున్న కోవిడ్ ఇప్పుడు మళ్లీ ప్రభావం చూపిస్తోంది. కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే భయ పడాల్సిందేమీ లేదు. ఎందుకంటే రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటే ఒక్క కరోనానే కాదు, ఎన్నో అంటువ్యాధులు, ఇతర రోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ఏం చేయాలో తెలుసుకుందాం.



ఆరోగ్యకరమైన ఆహారం మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. పండ్లు, కూరగాయల్లో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఆహారాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. మాంసం, బీన్స్ వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీర పనితీరును మెరుగుపరుస్తాయి. పసుపు, అల్లం, నిమ్మరసం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. అందువల్ల ఆహారంలో అవి ఉండేలా చూసుకోవడం మంచిది.

వ్యాయామం

క్రమం తప్పకుండా చేసే ఏ తేలికపాటి వ్యాయామం అయినా సరే,రోగనిరోధకతను పెంచుతుంది. అందువల్ల ఏమీ చేయలేకపోయినా, కనీసం నడవడం వల్ల అయినా శరీరమంతటికీ రక్తప్రసరణ పెరుగుతుంది. అన్ని కణాలకూ ఆక్సిజన్ అందుతుంది. ఒత్తిడి తగ్గుతుంది.

ఒత్తిడి లేకుండా చూసుకోవాలి

ఒత్తిడి రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇది మన శరీరంలో కార్టిసాల్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది రోగనిరోధక ప్రతిస్పందనను నెమ్మదింపజేస్తుంది. ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా వంటివి ఒత్తిడిని తగ్గించడానికి, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

ద్రవపదార్థాలు

మంచి ఆరోగ్యానికి, బలమైన రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండేందుకు శరీరం హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేయడానికి నీరు ఎంతో సహాయపడుతుంది.

సరిపడా నిద్ర

ఆరోగ్యం బాగుండాలంటే తగినంత నిద్ర చాలా అవసరం. నిద్ర లేకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గడంతో పాటుగా ఎన్నోరకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. తక్కువ నిద్రపోయేవారికి తొందరగా జలుబు లేదా ఫ్లూ వచ్చే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. సామాజిక దూరాన్ని, శుచి, శుభ్రతలను పాటిస్తూ ఉండటం, జనసమూహంలోకి వెళ్లినప్పుడు మాస్కులు వేసుకోవడం అవసరం. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకుంటే కోవిడ్ ఒక్కటే కాదు, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తొందరగా దరిచేరవు.